చదువు
రూ॥ 180/-
పేజీలు: 210


ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు సిఫార్సు!
ఇస్తాంబుల్ ఒఐసి కౌన్సిల్‌లో ఇరాన్ సమస్యపై చర్చ
చర్చలే పరిష్కారాన్ని చూపాలి
లోపలి పేజీల్లో

సంపుటి 08, సంచిక: 202 | ఆదివారం | 22 -06-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00



రెండు దేశాల మధ్య యుద్ధాలు సంభవించి ప్రశాంత వాతావరణానికి భంగం వాటిల్లి మానవతా విలువలు నశిస్తున్న నేపథ్యంలో సంప్రదాయంగా భారతదేశం అనుసరిస్తున్న విధానాలను నరేంద్రమోదీ ప్రభుత్వం పూర్తిగా విడనాడింది.
– సోనియాగాంధీ

### ఇజ్రాయెల్-ఇరాన్ భీకర యుద్ధంపై...
# మౌనం..దౌత్య వైఫల్యమే

‘ది హిందూ ఆర్టికల్’లో ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ధ్వజం
ఆయన మౌనం స్వరాన్ని కోల్పోవడమే కాకుండా విలువల త్యజింపు కూడా అని విమర్శనాస్త్రాలు
సమయం మించిపోలేదని, పశ్చిమాసియాలో చర్చలు పునఃప్రారంభమయ్యేలా భారత్ చొరవ చూపాలని సూచన

**న్యూఢిల్లీ :** ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కొనసాగుతున్న భీకరయుద్ధం విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న దౌత్యనీతిపై శనివారం కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. గాజా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న విధ్వంసం పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వహించడం ‘కేవలం తన స్వరాన్ని కోల్పోవడం మాత్రమే కాదని, విలువల లొంగుబాటు’ అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ మండిపడ్డారు. ఆ మౌనం దౌత్యవైఫల్యం కూడా అని ధ్వజమెత్తారు.‘భారతదేశం యొక్క గొంతు వినిపించడానికి ఇప్పటికీ ఆలస్యమేమీ కాలేదు’ అని ‘ది హిందూ’లో ప్రచురితమైన ఒక ఆర్టికల్‌లో సోనియాగాంధీ నరేంద్రమోదీ తరువాయి 2లో



# ఇరాన్ అణుపరిశోధనా కేంద్రం ధ్వంసం

- శనివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ దాడి
- అక్టోబరు 7 దాడుల ఐఆర్‌జిసి సూత్రధారి సహా ముగ్గురు ఇరానియన్ కమాండర్లు హతం
- ఇజ్రాయెల్ రక్షణశాఖ ప్రకటన
- క్షిపణులు,ఆత్మాహుతి డ్రోన్లతో ఇరాన్ దాడులు

**టెహ్రాన్ :** తొమ్మిదోరోజు యుద్ధంలో ఇజ్రాయెల్ మరోసారి పైచేయి సాధించింది. 2023 అక్టోబరు 7వ తేదీన ఇజ్రాయెల్‌పై దాడులకు పథకం వేసి హమాస్ ఉగ్రవాదులను ముందుకు నడిపించిన సూత్రధారి, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సభ్యుడు సయీద్ ఇజాదీని హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం శనివారంనాడు ప్రకటించింది. అదేవిధంగా ఇరాన్ అణు పరిశోధనాకేంద్రంపై కూడా శనివారం తెల్లవారకముందే దాడులు చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో తరువాయి 2లో



# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

- విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతం డిఎ ఇవ్వాలని నిర్ణయించాం
- 14 శాతం నుంచి 16 శాతానికి డిఎను పెంచుతున్నాం
- ఈ ఏడాది జనవరి నుంచి అమలులోకి
- విద్యుత్ సంస్థపై ప్రతినెలా రూ.11.193 కోట్లు భారం
- భవిష్యత్ సవాల్‌ను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి కరువు భత్యం (డిఎ) పెంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులకు గతంలో డిఎను 14.074 శాతంగా ఉన్న డిఎను 16.018 శాతానికి పెంచుతున్నామని, పెంచిన డిఎ ఈ ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తుందని డిప్యూటీ సిఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు ఆర్టిజన్స్‌కు వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పెంచిన డిఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల రూ.11.193 కోట్ల భారం పడుతుందని, అయినా ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సిఎం అన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, విద్యుత్ ఉద్యోగుల నాయకులు సాయిబాబా (1104), శ్రీధర్ (327), వజీర్ (1535), కరెంటు రావు (టిఆర్‌వికెఎస్), పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు శ్యామ్ మనోహర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఒఆర్ఆర్ లోపలి భూములకూ రైతు భరోసా

- ఆరు రోజుల్లోనే రూ.7,770 కోట్ల నిధులు జమ
- ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఔటర్ లోపల 93 వేల ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, సాగుకు అనువుగాని భూములు గుర్తించాం
- 1.20 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసా వర్తింపజేసేందుకు కట్టుబడి ఉన్నాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రకటన
- బిఆర్ఎస్ ప్రభుత్వం కోతలకే పరిమితమైందని విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం 6 రోజుల్లోనే రైతు భరోసా కింద రూ.7770.83 కోట్ల పంట సహాయ నిధులను రైతన్నల ఖాతాలో వేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా ఏకకాలంలో రూ.2 లక్షల లోపు రుణ మాఫీని ఏక మొత్తంలో చేయడమే కాకుండా ఇప్పుడు కేవలం 6 రోజులలోనే రూ.7770.83 కోట్లు రైతు ఖాతాలలో జమ చేయడంతో బిఆర్‌ఎస్ నాయకులు కొత్త డ్రామాలకు తెరలేపారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ''ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 2.18 లక్షల ఎకరాలలో దాదాపు రూ. 93000 ఎకరాల వరకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సాగుకు అనువుకాని భూములను ఇప్పటికే గుర్తించామని, వీటికి తప్ప సాగులో ఉన్న మిగతా 1.20 లక్షల ఎకరాల భూమికి రైతుభరోసా పథకాన్ని వర్తింపచేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ రైతులకు కూడా రానున్న 2,3 రోజులలో రైతు భరోసా నిధులు వారి ఖాతాలలోకి జమ చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని మా సహచర ప్రజా ప్రతినిధులు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్‌ఎలు మల్ రెడ్డి రంగారెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సాగు చేసే భూములకే రైతుభరోసా అందించాలనే ఉద్దేశ్యంతోనే ఓఆర్ఆర్ లోపల ఉన్న భూములకు పథకాన్ని వర్తింపచేయడానికి సమయం పట్టిందని వెల్లడించారు. ఈ అంశాన్ని కూడా బిఆర్‌ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడడం వారికే చెల్లిందన్నారు. బిఆర్‌ఎస్‌ది కోతల ప్రభుత్వమని, అందుకే ఆ పార్టీని ప్రజలు, రైతులు తిరస్కరించిన విషయం వారు మరిచినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. రైతుల తరపున పేటెంట్లు తమకే ఉన్నట్లు ప్రవర్తిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు, వారి హయాంలో అమలు చేసిన రుణమాఫీని గుర్తుచేసుకుంటే తరువాయి 2లో

# రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- ఎపి ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపైనే ప్రధాన చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ఖరారు చేసే అవకాశం!



ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరగనుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో ప్రధానంగా ఎపి ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు, నూతన విత్తన చట్టం, స్థానిక సంస్థల ఎన్నికలు, ఇందిరమ్మ ఇళ్లు, బిసి రిర్వేషన్లు, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై ప్రతిపక్షం ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెరలేపిన నేపథ్యంలో ఈ మంత్రివర్గం భేటీకి ప్రాధాన్యత నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్లకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును సిడబ్ల్యుసికి పంపిన విషయం, ప్రాజెక్టు లక్ష్యాలు, అంచానా వ్యయం, నీటి వినియోగ వివరాలను రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారులతో పూర్తి వివరాలు తెప్పించుకుని సమావేశంలో సహచర మంత్రులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించనున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ఎపి ప్రభుత్వం చేపట్టనున్న ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం అభ్యతరం తెలుపుతూ కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసిన అంశాలను మంత్రివర్గంలో సిఎం వివరించనున్నారు. ఒక వేళ బనకచర్ల డిపిఆర్‌కు ఏకపక్షంగా సిడబ్ల్యుసి ఆమోదం తెలిపితే న్యాయపరంగా ఎదుర్కోవాల్సిన వ్యూహాలు మంత్రివర్గ భేటీలో చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది.

### బనకచర్ల వివాదంపై
# తక్షణమే అఖిలపక్షం



- జలనిపుణుల అభిప్రాయాలు స్వీకరించి నిర్ణయం తీసుకోవాలి
- వృథా నీటిని వాడుకోవడానికి ప్రాజెక్టు కడితే తప్పేందని ఎపి సిఎం అనడం సరికాదు.. ఆ నీరు తెలంగాణ ప్రాంత హక్కు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటన
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని స్పష్టీకరణ

ప్రజాపక్షం/మంచిర్యాల

గోదావరి నదిలో వృధాగా కలుస్తున్న మూడు వేల టిఎంసిల నీటిని వాడుకోవడానికి బనకచర్ల కడితే తప్పేందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనడం సరికాదని, ఆ నీరు తెలంగాణ ప్రాంత హక్కు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. బనకచర్ల వివాదం విషయంలో ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశంను ఏర్పాటు చేసి జల నిపుణుల అభిప్రాయాలు సేకరించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. శనివారం మంచిర్యాల ఎం కన్వెన్షన్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాళేశ్వరం నిర్మాణం ఎవరిది తప్పు అనేది త్వరలో కోర్టు నిర్ణయిస్తుందని ఇందులో ఇంజనీర్లుగా పని చేసిన ఎస్ఇ, ఇఇల వద్ద వందల కోట్లు దొరకడం అవినీతి జరిగిందనడానికి నిదర్శనం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వైఎస్ఆర్ ఉన్న సమయంలో రూపకల్పన చేసుకునే తరుణంలో ఉన్న ప్రాణహిత చేవెళ్ళ ఎత్తిపోతల పథకంను ఇప్పుడు తిరిగి నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. దీని వల్ల ఆదిలాబాద ఉమ్మడి జిల్లా రైతులకు తరువాయి 2లో

# ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా

- రోగాలబారిన పడకుండా ఆరోగ్య జీవనశైలిని అలవరుచుకోవాలి
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచన
- యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో యోగాసనాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు యోగా కీలకంగా పనిచేస్తుందని, అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో శనివారం ఆరోగ్యం కుటుంబ సంక్షేమ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ తరువాయి 2లో

# నినాదాల కళలో మోదీ మాస్టర్

- పరిష్కారాలు చూపడంలో కాదు
- ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోదీ నాయత్వంలో చేపట్టిన ‘మేకిన్ ఇండియా’ కార్యక్రమం పూర్తింగా విఫలమైందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. నినాదాల కళలో మోదీ ప్రావీణ్యం సంపాదించారని, కానీ పరిష్కారాల్లో కాదని ఎద్దేవా చేశారు. మేక్ ఇన్ ఇండియా ప్రోత్సాహం ఉన్నప్పటికీ భారత తయారీ రంగం రికార్డు స్థాయిలో పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. మేకిన్ ఇండియాతో ఫ్యాక్టరీ రంగం అమాంతం పెరుగుతుందని మోదీ ప్రభుత్వం వాగ్దానం చేసిందని, మరి ఎందుకు తయారీ రంగం రికార్డు కనిష్టానికి పడిపోయిందని రాహుల్‌గాంధీ నిలదీశారు. యువత నిరుద్యోగిత రేటు ఎందుకు భారీగా పెరిగిందని, చైను నుంచి దిగుమతులు ఎందుకు రెండు రెట్లు పెరిగాయని ప్రశ్నించారు. ‘మోదీ జీ నినాదాల కళలో మాస్టర్, పరిష్కారాల్లో కాదు. 2014 నుండి, తయారీ రంగం మన ఆర్థిక వ్యవస్థలో 14 శాతానికి పడిపోయింది’ అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ వద్ద కొత్త ఆలోచనలు లేవని, ఆయన లొంగిపోయారన్నారు. ఎంతో ఆర్భాటం తరువాయి 12లో

### తెలంగాణ ఎయిర్ పోర్టులపై
# కేంద్రం వివక్ష



- మామునూరుకు పైసా కేటాయించని కేంద్రం
- భూ సేకరణ ఖర్చు సైతం రాష్ట్ర ప్రభుత్వానిదే
- ఎపిలోని ఎయిర్ పోర్టులకు రూ.వందల కోట్లు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి


ఎయిర్ పోర్టుల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణాపై తీవ్ర వివక్ష చూపుతున్నది. ఎయిర్ పోర్టుల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక తీరు, తెలంగాణ రాష్ట్రం పై ఒక తీరు గా వ్యవహరిస్తూ తెలంగాణాను గాలికి వదిలేస్తోంది. ఎయిర్ పోర్టుల విషయంలో తెలంగాణ మొత్తంలో హైదరాబాద్‌లో ఒకే ఒక్క ఎయిర్ పోర్ట్ ఉండగా.. ఇటీవలే వరంగల్‌లోని మామునూరు, రామగుండంలో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ ఎపిలో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి వందల కోట్లు కేటాయించిన కేంద్రం ప్రభుత్వం తెలంగాణలోని ఎయిర్‌పోర్టులకు మాత్రం నయాపైసా ఇవ్వడం లేదు. పైగా భూ సేకరణ ఖర్చును సైతం రాష్ట్ర ప్రభుత్వమే భరించుకోవాలని ఉచిత సలహాలిస్తోంది. ఇటీవల ఎపిలోని తాడేపల్లిగూడెం ఎయిర్‌పోర్టుకు రూ.1,570 కోట్లు కేటాయించి తన పక్షపాత వైఖరిని కేంద్రం ప్రదర్శించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 7 ఎయిర్‌పోర్టులు సేవలు అందిస్తున్నాయి. ఇందులో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఉండగా, కర్నూలు, కడప, పుట్టపర్తి, రాజమండ్రి దేశీయ విమానాశ్ర యాలుగా కొనసాగుతున్నాయి. తాజాగా ఉడాన్ పథకం కింద పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మరో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఉంగుటూరు తరువాయి 12లో

### రెవెన్యూ సదస్సుల్లో
# 10 లక్షల దరఖాస్తులు

భూ భారతి అమలుతో నూతన శకం : మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ పాలనలో దశాబ్దకాలం పాటు విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ భారతి ద్వారా శ్రీకారం చుట్టడంతో నూతన శకం ప్రారంభమైందని, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి ప్రారంభమైన తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## బ్రిటన్ ఎయిర్ బేస్‌పై దాడి

### పాలస్తినా అనుకూలవాదులకోసం గాలింపు



**లండన్ :** బ్రిటన్ సెంట్రల్ ఇంగ్లాండ్‌లోని వైమానికదళస్థావరంపై పాలస్తినా అనుకూలవాదులు దాడిచేశారు. రెండు యుద్ధ విమానాలపై దాడిచేసి రంగులు పోశారు. ఈ ఘటనతో బ్రిటన్ ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురైంది. వారికోసం దేశమంతా ముమ్మర గాలింపు చర్యలు ప్రారంభించింది. వైమానికస్థావరాల భద్రత అయోమయంలో పడటంతో తక్షణం ఆ విషయంపై దృష్టికేంద్రీకరించి అధికారులను అప్రమత్తం చేసింది. వైమానికదళ స్థావరంలోకి ప్రవేశించి రెండు విమానాలకు తీవ్ర నష్టం కలగజేశామని పాలస్తినా అనుకూలవాదులు తర్వాత ఒక ప్రకటన ద్వారా అంగీకరించారు. ఈ చర్యను బ్రిటన్ రక్షణశాఖ తీవ్రంగా ఖండించింది. వైమానిక భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఎలక్ట్రిక్ స్కూటర్లపై పాలస్తినా అనుకూలవాదులు వైమానికస్థావరంలోకి ప్రవేశించారు.

# నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు సిఫార్సు!



### భారత్‌కు షాక్ ఇచ్చిన పాకిస్థాన్ ప్రభుత్వం

**ఇస్లామాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ ప్రభుత్వం సిఫార్సు చేయనున్నది. పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా నోబెల్ ఎంపిక కమిటీ ముందు ఈ ప్రతిపాదన పెడుతుంది. భారత్–పాకిస్థాన్ మధ్య ట్రంప్ చేసిన నిర్ణయాత్మకమైన దౌత్యజోక్యం, కీలకమైన నాయకత్వానికి గుర్తింపుగా నోబెల్ శాంతి బహుమతి–2026కి సిఫార్సు చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించింది. ఇంటా–బయటా తన ఆర్థిక, భౌగోళిక ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు పాకిస్థాన్ చేసిన ప్రతిపాదన చూసి ట్రంప్ ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. ''ప్రాంతీయ అల్లకల్లోలం పెరిగిన నేపథ్యంలో ట్రంప్ దూరదృష్టితో అటు న్యూఢిల్లీతో ఇటు ఇస్లామాబాద్‌తో బలమైన దౌత్య సంబంధాల ద్వారా రాజనీతిజ్ఞత ప్రదర్శించారు'' అని పాకిస్థాన్ ప్రభుత్వం ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టింది. భారత్–పాకిస్థాన్ మధ్య నాలుగు రోజులపాటు జరిగిన సైనిక చర్యలను ఆపడంలో, అణు యుద్ధం చెలరేగకుండా నివారించడంతో ట్రంప్ మధ్యవర్తిత్వం చేశారని, ఈ యుద్ధాన్ని ఆయనే ఆపారని పాకిస్థాన్ తాజాగా ప్రకటించింది. అమెరికాతో తమ దేశ ఆర్థిక వాణిజ్య సంబంధాలు ఇక కొత్త మలుపు తీసుకుంటాయని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారంనాడు ప్రకటించారు. ఆసిఫ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇవ్వడాన్ని ఒక గొప్ప దౌత్యవిజయంగా, భారత్‌పై పైచేయి సాధించినట్లుగా పాకిస్థాన్ ఉద్ధృత ప్రచారం చేసుకోవడం ప్రారంభించింది. పాకిస్థాన్ వైపు నుండి యుద్ధాన్ని విరమింపజేయడంలో మునీర్ కీలకపాత్ర వహించారని పత్రికాగోష్ఠిలో ట్రంప్ ప్రశంసించడంతో ఈ పర్యటన ద్వారా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆ దేశ మీడియా సందడి చేస్తున్నది. పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్ దిగ్భ్రాంతికి గురైంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, మే ఏడవ తేదీన భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఘట్టాల తర్వాత రెండు దేశాలమధ్య నాలుగురోజులు పరస్పర సైనిక దాడులు కొనసాగాయి. పాకిస్థాన్ చొరవచేసి ఫోన్‌కాల్ ద్వారా కాల్పుల విరమణ అవగాహన ప్రతిపాదన చేయడంవల్లనే మే 10వ తేదీన యుద్ధ విరమణ జరిగిందని, ఇందులో అమెరికా జోక్యంగానీ, మధ్యవర్తిత్వం గానీ లేదని నెలరోజులు ఆలస్యంగా మునీర్ పర్యటనకు ముందు ఫోన్ ద్వారా ట్రంప్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలియజేశారు. ఐనాగానీ ట్రంప్ తన వైఖరి మార్చుకోలేదు. మోదీ ఫోన్ కాల్ తర్వాత ఆసిఫ్ మునీర్‌కు విందు ఇచ్చి పెద్దపీట వేసి కూర్చోబెట్టారు. భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ విరమణపై తలోరకంగా మాట్లాడి గందరగోళపరచిన ట్రంప్, చివరకు యుద్ధాన్ని తానే ఆపానన్న మాటకే కట్టుబడి, ''తన ప్రియ మిత్రుడు మోదీ''ని చిన్నచూపు చూసి పాకిస్థాన్ వైపు మొగ్గుచూపారు. ట్రంప్ పేరును నోబెల్ బహుమతికి ప్రతిపాదించడం భారత్‌పై పైచేయి సాధించడానికేననీ, మోదీని దూరంగా నెట్టి అమెరికాకు చేరువ కావడం ద్వారా వాణిజ్య ప్రయోజనాలు పొంది, కశ్మీరు సమస్యలో ట్రంప్ బలవంతపు జోక్యం ద్వారా తనకు అనుకూల పరిస్థితులు సాధించడానికి పాకిస్థాన్ వేసిన ఎత్తుగడ మోదీకి బాహాటంగా తెలిసివచ్చింది. ఉగ్రవాద నిర్మూలనలో పాకిస్థాన్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అభివర్ణించిన అమెరికా దక్షిణాసియా రాజకీయాల్లో అధికారికంగా తలదూర్చడానికి ఇదొక అవకాశంగా మారే ప్రమాదం ఉంది.

### ఎంతో చేశా ఐనాగానీ.. నాకు నోబెల్ శాంతి బహుమతి రాదు:ట్రంప్

''ప్రపంచంలో శాంతి సాధనకు ఎంతో కృషి చేశా, ఇంత చేసినాగానీ తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చే అవకాశం లేదు'' అని డోనాల్డ్ ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో మూడు రోజుల చర్చల తర్వాత చరిత్రాత్మకమైన శాంతి ఒప్పందానికి అంగీకరించినట్లు రువాండా–డి.ఆర్.కాంగో బుధవారంనాడు ప్రకటించాయి. వచ్చే శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేస్తామని రెండు దేశాలూ ప్రకటించాయి తర్వాత ట్రంప్ కూడా ఈ ఒప్పందం జరిగిందని ఖరారు చేస్తూ నోబెల్ గురించి పైవిధంగా వ్యాఖ్యానించారు. ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ చేసిన ప్రతిపాదన తర్వాత తన ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ''ఆఫ్రికాఖండానికి, ప్రపంచానికి ఇది గొప్ప సుదినం, దశాబ్దాలనాటి హింస తర్వాత తూర్పు డి.ఆర్.కాంగోలో ఇదో మైలురాయి ఘట్టం'' అని ఎంతో ఉత్సాహంతో ట్రంప్ ప్రకటించారు. భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ నివారణకు మధ్యవర్తిత్వం చేశాను, సెర్బియా–కొసావో దేశాలమధ్య యుద్ధం నివారించాను, ఈజిప్టు–ఇథియోపియా మధ్య శాంతిని నిలబెట్టేందుకు కృషి చేశా, అబ్రహాం ఒప్పందాలు కుదిరేందుకు కృషి చేశా,ఇజ్రాయెల్–అరబ్ దేశాలమధ్య సాధారణ పరిస్థితులు నెలకునేందుకు వరుసగా అనేక ఒప్పందాలకు కృషి చేశా, రష్యా–ఉక్రేన్ మధ్య శాంతి సాధనకోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూ కష్టపడుతున్నా, ఇప్పుడు రువాండా–డి.ఆర్.కాంగో మధ్య హింసాకాండ నివారణకు ఒప్పందం సాధించా, ఎన్ని మంచి పనులు చేసినాగానీ నార్వే దేశానికి చెందిన నోబెల్ శాంతి బహుమతి కమిటీ నా మధ్యవర్తిత్వ పాత్రను నిర్లక్ష్యం చేస్తున్నది'' అని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో నిరాశ వ్యక్తం చేశారు.

## అణుపరీక్షవల్లే ఇరాన్‌లో భూకంపం?

టెహ్రాన్ : ఇజ్రాయెల్‌తో తీవ్ర యుద్ధం జరుగుతున్న సమయంలో ఇరాన్‌లో భూకంపం సంభవించింది. రెక్టార్ స్కేలుపై ఈ తీవ్రత 5.1 శాతంగా నమోదైంది. యుద్ధంలో ఇరాన్ కొంత వెనకబడినట్లు కనిపిస్తున్న తరుణంలో బహుశా అణుపరీక్ష చేయడం వల్లనే భూకంపం సంభవించిందన్న వార్తలకు ఊతం వచ్చింది. ప్రత్యేకం గా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇరాన్ అణుకేంద్రానికి సమీపంలోనే 10కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సెమ్నన్‌కు నైరుతీదిక్కున 27 కి.మీ దూరంలో ఈ శుక్రవారనాడు శక్తిమంతమైన భూకంపం సంభవించిందని తస్నీమ్ వార్తాసంస్థ శనివారనాడు ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష, క్షిపణి కేంద్రాలున్న నగరానికి సమీపంలోనే ఈ భూకంపం సంభవించింది. ఈ సెమ్నన్ స్పేస్ సెంటర్,సెమ్నన్ క్షిపణి కేంద్రాలు ఇరాన్ సైన్యం అధీనంలోనే ఉన్నాయి.

## ఇస్తాంబుల్ ఓఐసి కౌన్సిల్‌లో ఇరాన్ సమస్యపై చర్చ



**ఇస్తాంబుల్:** ఇజ్రాయెల్ దురాక్రమణను అడ్డుకునేందుకు ఇరాన్ తన దౌత్యపరమైన కృషిని ముమ్మరం చేసింది. ఇందులోభాగంగా ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ (ఓఐసి) దేశాల సభ్యులతో చర్చలు జరిపేందుకు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి శనివారం ఉదయం ఇస్తాంబుల్ చేరుకున్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ కౌన్సిల్ 51వ సమావేశంలో ఆయన పాల్గొంటారు. సభ్యదేశాల ప్రతినిధులతో ఈ సందర్భంగా ఇజ్రాయెల్ సృష్టించిన సమస్యపై సమావేశాలు జరుపుతారు.ఐఓసి దేశాల అభిప్రాయాలను ఇరాన్‌కు అనుకూంబగా కూడగడతామని, వారి సహకారంతో ఒక ఉమ్మడి ప్రకటన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ ఐఓసి సమావేశంలో దాదాపు 1,000 మంది సభ్యులు పాల్గొంటారు. ఇదిలా ఉండగా దుబాయ్‌లోని స్కై న్యూస్ అరేబియాకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంటర్వ్యూ ఇస్తూ, శాంతియుత ప్రయోజనాలకోసం అణుశుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించే హక్కు అధికారం ఇరాన్‌కు ఉన్నాయని స్పష్టం చేశారు. శాంతియుతంగా అణుకార్యక్రమం చేపట్టడానికి అవసరమైన సహాయ సహకారాలు ఇరాన్‌నకు అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు.

### ఇరాన్‌లో 22 మంది ఇజ్రాయెల్ గూఢచారుల అరెస్టు

గూఢచర్యానికి పాల్పడ్డారన్న నేరంపై 22 మంది ఇజ్రాయెలీ పౌరులను ఇరాన్ అరెస్టు చేసింది. జూన్ 13న ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించినప్పటినుండీ ఎనిమిది రోజులలో 22 మందిని అరెస్టు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజాభిప్రాయాన్ని చిన్నాభిన్నం చేసి నేరాలు చేస్తున్న యూదు ప్రభుత్వానికి అనుకూలంగా అభిప్రాయం కూడగట్టేందుకు, ప్రచారం చేసేందుకు వీలుగా వీరంతా ఇరాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఖూమ్ రాష్ట్ర ఇంటిలిజన్స్ ఉన్నతాధికారిని ఉటంకిస్తూ ఫార్స్ న్యూస్ ఈ విషయం వెల్లడించింది. ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన మరునాడే రెండేళ్ళ క్రితం అరెస్టు చేసిన ఒక ఇజ్రాయెల్ గూఢచారిని ఇరాన్ ఉరితీసింది.

## ఖమేనీ కొడుకు వారసుడు కాదా!

### ముగ్గురు మతాధికారులే కీలకం

**టెహ్రాన్:**అమెరికా–ఇజ్రాయెల్ బెదిరింపులతో బంకరులో తలదాచుకున్న ఇరాన్ సర్వాధినేత అయొతుల్లా అలీ ఖమేనీ తన వారసులుగా ముగ్గురు మతాధికారులను ఎంపక చేశారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక శనివారం వెల్లడించింది. ఒకవేళ ఖమేనీ మరణిస్తే ఆయన వారసుడుగా బాధ్యతలు చేపట్టాల్సిన ఖమేనీ రెండవ కుమారుడు మొజ్తాబా ఖమేనీ పేరు మాత్రం ఎంపిక చేసిన ఆ జాబితాలో లేదు. ఆ ముగ్గురు మతాధికారులనే తన తదుపరి సర్వోన్నత నాయకులుగా ఆయన ఎంపిక చేశారు. తాను మరణిస్తే ఇరాన్‌ను పరిపాలించేందుకు తన కుమారుడు మొజ్తాబాకు శిక్షణ ఇస్తూ ఆయనను తీర్చిదిద్దుతున్నారని ఇప్పటివరకూ అనేక వార్తలు వెలువడ్డాయి. 85 ఏళ్ళు వయసుగల ఖమేనీ కోమాలో ఉన్నారని, పదవి నుండి వైదొలగేందుకు సిద్ధంగా ఉన్నారని వార్తలు వచ్చాయి. ఆయన కుమారుడు మొజ్తాబ్ వయసు 55 సంవత్సరాలు. గత ఏడాది సెప్టెంబరు 26న 60 మంది అసెంబ్లీ నిపుణులైన సభ్యులతో రహస్య సమావేశం నిర్వహించారని పత్రిక తెలిపింది. రాబోయే కాలంలో ఇరాన్ సుప్రీం లీడర్ ను ఎంపిక చేయాలని ఆ సమావేశంలో ఖమేనీ కోరారు. మొజ్తాబా ఖమేనీనే వారసుడుగా ఆనాడు ఎంపిక చేశారు. 1969లో జన్మించిన మొజ్తాబా ఖమేనీ ఇస్లాం మతసిద్ధాంత నిపుణుడు. 1987 నుండీ ఐఆర్‌జిసిలో పనిచేస్తున్నాడు. ఇరాన్ అసెంబ్లీ మాజీ స్పీకర్ ఘోలం అలీ హద్దాద్ ఆదెల్ కుమార్తెను ఆయన వివాహం చేసుకున్నారు.

## శరణార్థుల సంక్షోభం రాకుండా చూడండి

### ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి

**జెనీవా:** ఇరాన్‌పై జరుగుతున్న తీవ్ర యుద్ధం కారణంగా శరణార్థుల సంక్షోభం తలెత్తకుండా చూడాలని ఐక్యరాజ్యసమితి శరణార్థుల ఏజన్సీ హైకమీషనర్ ఫిలిప్పో గ్రాండీ అన్నారు. ఇరాన్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్ ఇప్పటివరకూ పైచేయి సాధిస్తున్నట్లు కనిపిస్తోందని, కానీ ఒకసారి శరణార్థుల సమస్య ప్రారంభమైతే అంతసులభంగా ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గడచిన తొమ్మిదిరోజులుగా జరుగుతున్న యుద్ధం వల్ల ఇరాన్–ఇజ్రాయెల్ రెండు దేశాలలోనూ పౌరులు తీవ్ర ఆందోళనకు, అలజడికి గురవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రజలు సందిగ్ధంలో పడ్డారని, ఒకసారి వలసల వరద మొదలైతే ప్రమాదం ముంచుకొచ్చినట్లేనని, అలాంటి పరిస్థితులు రాకుండా చూడాలని కోరారు. ఇప్పటికే టెహ్రాన్‌లోని ప్రజలు పొరుగు దేశాలకు వెళ్ళడం ప్రారంభించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటన్, అమెరికా, భారత్, పాకిస్థాన్ వంటి అనేక దేశాలు ఇరాన్, ఇజ్రాయెల్ నుండి తమ తమ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. దౌత్య కార్యాలలలో సిబ్బందిని కూడా వెనక్కు పిలిపించే పనిలో నిమగ్నమయ్యాయి.

## 10 లక్షల దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఈ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్ఓఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ధరణి కారణంగా గడిచిన పదేళ్లలో రైతన్నలు ఎదుర్కోను భూ సమస్యలను పరిష్కరించే దీశంగా ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ భారతి చట్టంలో అమల్లో భాగంగా మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, యశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎంఆర్ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రెవెన్యూ బృందాల అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## కేంద్రం ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురు ఇరానియన్ కమాండర్లు హతులయ్యారు. ఖొర్రామాబాద్‌లో ఐదుగురు ఐఆర్‌జిసి సభ్యులు మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది. ఇస్ఫహాన్ పర్వతాల సమీపంలో తెల్లారకముందే పేలుళ్ళు, భారీ పొగలు అలముకున్నాయి. ఈ అణుపరిశోధనా కేంద్రంపై దాడి ఇది రెండోసారి. 2023లో జరిగిన హమాస్ దాడుల్లో 1200 మంది ఇజ్రాయెలీ ప్రజలను కాల్చిచంపి 250 మందిని కిడ్నాప్ చేసి తీసుకుపోయేందుకు ప్రణాళిక రచించిన ఐఆర్‌జిసిలో కుద్స్‌ఫోర్స్‌కు చెందిన పాలస్తినా దళాల ప్రధానాధిపతి సయీద్ ఇజాదీ ఇంత యుద్ధం జరగడానికి కారకుడయ్యాడని, అతగాడే హమాస్‌ను ముందుకు నడిపించాడని ఇజ్రాయెల్ రక్షణ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ ఇయాల్ జమీర్ చెప్పారు. ''ఇది ఇజ్రాయెల్ ఇంటిలిజెన్స్ నిఘాతోపాటు వైమానికదళం సాధించిన కార్యసాధక విజయం'' అని చెప్పారు. వేలాదిమంది ఇజ్రాయెలీ ప్రజలను చంపిన రక్తం మరకలతో హతుడైన సయీద్ ఇజాదీ చేతులు తడిపోయాయని ఆయన అన్నారు. అదేవిధంగా శనివారంనాడు ఇరాన్ వైమానిక కేంద్రాలపై దాడులు చేశామని, వాటి క్షిపణి ప్రయోగ ప్రమాదాన్ని తగ్గించామన్నారు. మరోవైపు ఇజ్రాయెల్‌పై ఆత్మాహుతి డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడులు చేసింది. నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకుని గురిచూసి క్షిపణులను ప్రయోగించింది. ఈ యుద్ధంలో ఇరాన్‌కే ఎక్కువ జననష్టం జరిగింది. ఇప్పటివరకూ 657 మంది ఇరానియన్లు మరణించారు. మరో 2000 మంది గాయపడ్డారు. ఇరాన్ చేసిన దాడుల్లో 24 మంది ఇజ్రాయెలీ ప్రజలు ఇంతవరకూ మరణించారు. 50 ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్ గగనతలాన్ని ఉల్లంఘించి ఆ దేశంలోకి ప్రవేశించాయి. దురాక్రమణ చర్యలు ఆపితేనే అణుచర్యలకు తాము సుముఖత వ్యక్తం చేస్తామని ఇరాన్ సంకేతాలు ఇచ్చింది.

## రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ముందుకు రావడానికి కూడా వారిమొహం చెల్లవన్నారు. మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎకరాలతో సంబంధం లేకుండా పండించే ప్రతి గుంటకు రైతుభరోసా సహాయాన్ని వర్తింప చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా సద్వినియోగం చేయాలన్నది తమ ప్రభుత్వ ఆలోచన అని, ఈ కార్యక్రమాన్ని మంచి ఆలోచన తో ముందుకు తీసుకెళ్తుంటే ప్రతిపక్షాలు గొంతు చించుకోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు నిధులను విడుదల చేసిన వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు.

### గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విడుదలైన రైతు బంధు వివరాలు

| సంవత్సరం | విడుదల నిధులు (కోట్లలో) | ప్రారంభ తేది | పూరైన తేది | తీసుకున్న సమయం (నెలలలో) |
|---|---|---|---|---|
| 2018 | రూ.5237.56 | మే 10 | సెప్టెంబర్ 15 | 4 నెలల 5 రోజులు |
| 2019 | రూ.6125.54 | జూన్ 4 | అక్టోబర్ 14 | 4 నెలల 10 రోజులు |
| 2020 | రూ.7288.70 | జూన్ 22 | డిసెంబర్ 8 | 5 నెలల 16 రోజులు |
| 2022 | రూ.7434.67 | జూన్ 28 | సెప్టెంబర్ | 2 నెలల 8 రోజులు |
| 2023 | రూ.7624.75 | జూన్ 26 | అక్టోబర్ 12 | 3 నెలల 20 రోజులు |

## 9 ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి

### 6 రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో రూ.7770.83 కోట్లు

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం మరింత వేగం పెంచింది. శనివారం 8 నుంచి 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులను రైతన్నల ఖాతాలో వేశారు. ఇందులో భాగంగా 8 ఎకరాలకు వరకు గాను 67,372 మంది రైతులకు సంబంధించి 5.93 లక్షల ఎకరాలకు గాను 265.91 కోట్లు, అదేవిధంగా 9 ఎకరాలకు గాను 39,164 మంది రైతులకు సంబంధించి 3.23లక్షల ఎకరాలను గాను 194.32 కోట్లు మొత్తం రూ.460.23 కోట్లను అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది. ఇప్పటీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 66.19 లక్షల మంది రైతులకు సంబంధించి 126.28లక్షల ఎకరాలకు గాను రూ.7770.83 కోట్లును రైతుల ఖాతాల్లో వేసింది.

## దొంగలకు కెటిఆర్, హరీష్‌రావు మద్దతు

### కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్

**ప్రజాపక్షం / హైదరాబాద్:** డబ్బుల దందా కేసులో హుజురాబాద్ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ రెడ్డి అరెస్టను మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావ్ ఖండించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ అన్నారు. ఒక్క దొంగకు కెటిఆర్, హరీష్‌రావు సపోర్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి ఏమైనా ప్రజా సమస్యలపై ఉద్యమం చేసారా అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రషర్ వ్యాపారస్తులను పైసల కోసం బ్లాక్ మెయిల్ చేస్తే పోలీసులు అరెస్ట్ చేశారని, క్రషర్ వ్యాపారస్తులు కేసు పెట్టిన అనంతరం గుండెడు గ్రామ ప్రజలకు రూ.10 లక్షల చెక్కు గుడి కోసం ఇచ్చారన్నారు. కౌశిక్‌రెడ్డిది బ్లాక్ మెయిల్ చరిత్ర అని, ఉద్యోగాలు ఇప్పిస్తానని కౌశిక్ రెడ్డి పైసలు తీసుకున్నారని, ఫోన్ ట్యాపింగ్‌లో ఎలా అయితే దొంగలను ఇతర దేశాలకు పంపినట్టు కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూసారని ఆరోపించారు. దొంగలకు కెటిఆర్, హరీష్‌రావు మద్దతు ఇవ్వవద్దని, వారు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్దులు బనకచర్ల విషయంలో ముందు మాట్లాడుతున్నారన్నారు.

## ఈ నెల 27న కెఆర్ఎంబి ప్రత్యేక సమావేశం

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ నెల 27న హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలోని కెఆర్ఎంబీ కార్యాలయంలో బోర్డు సభ్యులతో ఉదయం 11 గంటలకు ఈ జరగనున్న ఈ సమావేశంలో బోర్డులో పని చేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రోత్సహాకాలకు సంబంధించిన అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చించనున్నారు. ఉద్యోగుల ఇన్సెంటివ్ రద్దు చేయడంతోపాటు రికవరీ చేయాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు తీసుకుంది. ఈ దీంతో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బోర్డు ఉద్యోగులు గతంలో హైకోర్టును ఆశ్రయించడంతో బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని 2023లో హైకోర్టు నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇదే క్రమంలో డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై చర్చించేందుకు 20వ ప్రత్యేక సమావేశాన్ని కెఆర్ఎంబి ఏర్పాటు చేస్తోంది.

## ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, 'యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం' అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎం తో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పా టించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్‌సి ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌనం..దౌత్య వైఫల్యమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. అంతులేని యుద్ధాలకు వ్యతిరేకంగా అమెరికా గొంతు విప్పిన తర్వాత, పశ్చిమాసియాలో విధ్వంసకమార్గా న్ని అనుసరిస్తున్నందుకు డొనాల్డ్ ట్రంప్‌ను కూడా సోనియాగాంధీ ఆ వ్యా సంలో విమర్శించారు. గాజాలో జరిగిన విధ్వంసం, ఇరాన్‌లో ఎలాంటి రెచ్చగొట్టబడని ఉద్రిక్తతపై న్యూఢిల్లీ మౌనం వహించడం భారత దేశ నైతిక, దౌత్యపరమైన సంప్రదాయాలను కలవరపెడుతోందన్నారు. అలాంటి మౌ నం కేవలం నష్టం మాత్రమే కాదని, విలువల త్యజింపును కూడా సూచిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 'ది హిందూ'లో తన ఆర్టికల్‌లో తూ ర్పారబట్టారు.'ఇది ఇప్పటికీ ఇంకా ఆలస్యం కాలేదు. పశ్చిమాసియాలో చర్చలు పునఃప్రారంభమయ్యేలా భారతదేశం స్పష్టంగా మాట్లాడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఉద్రిక్తతలను తగ్గించడానికి అందుబాటులో ఉన్న ప్రతీ దౌత్యపరమైన మార్గాన్ని ఉపయోగించాలి' అని సోనియాగాంధీ నొక్కిచెప్పారు. రెండు దేశాల మధ్య యుద్ధాలు సంభవించి ప్రశాంతవాతావరణానికి భంగం వాటిల్లి మానవతా విలువలు నశిస్తున్న నేపథ్యంలో సంప్రదాయంగా భారతదేశం అనుసరిస్తున్న విధానాలను నరేంద్రమోదీ ప్రభు త్వం పూర్తిగా విడనాడిందని ఆమె ధ్వజమెత్తారు. 2025 జూన్ 13న ఇజ్రాయెల్ ఇరాన్ దేశ సార్వభౌమాధికారంపై, చట్టవిరుద్ధమైన దాడిని ప్రారంభించడం వల్ల కలిగే ప్రమాదకరమైన పరిణామాలను మరోసారి ప్రపంచం చూసిందని సోనియాగాంధీ వ్యాఖ్యానించారు.ఇరాన్ గడ్డను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబుల వర్షాన్ని కురిపించడాన్ని భారత జాతీయ కాంగ్రె స్ ఖండిస్తోందని సోనియాగాంధీ చెప్పారు. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని ఇజ్రాయెల్ నాయకత్వం శాంతిని దెబ్బతీసేందుకు, ఉగ్రవాదాన్ని పెంపొందించేందుకు చాలా కాలంగా ఒక దురదృష్టకర చరిత్రను కలిగిఉందని ఆమె ఆరోపించారు. ఆ రికార్డును బట్టి చూస్తే నెతన్యా హు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తారనడంలో ఆశ్చర్యమేమీలేదని స్పష్టంచేశారు. బలవంతంగా లేదా అబద్ధాలతో కాకుండా వాస్తవాలపై ఆధారపడిన దౌత్యం ద్వారా నడిచే నాయకత్వాన్ని ప్రపంచం కోరుకుంటోందని, అది అవసరమ ని సోనియాగాంధీ తెలిపారు. 2023,అక్టోబర్ 7న హమాస్‌పై అత్యంత భ యానకమైన, ఆమోదయోగ్యం కాని దాడులను కొనసాగించడాన్ని భారత జాతీయ కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా ఖండించిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తెలిపారు.ఇజ్రాయెల్ విధ్వంసం, అసమాన ప్రతిస్పందనపై మేం ఇక మౌనం వహించదల్చుకోలేదని సోనియాగాంధీ స్పష్టం చేశారు.ఇజ్రాయెల్ యుద్ధ విధ్వంసంలో 55,000 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలను కో ల్పోయారు. మొత్తం కుటుంబాలు, పరిసర ప్రాంతాలు, ఆసుపత్రులు అన్నీ నిర్మూలించబడ్డాయి. గాజా కరువు అంచున ఉన్నది. అక్కడి పౌరసమాజం మాటల్లో చెప్పలేనన్ని కష్టాలను అనుభవిస్తున్నారని సోనియాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.

## తక్షణం అఖిలపక్షం (మొదటి పేజీ తరువాయి)

జలవనరులు పెరగడంతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్టులోని నీటిని మళ్ళించడానికి తక్కువ ఖర్చుతో పథకం పూర్తవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రజాపోరాటాల ద్వారా ఎండగడుతామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంలోని మోడీ సర్కార్ అధికారం ఉందని ఇష్టానుసారం ప్రవర్తిస్తు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని , ఇటు రా ష్ట్రంలో కూడా రేవంత్ సర్కార్ చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతామన్నారు. బిజెపి భావజాలంతో కమ్యూనిస్టులు ఉండకూడదని ఎత్తులు వేస్తుందని ఇటీవల మావోయిస్టులను ఏరివేత పేరుతో కాల్చి చంపడం సరికాదని ప్రశ్నించే వారంటే సహించడం లేదని ఆరోపించారు. మావోయిస్టులను శాంతిచర్చల పేరిట మార్చాలి గానీ బాసిస్టు భావజాలంతో చంపడం సరికాదన్నారు. ప్రపంచంలో మూడవ ఆర్థిక దేశంగా ఎదిగినట్లు చెప్పుకుంటున్న మోదీ సర్కార్ అన్నింటా వెనుకబడి ఉందని గమనించాలని ఆకలి చావులు, వైద్య విద్య రంగంలో ఇంకా అనేక విధానాలుగా వెనుకబడటంతో పాటు అప్పులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కగాన్ ఆపరేషన్ పేరుతో కేంద్రం చేపట్టిన మావోయిస్టు ఏరివేతకు కేంద్రంకు రాష్ట్రం జాయింట్ ఆపరేషన్‌లో పాల్గోనడంను సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, పట్టణ కార్యదర్శి కలీందర్ అలీఖాన్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి తదితరులు పాల్గొన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## బాబుతో చర్చలంటే..బిఆర్ఎస్ నేతలకు ఉలుకెందుకు?

తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు ఎందుకంత ఉలికి పడుతున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. బనకచర్ల విషయంలో గత పాలకులు కెసిఆర్, హరీశ్‌రావుదే పూర్తి బాధ్యత అని, గతంలో అప్పటి సిఎం జగన్‌తో రహస్య మంతనాలు జరిపి, వారే స్వయంగా అన్ని ద్వారాలు తెరిచారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సిఎల్‌పి కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆది మాట్లాడారు. 'బనకచర్ల విషయంలో ఇప్పుడు మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు, అప్పుడు అధికారంలో ఉన్నది మీరే కదా? కెసిఆర్, హరీశ్ రావు అప్పట్లో జగన్‌తో చర్చలు జరపలేదా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారన్నారు.

న్యాయవాదుల సంక్షేమం, రక్షణ చట్టం కోసం

## సంఘటితంగా ముందుకు సాగుదాం

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పిలుపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్యం,లౌకికవాదం, సామాజిక న్యాయం, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ చట్టం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్ శనివారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర సమితి సమావేశాలు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం న్యాయవాదులకు కార్పస్ ఫండ్ ఇవ్వాలని, కోర్టు స్టాంపు డ్యూటీలో ఒక శాతం నిధి బార్ కౌన్సిల్ కు ఇవ్వాలని న్యాయస్థానంల మౌలిక వసతులకు నిధులు కేటాయించాలి. హైకోర్టు తో సహా అన్ని న్యాయస్థానాలలో కాలిన భర్తీ చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు ఐఎల్ఒ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్‌కు నిధులు సమకూర్చడం ద్వారా సంక్షేమ నిధిని రూ. 100కోట్లకు పెంచడం, సీనియర్ న్యాయవాదులకు పెన్షన్, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల స్టైఫండ్ సహా అర్హులైన వారందరికీ ఇళ్లను కేటాయింపు చేయాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్, భీమనాద్ శ్రీనివాస్, వై ఉదయ భాస్కర్, మల్లెపల్లి ఆదిరెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, ఎస్.కె లతీఫ్, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం రాజశేఖర్ రెడ్డి, డీ.జయ శ్రీనివాస్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, శేషగిరిరావు, భగత్, నల్లగొండ బార్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ కస్తాల వెంకన్న, తుంగతుర్తి బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి డి. రాజారామ్, మురళి, పట్టాభి, అమర్ చంద్, కె. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## 'ఎర్రజెండాకు మరణం లేదు'

కార్మికుల శ్వాసగా కార్పొరేట్ శక్తులపై పోరు కొనసాగిస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** 'ఎర్రజెండాకు మరణం లేదు' నిత్య యవ్వనంగా పోరాట లక్ష్యం అని, కార్మికుల శ్వాసగా కార్పొరేట్ శక్తులపై పోరు కొనసాగిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభలు ఉత్సాహంగా జరిగాయి. ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలోని సభా ప్రాంగణం వరకు సాగిన భారీ ప్రదర్శన ర్యాలీ పార్టీ శ్రేణులలో నూతనోత్సాహం నింపింది. సభలో ప్రజా నాట్యమండలి కళాకారుల విప్లవ గీతాలు ప్రజలను, కార్మికులను ఆకట్టుకున్నాయి. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రజల హక్కులను కాలరాస్తూ, కర్షకులను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మిక సంక్షేమం కోసం ఎఐటియుసి నిరంతరం పోరాడుతుందని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులోనూ పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో పోటీ చేసి కమ్యూనిస్టులు గెలిచి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.కూనంనేని సాంబశివరావు తన ప్రసంగంలో కమ్యూనిస్టు సిద్ధాంతం యొక్క నిత్యనూతనత్వాన్ని, చిరస్థాయిత్వాన్ని నొక్కి చెప్పారు. కమ్యూనిస్టులు బలహీనపడుతున్నారని అనే వారికి మంచిర్యాలలో జరిగిన ప్రదర్శన చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. పోడు భూములు, ఆటో కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, అంగన్‌వాడీ ఉద్యోగులు వంటి అన్ని వర్గాల కోసం పోరాడేది ఎర్రజెండానే అని అన్నారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లను ప్రశ్నిస్తూ, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఎందుకు ఎన్‌కౌంటర్లు చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. చాంబర్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రూ.5 కోట్లు నిధులను మంజూరు చేస్తూ తొలి ఫైల్ పై సంతకం చేశారు. అదే విధంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి తద్వారా వారికి జీవనోపాధికి సహాయక యూనిట్ల స్థాపనకు గాను రూ.3.55 కోట్లు రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేస్తూ మరో ఫైల్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు

**బాలికల రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన :** బాధ్యతలను స్వీకరించిన వెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేరుగా గౌలిదొడ్డిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి హాస్టల్లోని బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికలాంగుల సంస్థ చైర్మన్ వీరయ్య, కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పలువురు అభినందనలు :** ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

క్వారీ యజమానిని బెదిరించిన కేసులో

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్



**ప్రజాపక్షం/కమలాపురం :** క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు వరంగల్‌కి తరలించారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన కట్టా మనోజ్ రెడ్డికి హుజూరాబాద్ సెగ్మెంట్ పరిధిలోని కమలాపూర్ మండలం వంగపల్లి శివారులో గ్రైనేట్ క్వారీ ఉంది. తన పరిధిలో ఉండటంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, క్వారీ నడవాలంటే రూ.50లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బిఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ కేసును కొట్టేయాలని పేర్కొంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం కొట్టేసింది. తాజాగా అదే బెదిరింపు కేసులో కౌశిక్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని వేసిన మరో పిటిషన్‌ను సైతం హైకోర్టు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు నోటీసులు జారీచేస్తూ విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది. దీంతో కౌశిక్ రెడ్డి గత రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఉన్నాడని తెలుసుకున్న సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు.

## గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌తో వేధించింది


బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం: కోదండరాం




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాని కి మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రాజెక్టు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్ హెచ్చరించారు. ఎల్. బి.నగర్‌లో శనివారం టిజెఎస్ రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టి.జె.ఎస్. రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పల్లె వినయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోదండరాం ప్రసంగిస్తూ నాడు ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడ్డ తరువాత కెసిఆర్ పాలనలోనూ రంగారెడ్డి జిల్లా తీవ్ర వివక్షకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో రంగారెడ్డి జిల్లా కీలకపాత్ర పోషించిందని, అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఈ ప్రాంతం నిలిచిందన్నారు. 'గత పాలనలో ఫోన్ ట్యాపింగ్ చేస్తూ తమ ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై నిత్యం నిఘా పెడుతూ వారిని వేధించేవారు. ఏదైనా కార్యక్రమం తలపెడితే ముందుగానే పోలీసులు ఆ విషయం తెలుసుకొని నిర్బంధించేవారు. నేడు ఆ పరిస్థితి పోయి స్వేచ్ఛా వాతావరణం ఉంది. సభలు సమావేశాలు జరుపుకోవడానికి అవకాశం ఉంది' అని కోదండరామ్ అన్నారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. రైతుల భూముల విషయంలో గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని, 4,20,000 ఎకరాల భూమి ని భూసేకరణ పేరుతో తీసుకున్నదని, అందులో ఎక్కువగా పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములేనని గుర్తు చేశారు. హార్డ్ వేర్ పార్క్, ఫార్మా సిటీ రైతుల హక్కుల కోసం జన సమితి నిరంతరం ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరుపుతోంది అని తెలిపారు.

**నూతన కమిటీ ఎన్నిక:** ప్లీనరీ సమావేశం అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యునిగా కె.వి.రంగారెడ్డిని, రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా దార సత్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి, ఉపాధ్యక్షులుగా ఆర్.కె. నాగని, షేక్ ఇమామ్ హుస్సేన్, పగడాల రమణ, జాయింట్ సెక్రటరీలుగా నిరంజన్, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జంగయ్య, లింగయ్య, రమేష్ యాదవ్, పెంటా రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, బైరి రమేష్, ఆశప్ప, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. నరసయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి హనుమంత్ రెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్, జనగాం జిల్లా అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, శేఖర్ యాదవ్, జంగయ్య, కళ్లెం శ్రీను, వినీల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి సంబంధించి ఎపి ముఖ్యమంత్రితో చర్చించేందుకు తాము సిద్ధమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. అభ్యంతరాలు లేకుండా ప్రాజెక్టులను కట్టుకుంటే మంచిదని, ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్రం తో చర్చించి సమస్యను పరిష్కరించుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, ఎవరికి నష్టంలేని పద్ధతిలో పరిష్కారం చేసుకుంటే మంచిదని తెలిపారు. తద్వారా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా కృషి చేయాలని కోరా రు. కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేవలం రెండు రాష్ట్రాలుగా మాత్రమే విడిపోయాయే తప్ప శత్రువులు కాదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధర లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.

## ఆదర్శ రైతు కాశిమల్లా వెంకట రామయ్య

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తో భేటీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** యాచారం మండలంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన కూరగాయల సాగుకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడంతో సహాయ సహకారాలను అందించాలని ఆదర్శ రైతు కాశిమల్లా వెంకట రామయ్య ను రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదరిపల్లి గ్రామమానికి చెందిన ఆదర్శ రైతు వెంకట రామయ్య శనివారం రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. యాచారం మండలంలో మూడు గ్రామాలల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఉద్యానవన శాఖ కూరగాయల సాగు విస్తీర్ణం పెంచుతోంది. అందులో చౌదరపల్లి గ్రామం కూడ ఒక్కటి కావడంతో అదే గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వెంకట రామయ్య కూరగాయల సాగులో ఇప్పటికే రైతులు ఆదర్శంగా నిలిచారు. ఇదే క్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో రైతు నేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి కాశిమల్లా వెంకట రామయ్య దంపతులను అభినందిస్తూ .. వారితో సిఎం ఫోటో దిగిన విషయం తెలిసిందే.. ఇదే క్రమంలో ఆయన రైతు కమిషన్ కార్యాలయానికి వచ్చి కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు లాభసాటి కూరగాయల సాగు అంశాలపై చర్చించారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/719/2025 Dt: 02.06.2025
Gaz. No.57/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని అంతారం గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.10 గుంటల** భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 28 (MJR-2/MINOR-5L) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.10 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 28 (MJR-2/MINOR-5L) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: అంతారం మండలం: తాడూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూమి వర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పండ్ల | ఇతర | నిర్మాణములు బావులు | ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 109 | పట్టా | మెట్ట | 0.23 | వడ్ల ప్రణీత భర్త రమేష్ (0.02) కొమ్ము కిష్టమ్మ భర్త బస్వయ్య (0.03) జి. మమత భర్త మధుసుధన్ రెడ్డి (0.03) అడవి కళమ్మ భర్త నర్సింహ్మలు(0.03) కొమ్ము వెంకటయ్య తండ్రి బస్వయ్య(0.03) కొమ్ము శీనయ్య తండ్రి చిన్నయ్య (0.01) చాకలి శ్యామలమ్మ భర్త కృష్ణయ్య (0.02) గున్న పుష్పలత భర్త హుసేన్ (0.01) కొమ్ము బాలయ్య తండ్రి బస్వయ్య (0.03) కొమ్ము శాంతయ్య తండ్రి బాలయ్య (0.01) గువ్వల రాములు తండ్రి నర్సింహ్మా (0.01) కొమ్ము రాజు తండ్రి రాములు కొమ్ము కృష్ణయ్య తండ్రి రాములు | 118 | 108 | 112 | 102 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 102 | పట్టా | మెట్ట | 0.10 | గువ్వల రాములు తండ్రి నర్సింహ్మా (0.01) అడవి గుకుణమ్మ భర్త నర్సింహ్మా (0.09) అడవి మల్లమ్మ భర్త భగవంతు అడవి కృష్ణయ్య తండ్రి చిన్న హన్మంతు ఆడవి బాల్గాం తండ్రి కాశన్న ఐలమోని బాబు తండ్రి వెంకటయ్య ఐతమోని శంకర్ తండ్రి వెంకటయ్య అడవి వెంకటయ్య తండ్రి పెద్ద హన్మంతు అడవి చిట్టమ్మ భర్త కిరణ్ స్వామి | 119 | 103 | 109 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 101 | పట్టా | మెట్ట | 0.17 | అడవి వెంకటయ్య తండ్రి పెద్ద హన్మంతు (0.10) అడవి కృష్ణయ్య తండ్రి చిన్న హన్మంతు (0.07) గువ్వల రాములు తండ్రి నర్సింహ్మా అడవి రుకుణమ్మ భర్త నర్సింహ్మా | 11 | 43 | 102 | 100 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | 1.10 | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.262/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/721/2025 Dt: 02.06.2025
Gaz. No.52/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చెర్కూరు గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.31 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 33 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.31 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 33 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: చెర్కూరు మండలం: వెల్దండ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/ఇనాం etc., | భూమి వర్గీకరణ మెట్ట/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు పండ్ల | ఇతర | నిర్మాణములు బావులు | ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 552/1 | పట్టా | మెట్ట | 0.11 | మోహన్ రెడ్డి తండ్రి (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.09) కోడేల కొండలు తండ్రి అంజయ్య కోడేల యాదమ్మ భర్త పెద్ద కొడేల నర్సింహ్మా కెంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ్ వెంకటయ్య ద్యాప వెంకట రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి పుచ్చకాయల స్వాతి భర్త రమేష్ రెడ్డి బక్క పద్మ భర్త మోహన్ రెడ్డి ద్యాప శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్రామ్ రెడ్డి ద్యాప తిరుపతిరెడ్డి తండ్రి వెంకట్రామ్‌రెడ్డి | 553 | 627 | 552/2 | 551 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 553 | పట్టా | మెట్ట | 0.20 | రాములు తండ్రి (0.08) వెంకటయ్య తండ్రి (0.08) శ్రీశైలం తండ్రి చిన్న నర్సింహ్మా (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.02) కంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ్ వెంకటయ్య నెంట జంగమ్మ భర్త బీరయ్య యం. జేంద్రప్రసాద్ తండ్రి వీరోజి యం. రాజశేఖర్ తండ్రి వీరోజి కోడేల నర్సింహ్మా తండ్రి వెంకటయ్య కోడేల శ్రీశైలం తండ్రి పెద్ద కోడేలనర్సింహ్మా కోడేల అంజయ్య తండ్రి చిన్ననర్సింహ్మా గోలి బుచ్చమ్మ భర్త రాంరెడ్డి గోలి విజేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | 547 | 552 | 554 | 548 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | 0.31 | | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూమిల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహరము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.261/LA/PP/Advt/Pub/2025-26



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్.

NIQ No. 02/EE/CIRCLE-17/KZ/GHMC/2025-26 కొటేషన్ల ఆహ్వాన ప్రకటన తేది: 20.06.2025

**NIQ No.** 02, **పని పేరు:** జిహెచ్ఎంసి, కెజెడ్, సర్కిల్-17, 98-అమీర్‌పేట్ పరిధిలోని కుందన్‌బాగ్‌లో జిఎస్‌టి మినహాయించి కన్వేయన్స్ ఛార్జీలతో సహా ఇన్‌గ్రౌండ్ ఫిక్స్‌డ్ హైట్ బాస్కెట్ బాల్ యూనిట్ + ప్యాడింగ్ సరఫరా మరియు ఇన్‌స్టాలేషన్ కోసం కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. **ప్రారంభ తేది / డౌన్‌లోడ్ ఆఖరి తేది & సమయం:** 21.06.2025న ఉ.10.30గం.ల నుండి 24.06.2025న ఉ.10.30గం.లు మాత్రమే, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి. మరిన్ని వివరాల కోసం, దయచేసి క్రింద సంతకం చేసిన వారి కార్యాలయాన్ని సందర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 3947-PP/CL/ADVT/1/2025-26, Date: 21-06-2025



పర్యవేక్షక అభియంత కార్యాలయం,
నీటి పారుదల వలయం సంఖ్య.3, మక్తల్, నారాయణపేట జిల్లా.

ఈ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

| క్రమ సంఖ్య | టెండర్ నోటీసు సంఖ్య | పని పేరు | పనివిలువ రూ.లక్షలు | చివరి తేదీ మరియు సమయం | చిరునామా మరియు ఫోన్ నంబర్ |
|---|---|---|---|---|---|
| 1 | 08/2025-26, Dated : 17.06.2025 | నారాయణ పేట జిల్లా, మక్తల్ మండలం, పంచదేవపాడు గ్రామము వద్ద ఉన్న స్టేజ్ -1 పంపింగ్ స్టేషన్‌లోని ఇన్‌స్ట్రుమెంటేషన్ పరికరాల మరమ్మతులు చేయుట గురించి. | 26,30,800/- | 07.07.2025 | హెచ్.టి. శ్రధర్, పర్యవేక్షకఅభియంత, నీటిపారుదల వలయం నెం.3, మక్తల్, నారాయణపేట జిల్లా. Ph. No. 8897723495 |

తదుపరి వివరాలకు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌ను చూడగలరు www.tender.telangana.gov.in.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ నెం.3, మక్తల్.

DIPR R.O. No. : 3941-PP/CL/ADVT/1/2025-26, Date: 21-06-2025



# పాప్‌కార్న్

## కీలక ఆధారాలు.. బ్లాక్‌బాక్స్‌లు




విమాన ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ 'బ్లాక్‌బాక్స్' పేరు తెరపైకి వస్తుంది. ఈనెల 12న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం 'ఎ1171' (బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్) కుప్పకూలిన ఘటనలో బ్లాక్‌బాక్స్‌ను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) స్వాధీనం చేసుకున్న తర్వాత, ప్రమాదానికి గల కారణాలపై ఒక్కో అంశం బయటకు వస్తున్నది. ఎఎఐబి బృందం బ్లాక్‌బాక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, తుది నివేదికను వెల్లడిస్తుంది. అప్పుడు మాత్రమే అధికారికంగా పూర్తి సమాచారం లభిస్తుంది. అంతవరకూ మీడియాలో, ప్రత్యేకించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలన్నీ ఊహాజనితమైనవే తప్ప, వాటికి ఎలాంటి అధికారికత లేదు. కాగా, ఈ దర్యాప్తులో అత్యంత కీలకంగా మారిన 'బ్లాక్స్‌బాక్స్'ను 1954లో ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్త డాక్టర్ డేవిడ్ వారెన్ కనుగొన్నాడు. అన్ని విమానయాన సంస్థలు 1960 దశకంలో దీనిని తప్పనిసరి చేశాయి. సాధారణంగా విమానాల్లోని 'బ్లాక్‌బాక్స్'లు రెండు ప్రాథమిక పరికరాలతో కూడి ఉంటాయి. ఒకటి డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్).. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్). ఇవి విమాన సమయంలో నిరంతరం డేటాను రికార్డ్ చేస్తాయి. 'బ్లాక్‌బాక్స్' అనే పేరు నలుపు రంగును సూచిస్తున్నప్పటికీ, ఇది ప్రకాశవంతమైన నారింజ రంగులో పెయింట్ చేసి ఉంటుంది. దీర్ఘచతురస్రాకార ఆకారంలో, ప్రమాద నిరోధక పరికరాలతో దీనిని తయారు చేస్తారు. తీవ్రమైన తాకిడిని, అగ్నిని తట్టుకునే శక్తి వీటికి ఉంటుంది. ఉక్కు లేదా టైటానియం వంటి బలమైన పదార్థాలతో దీనిని తయారు చేస్తారు. దీనిని విమానం తోక చివరిన అమరుస్తారు. సాధారణంగా, ఇక్కడ ప్రమాద తీవ్రత తక్కువగా ఉంటుంది. డిఎఫ్‌డిఆర్ వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, శీర్షిక, విమాన నియంత్రణ కదలికలు వంటి ముఖ్యమైన విమాన పారామితులను నమోదు చేస్తుంది. చివరి 25+ గంటల విమాన ప్రయాణానికి సంబంధించిన డేటాను నిల్వ చేస్తుంది. కాగా, సివిఆర్ కాక్‌పిట్ నుండి ఆడియోను రికార్డ్ చేస్తుంది, పైలట్ల మధ్య సంభాషణలు, అలారాలు, పరిసర శబ్దాలను కూడా రికార్డ్ చేస్తుంది. కనీసం 2 గంటల పాటు డేటాను నిల్వ చేస్తుంది. ప్రమాద కారణాలు తెలుసుకోవడానికి ఈ సమాచారం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. అయితే, 'బ్లాక్స్‌బాక్స్'లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయకపోతే, అవి తుప్పుపట్టే ప్రమాదం ఉంది. మలేషియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఎంహెచ్370 (2014) విషయంలో, బ్లాక్‌బాక్స్ నుండి గుర్తించదగిన సిగ్నల్స్ లేకపోవడం వల్ల దర్యాప్తు ప్రయత్నాలకు ఆటంకం కలిగించింది. అంతేకాకుండా, బ్లాక్ బాక్స్‌లకు వీడియో రికార్డింగ్ సామర్థ్యం లేదు. ఫలితంగా కాక్‌పిట్ సంఘటనలపై పూర్తి అవగాహనను పరిమితం చేస్తుంది.

## ఈ 'మే డే' వేరు!



సాధారణంగా 'మే డే' అనగానే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గుర్తుకొస్తుంది. కానీ, ఈనెల 12న గుజరాత్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోతున్న సమయంలో పైలట్ సుమీత్ సబర్వాల్ సాయం కోసం ఇచ్చిన సందేశంలో పేర్కొన్న 'మే డే'కు కార్మిక దినోత్సవంతో ఎలాంటి సంబంధం లేదు. అతను 'మే డే... మే డే... మే డే' అని మూడుసార్లు చెప్పినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డ్ స్పష్టం చేస్తున్నది. ఈ పదాన్ని విమానయానం (aviation), నావికా (marine) రంగాల్లో, అత్యవసర పరిస్థితుల్లో సాయం కోసం ఉపయోగిస్తారు. ఈ పదం ఫ్రెంచ్ భాషలోని 'మెయిడెజ్' (m'aidez లేదా 'వెనెజ్ మైడెర్' (venez m'aider) నుండి ఉద్భవించింది. మెయిడెజ్ అంటే 'నాకు సహాయపడండి' అని, వెనెజ్ మైడెర్ అంటే 'రండి, నన్ను ఆదుకోండి' అని అర్థం. దీనిని ఇది ఆంగ్లంలో పలికే విధంగా, 'మే డే'గా మార్చారు. మాటల్లో తేడా ఉండకుండా స్పష్టంగా వినిపించేందుకు మూడు సార్లు చెప్పడం ప్రామాణిక ప్రక్రియ. 'మే డే'కు ప్రత్యామ్నాయంగా 'పాన్‌పాన్' (panpan) అనే పదాన్ని కూడా వాడతారు. సాధారణంగా విమానం లేదా నౌకల్లో సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు 'పాన్‌పాన్' అంటూ సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తారు. సహాయం అవసరమేగానీ... తక్షణ ప్రమాదం ఏమీ లేనప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. వాయిస్ రికార్డర్లు లేనికారణంలో మోర్స్ కోడ్‌లో 'ఎస్ఓఎస్' (SOS) అని సమాచారం పంపేవారు. మూడు చిన్న డాట్‌లు, మూడు దీర్ఘ డాష్‌లు, తిరిగి మూడు చిన్న డాట్‌లు కలిపి మోర్స్ కోడ్‌లో ఎస్ఓఎస్ సంకేతమవుతుంది.

**కీలక పురోగతులు...**

ఆటోమేటిక్ డిప్లాయబుల్ ఫ్లైట్ రికార్డర్లు: ఈ యూనిట్లు, టైల్ విభాగంలో ఉంటాయి. వాయిస్, డేటా రికార్డర్లను అత్యవసర లొకేటర్ ట్రాన్స్‌మీటర్ (ఇఎల్‌టి)తో కలుపుతాయి.

అవి క్రాష్ సమయంలో వాటంతట అవే ఒకచోటికి చేరి, నీటిపై తేలుతూ, స్థానాన్ని ప్రసారం చేస్తాయి. వేగవంతమైన సహాయక చర్యలకు ఉపయోగపడతాయి.

అటానమస్ డిస్ట్రెస్ ట్రాకింగ్: కొత్త తరం ఇఎల్‌టిలు ఆపద సమయంలో రియల్‌టైమ్ లొకేషన్ ట్రాకింగ్‌ను అందిస్తాయి., విమానం జాడ దొరకని ప్రమాదాన్ని తగ్గిస్తాయి.


కంబైన్డ్ వాయిస్.. డేటా రికార్డర్లు (సివిడిఆర్): వాయిస్ రికార్డింగ్‌ను 2 నుండి 25 గంటలకు పొడిగించాలనే ఐసిఎఒ ఆదేశానికి అనుగుణంగా , ఆధునిక విమానాలు ఇప్పుడు విమాన, కాక్‌పిట్ డేటాను నిల్వ చేసే సివిడిఆర్‌లను ఉపయోగిస్తున్నాయి.

## డ్రమ్స్‌పై 31 గంటలు!



ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన 28 ఏళ్ల జాషువా రెగ్రెల్లో డ్రమ్స్‌ను ఏకంగా 31 గంటలు వాయించి, కొత్త గిన్నిస్ రికార్డు నెలకొల్పాడు. రెగ్రెల్లో తండ్రి ఓ సంగీతకారుడు. వాద్య బృందానికి నాయకుడు. దీనితో చిన్నతనం నుంచే రెగ్రెల్లోకు దాదాపు అన్ని మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్‌పైనా గట్టి పట్టు ఏర్పడింది. కేవలం డ్రమ్స్ మాత్రమే గాక, ఇతరత్రా వాయిద్యాలను కూడా వాయించగల అతను ఇప్పుడు పూర్తికాల సంగీతకారుడిగా అవతారం ఎత్తాడు. 'మారథాన్ డ్రమ్స్ ప్లేయింగ్'తో తనను తాను నిరూపించుకోవాలని అనుకున్నాడు. వెంటనే అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మొదట 30 గంటలు లక్ష్యంగా ఎంచుకున్నప్పటికీ, స్టేజ్ మేనేజర్ గాబ్రియల్లే లె జెడ్రెచాండ్లర్ మరో గంటసేపు కొనసాగించడానికి అనుమతి ఉందని చెప్పడంతో, మారథాన్ డ్రమ్స్ ప్లేయింగ్‌ను కొనసాగించాడు. గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించాడు. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు.

## పబ్‌కు ముంగీస షికారు



బ్రిటన్‌లో ఒక ముంగీస ఏకంగా పబ్‌కు షికారు వెళ్లింది. బలోలోని కరాగ్స్ వైల్డ్ లైఫ్ పార్క్ నుంచి తప్పించుకుపోయిన స్వర్ణ వర్ణంగల ముంగీస కోసం అధికారులు తెగవెతికారు. రోజులు గడుస్తున్నా, దాని జాడ తెలియకపోవడంతో కంగారు పడ్డారు. రెండు వారాల తర్వాత, హెరాన్ అండ్ బ్రేర్లే పబ్ వద్ద దానిని గుర్తించి, పట్టుకొని, తిరిగి వైల్డ్‌లైఫ్ పార్క్‌కు తరలించారు. గత ఏడాది నవంబర్‌లో పుట్టిన ఈ ముంగీస పేరు 'జెఫ్'. హఠాత్తుగా మాయమైన జెఫ్, అక్కడికి 15 కిలోమీటర్ల దూరానికి ఎలా వెళ్లింది? అప్పటి వరకూ ఎవరికీ కనిపించకుండా ఎలా తప్పించుకు తిరిగింది? ఎంతో రద్దీగా ఉండే పబ్‌లోకి ఎలా ప్రవేశించింది? అనే ప్రశ్నలకు, ప్రస్తుతానికి సమాధానం లేదు.

**— బిఎస్ఎస్ మైత్రేయి**

# ప్రధానికి కొసరే ప్రధానం

ప్రజాపక్షం 22-06-2025, ఆదివారం

కెనడాలో జి–7 శిఖరాగ్ర సదస్సు నుంచి తిరిగి వెళ్తేటప్పుడు అమెరికాకు వచ్చిపొమ్మని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించానని భారత ప్రధాన మంత్రి భువనేశ్వర్‌లో వెల్లడించారు. అందుకు పూరి జగన్నాథుడు కొలువైన చోటుకు వెళ్ళాల్సిన ముఖ్యమైన పని ఉన్నందునే రాలేనని కారణంగా చెప్పినట్లు ఉద్ఘాటించారు. తానే భారతదేశం, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపానని, అందుకు వ్యాపార ఒప్పందాలు చేసుకుంటానని హామీని ఎర వేసినట్లుగా ఇప్పటికే డజనుసార్లకుపైగా దేశ, విదేశాలలో చెప్పుకున్నారు ట్రంప్. ఆపరేషన్ సిందూర్ అర్థాంతరంగా నిలిచిపోయి నెలన్నర గడుస్తున్నా ఇప్పటికీ ఆయన మాటలను బహిరంగంగా ఖండించే ధైర్యం చేయకపోగా, కనీసం ట్రంప్ పేరెత్తడానికి కూడా ప్రధాని మోదీ సాహసించలేదు. ఇటీవల కెనడాలో జరిగిన జి–7 శిఖరాగ్ర సదస్సులోనైనా ట్రంప్‌ను ఆ విషయమై మోదీ నిలదీస్తారని దేశ ప్రజలంతా భావించినప్పటికీ, ఆయన మధ్యలోనే వాషింగ్టన్ డిసికి వెళ్ళిపోయారు.

అయితే, ట్రంప్ అమెరికా వెళ్ళిన తరువాత మోదీకి ఫోన్ చేసి, 'ఎట్లాగో కెనడాకు వచ్చారు కదా.. వెళ్తూ వెళ్తూ అమెరికాకు వచ్చిపోదురు' అని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలిసారిగా ఆయనకు ఆపరేషన్ సిందూర్ పూర్వానంతరం పరిస్థితులను వివరిస్తూ, పాకిస్తాన్ కోరిన మేరకు కాల్పుల విరమణకు సమ్మతించామని, ఇందులో మూడో పక్షం జోక్యం, ఎవరి మధ్యవర్తిత్వం లేదని చెప్పినట్లు విదేశాంగ వ్యవహారాల అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇది అశ్వత్థామ హతః కుంజరః అన్నట్లుగా ఉంది. కనీసం ఫోన్‌లోనైనా తన వల్లే యుద్ధం ఆగిపోయిందని పదే పదే చేసిన ట్రంప్ వ్యాఖ్యలను మోదీ గట్టిగా ఖండించినట్లుగా లేదు. 35 నిమిషాల సంభాషణలో కేవలం పరిస్థితిని వివరించినట్లే తప్ప, కటువుగా మాట్లాడినట్లుగా అనిపించలేదు. ఇది దేశ ప్రజలను నిరాశ కలిగించింది. కనీసం ఫోన్‌లో మాట్లాడిన విషయాన్నైనా స్వయంగా ప్రధాని కాకుండా విదేశాంగ వ్యవహారాల అధికార ప్రతినిధితో మీడియాకు చెప్పించడం ఆశ్చర్యం కలిగించింది. ఇదే సందర్భంగా అమెరికాకు వచ్చిపోవాలని ట్రంప్ ఆహ్వానాన్ని ముందస్తు కార్యక్రమాల రీత్యా మోదీ అంగీకరించలేకపోయినట్లు ఆయనే వెల్లడించారు. మోదీ సంతోషం ఒక్కరోజైనా నిలవలేదు. 24 గంటలలోపే మరోసారి తానే యుద్ధం ఆపానని ట్రంప్ మీడియాతో చెప్పడంతో ఖిన్నులను చేసింది.

మోదీకి ఫోన్ చేసిన తరువాత పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌కు వైట్‌హౌస్‌లో విందును ఏర్పాటు చేసిన ట్రంప్.. తిరిగి అమెరికా పాత మిత్రున్ని అక్కున చేర్చుకునేందుకు తాయిలాలు ఇస్తామని ఆశచూపినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది ఇరాన్‌పై ప్రత్యక్ష యుద్ధానికి దిగితే, ఆ దేశానికి పొరుగున ఉండే పాకిస్తాన్ విమానాశ్రయాలను, అమెరికా యుద్ధ విమానాలను వాడుకునే ముందస్తు వ్యూహంలో భాగమేనని నిపుణులు అంటున్నారు. మొన్నటి ఆపరేషన్ సిందూర్ తరువాత పాకిస్తాన్ తమకు ఉక్కులాంటి మిత్రుడు (ఐరన్ క్లాడ్ ఫ్రెండ్) అని చైనా ప్రకటించిన నేపథ్యంలో, తిరిగి పాక్‌ను తనవైపునకు తిప్పుకునే ఎత్తుగడ కూడా ఇమిడి ఉంది. రెండు నెలల ముందు అప్పుల ఊబిలో కూరుకొని గందరగోళంలో ఉన్న పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల భారీ అప్పులతో పాటు, అగ్రరాజ్యం అమెరికా జోలపాడడం ఆనందాన్నిస్తుంది.

ఈ పరిణామాలన్నీ భారత ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేవి. ఇంతటి కష్టకాలంలో భారత్‌తో కాల్పుల విరమణకు తామే ప్రతిపాదన చేశామని పాకిస్తాన్ ఉపప్రధాని ఇషాఖ్ దార్ చేసిన ప్రకటన ఉపశమనాన్ని ఇచ్చింది. రావల్పిండి, షోర్‌కోట ఎయిర్‌బేస్‌లపై భారత దాడితో అమెరికా జోక్యం చేసుకోవాలని కోరామని, ఇందుకు సౌదీ అరేబియా సాయం కూడా తీసుకున్నట్లు ఆయన పాకిస్తాన్ టివి షోలో వెల్లడించారు. దీనిని బట్టి భారతదేశం పైచేయి సాధించిందని ధ్రువీకరించినప్పటికీ, కాల్పుల విరమణకు పాకిస్తాన్ నుంచి ఏమైనా హామీ పొందామా ? లేదా? అమెరికా అధ్యక్షుడు పదే పదే వల్లె వేసినట్లుగా తెరవెనుక వ్యాపార అంశాలే ఆపరేషన్ సిందూర్ తాత్కాలిక నిలిపివేతకు కారణమా? ఒకవైపు అమెరికా, పాకిస్తాన్‌ల వైపు నుంచి ప్రభుత్వాన్ని నడిపే కీలక వ్యక్తులు రెండు నెలల్లో అనేక ప్రకటనలు చేసినప్పటికీ, కీలక ప్రశ్నలపై నోరు విప్పి మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు శషబిషలు పడుతున్నారు? అంతకుమించి బలమైన కారణాలేమైనా ఉన్నాయా? ఇన్ని ప్రశ్నలు భారతదేశ ప్రజల్లో ముసురుకున్నాయి. ఏదైతేనేమి, ఒడిషాలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆపరేషన్ సిందూర్ నిలిపివేసిన సుమారు నెలన్నర తరువాత ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు తీసుకున్నారు. అప్పుడైనా అసలు సంగతి ఏమైనా చెబుతారేమోనని ఎదురు చూసిన ప్రజలకు కొసరు విషయాలే చెప్పి అసంపూర్తిగా వదిలేశారు.

# ఆర్‌టిసి యూనియన్‌ల ఐక్యత అనివార్యం

ఐకమత్యమే మహాబలం అని మనం పంచతంత్ర కథల్లో చదువుకున్నాం. పావురాలన్నీ ఐకమత్యంతో వలతో సహా పైకి ఎగిరి వేటగాడికి చుక్కలు చూపించాయి. అలాంటి ఐకమత్యం ఆర్‌టిసి యూనియన్లలో కొరవడింది. ఈ అనైక్యతే ప్రభుత్వ, యాజమాన్యాలకు బలంగా మారింది. ఆ బలంతో ఆర్‌టిసి యాజమాన్యం కార్మికులకు చుక్కలు చూపిస్తోంది. పనిభారాలు, వేధింపులతో మేనేజిమెంట్ కార్మికుల నడ్డి విరుస్తోంది. పని ఒత్తిడి తట్టుకోలేక డ్రైవర్లు స్టీరింగ్‌పై మృత్యు ఒడిలోకి ఒరిగిపోతున్నారు. కండక్టర్లు పక్షవాతం లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురై ఉద్యోగాలు కోల్పోతున్నారు. మేనేజ్‌మెంట్ చేస్తున్న ఈ అన్యాయాన్ని భరించలేక ధర్మ స్థాపన కోసం అన్ని యూనియన్లు కలిసి యుద్ధం చేయాలని కార్మికులు ఘోషిస్తున్నారు.

ఈ బాధలు, కష్టాలు, కన్నీళ్ళు ట్రేడ్ యూనియన్ నాయకులకు తెలీదా అంటే... తెలుసు అనే సమాధానమే వస్తుంది. మరి తెలిసి కూడా ఐక్య పోరాటాల వైపు ఎందుకు రాలేకపోతున్నారు? దానికి కారణం... నాయకుల అహం అని స్పష్టంగా అర్థమవుతోంది. వారి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు, సెల్ఫ్ ఫోకస్, పదవీ వ్యామోహం, వారికి నిలువెల్లా పాకింది. పరిపక్వత కలిగిన నాయకుల్లాగా ఆలోచించలేకపోతున్నారు. ఎమెచ్యూర్డ్‌గా ఆలోచించటం వల్ల ఐక్యతకు దూరంగా పోతున్నారు. కొందరు నాయకులైతే తాము చెప్పిందే జరగాలి, తమ మాటే నెగ్గాలి, తమకే అంతా తెలుసు అనుకుంటూ కార్మికుల సమస్యలను గాలికి వదిలి జడపదార్థంలా తయారయ్యారు. వీరందరినీ కలపడం కోసం కుంపటి కప్పిన గుండెలతో ఆవేదన చెందుతూ ఓ కండక్టర్ ఆత్మహత్య చేసుకుంటానని ప్రకటించాల్సి వచ్చింది అంటే వీరి స్వార్థపరత్వం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది.

ఇక్కడ ఓ విషయం ప్రస్తావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓ జెఎసి సమ్మె నోటీసు ఇస్తుంది. సమ్మె తేదీ ప్రకటిస్తుంది. సమ్మెలోకి పోవడానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంలో మరో జెఎసి నాయకులు రవాణాశాఖమంత్రి వద్దకు వెళ్ళి ఆ జెఎసి సమ్మె చేస్తే తాము డ్యూటీ చేస్తామంటూ కార్మిక ద్రోహానికి పాల్పడ్డారు. ప్రభుత్వానికి, యాజమాన్యానికి వంగమాగధుల్లా మారారు. కొందరు నాయకులు విశాల ఐక్యత కావాలంటారు. ఆ విశాల ఐక్యత అర్థమేమిటో వివరించరు. ఐక్యతకు తామే బ్రాండ్ అంబాసిడర్ అంటారు. కానీ ఐక్య పోరాటాలకు రారు. మరికొందరు నాయకులు లీగల్ సమ్మె చేస్తే కలుస్తామంటారు. ఇల్లీగల్ సమ్మెలోకి రాలేమంటారు. ప్రతి ఆరు నెలలకోసారి ఆర్‌టిసిలో సమ్మెలు నిషేధమని సర్క్యులర్స్ వస్తుంటే, లీగల్ సమ్మె ఎలా జరుగుతుందనే ఆలోచన ఆ నాయకుల పుర్రెకు పుట్టదు. అది వారి దౌర్భాగ్యం. పారిశ్రామిక వివాదాల చట్టమే సమ్మె ఇల్లీగల్ అని చెప్తుంటే లీగల్ సమ్మె ఎలా జరుగుతుందో వారికి అర్థం కాకపోవడం విచారకరం. తమరివి గవర్నమెంట్ యూనియన్లు అని, సమ్మెలోకి రాలేమని అంటారు. మంచిదే. గవర్నమెంటుతోనే ఉండి కార్మిక సమస్యలు పరిష్కరించండి అంటే అదీ చేతగాదు. మరి ఇటువంటి వారికి యూనియన్లెందుకో అర్థం కాదు.

గతంలో ట్రేడ్ యూనియన్లు కులమతాలకు అతీతంగా నడిచేవి. కాని నేడు కులమతాలను ట్రేడ్ యూనియన్‌లో చొప్పించి పైశాచిక ఆనందాన్ని ప్రదర్శిస్తున్నారు నాయకులు. రాజకీయ పార్టీల్లో మాదిరిగానే కులం, మతం వీరికి ట్రంప్ కార్డు అయింది. తమరి వర్గానికి పదవి రాలేదని, ప్రాముఖ్యత ఇవ్వలేదని అంటూ గోల చేస్తారే తప్ప, కార్మికుల దీర్ఘకాలిక ప్రయోజనాలు వీరికి పట్టవు. నాయకులు పదవులను అలంకారప్రాయంగా చూస్తున్నారే తప్ప బాధ్యతగా భావించటం లేదు. నేడు ట్రేడ్ యూనియన్ల నాయకత్వం అనేది వీరికి ఒక ఆదాయ వనరుగా మారింది. ఈ నాయకుల మనస్తత్వాన్ని బాగా చదివిన యాజమాన్యం యూనియన్ల గురించి ప్రభుత్వానికి రాంగ్



ఫీడింగ్ ఇస్తోంది. యూనియన్లను ఒక బూచిగా చూపిస్తోంది. యూనియన్లు ఉంటే సంస్థకు నష్టాలు వస్తాయని ప్రభుత్వంతో మైండ్‌గేమ్ ఆడుతోంది. కేసిఆర్ యూనియన్లపై ఉక్కుపాదం మోపిన తరువాత 2019 సంవత్సరం నుండి ఆర్‌టిసిలో యూనియన్ల ఉనికి లేదు. మరి ఆర్‌టిసికి నష్టాలు ఎందుకు పెరిగాయి? దీనికి యాజమాన్యం దగ్గర సమాధానం ఉందా? వారేం చెప్తారంటే... యూనియన్లు లేవు కాబట్టి నష్టాలు తగ్గాయని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపిస్తున్నారు. కాని ఇది నిజం కాదు. యూనియన్ల ఉనికి కోల్పోయిన తరువాత యాజమాన్యం 8 గంటలు చేయాల్సిన డ్యూటీలను 16 గంటలు చేయిస్తున్నారు. దీని వలన లాభం ఎవరికి చేకూరుతుంది? మేనేజ్‌మెంట్ డిఎలు ఇచ్చింది. కాని ఏరియర్స్ ఇవ్వలేదు. ఈ ఆర్థికపరమైన అంశం వల్ల యాజమాన్యానికి లాభం చేకూరింది. డిఎ, ఏరియర్స్ కూడా ఇచ్చి ఉంటే సంస్థకి నష్టాలు తగ్గాయని చూపించుకోగలిగేవారా? 2017 వేతన సవరణ 2024లో చేయడం వల్ల సుమారు 7 సంవత్సరాలు పెరగాల్సిన పర్సనల్ కాస్ట్ తగ్గటం వల్ల నష్టాలు తగ్గినట్లుగా కనిపిస్తోంది. రిటైరైన ఉద్యోగులకు సెటిల్‌మెంట్స్ వెంటనే ఇవ్వకపోవటం వల్ల మరో 2 సంవత్సరాలు నష్టాలు తగ్గినట్టు కనిపిస్తున్నాయి. వేతన సవరణ బకాయిలు చెల్లించకపోవటం వల్ల నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. 2013లో కార్మికులకు ఇచ్చినటువంటి ఫ్రింజ్ బెనిఫిట్స్, అలవెన్సులు ఇప్పటివరకు పాత వాటినే అమలు చేస్తున్నారు. కొత్త పేస్కేల్, కొత్త అలవెన్సులు అమలు చేయటం లేదు. అందువల్ల కూడా నష్టాలు తగ్గినట్లు చూపిస్తున్నారు. ఉదాహరణకు – 2013లో డ్రైవర్లకు డ్రైవింగ్ అలవెన్స్, కండక్టర్లకు స్టాండింగ్ అలవెన్స్ 480 రూపాయలుగా ఉంది. నేటికీ అదే అమలు జరుగుతోంది. 2017 కొత్త వేతన సవరణలో అలవెన్సులు పెంచకుండా పాతవాటినే మేనేజ్‌మెంట్ అమలు చేస్తూ రావటం వల్ల సంవత్సరానికి రూ.20 కోట్లు కేవలం ఈ ఒక్క అలవెన్స్ మీదనే మిగులుతోంది. మిగిలిన అలవెన్సులు కూడా పెంచి ఉన్నట్లయితే నష్టాలు తగ్గాయని చూపించుకోగలిగేవారా? ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు కొనకపోవడం కూడా నష్టాలు తగ్గటానికి కారణం. 11 సంవత్సరాలు రిక్రూట్‌మెంట్ లేకుండా చేయడం కూడా నష్టాలు తగ్గటానికి కారణం. కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించడం, నిర్దిష్ట కాలానికి పదోన్నతులు అమలు చేయకపోవడం కూడా నష్టాలు తగ్గటానికి కారణాలు తప్ప ట్రేడ్ యూనియన్లు లేకపోవడం కాదు. అంతేకాకుండా సిసిఎస్, పిఎఫ్ సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. పైన ఉదహరించిన అన్ని అంశాలపై సుమారు రూ.28 వేల కోట్లు కార్మికవర్గానికి చెల్లించకుండా నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. దీనికి యూనియన్లను బలి చేస్తున్నారు. ఈ ధర్మసూక్ష్మాన్ని తెలుసుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం మేనేజ్‌మెంట్ ఆడుతున్న మైండ్‌గేమ్‌లో ఇరుక్కుపోయి ఆర్టీసి కార్మికుల ఓటు బ్యాంకుని దూరం చేసుకుంటోంది.

ట్రేడ్ యూనియన్ నాయకులు సంస్థలో జరుగుతున్న విషయాలన్నిటినీ గ్రహించి వారి అహం తగ్గించుకుని అవగాహన పెంచుకోవాలి. కార్మికుల విస్తృత ప్రయోజనాల కోసం నాయకులు ఓ మెట్టు దిగినా పర్వాలేదు. కార్మికులు కేంద్రంగా యూనియన్ తిరగాలే తప్ప నాయకులు కేంద్రంగా కార్మికులు వారి చుట్టూ తిరగడం సమంజసం కాదు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం, కార్మిక వర్గ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం అన్ని యూనియన్లు ఐక్యం కావాలని ఆశిద్దాం.

**లాంగ్ లివ్ వర్కింగ్ క్లాస్ యూనిటీ – లాంగ్ లివ్ యూనిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్**

**ఎస్.బాబు, అధ్యక్షుడు**

**టిజిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్**

# చర్చలే పరిష్కారాన్ని చూపాలి

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పోలవరం – బనకచర్ల ప్రాజెక్టు పేరుతో కొత్త జల వివాదం తెరపైకి వచ్చింది. పోలవరం నుంచి గోదావరి జలాలను రాయలసీమలో కృష్ణా బేసిన్‌లో బనకచర్లకు, అక్కడి నుంచి పెన్నా బేసిన్‌లోని నెల్లూరు వరకు తరలించే ప్రాజెక్టు ఇది. దీనికి సంబంధించిన ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పిఎఫ్ఆర్)ను కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించడంతో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. దానిపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ఆ నివేదికను తిరస్కరించాలని విన్నవించారు. గోదావరి జలాలను కృష్ణా, పెన్నార్ బేసిన్‌లకు తరలించాలని అనుకుంటే తక్కువ ఖర్చుతో ఇచ్చంపల్లి – నాగార్జునసాగర్ లింక్ ద్వారా చేపట్టవచ్చనే ప్రత్యామ్నాయాన్ని కేంద్రానికి సూచించింది తెలంగాణ.

### ముందుకే వెళ్తున్న ఆంధ్రప్రదేశ్

అయితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి మాత్రం ముందుకు వెళ్ళేందుకే సిద్ధమైనట్లు కనపడుతోంది. తమ పార్టీ మద్దతుతో కేంద్రంలో కొలువుదీరిన బిజెపి ప్రభుత్వం అండ ఎట్లాగో తనకే ఉంటుందనే ధీమా కావొచ్చు. ఇందుకు గత ఉదాహరణ కూడా ఉంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది మాసాల్లోనే ఖమ్మం జిల్లా నుంచి ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. అప్పట్లో కూడా ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న టిడిపి పట్టుబట్టి ఆ పని సాధించుకుంది. పోలవరం ప్రాజెక్టులో మునిగిపోయే ఆ ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితే తప్ప తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనని, నాడు ప్రధాని మోదీతో గట్టిగా చెప్పడంతో, మొదటి కేబినెట్‌లోనే ఆర్డినెన్స్ వచ్చినట్లు ఇటీవల చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అప్పట్లో టిడిపి అవసరం లేకుండానే ఆ ఏడు మండలాలను దక్కించుకోగలిగారు. ఇప్పుడు టిడిపి ఎంపిల మద్దతుపైనే ఆధారపడిన ప్రభుత్వం కేంద్రంలో ఉండడంతో పోలవరం–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు అనుమతితో పాటు కేంద్ర సాయం సాధించుకుంటాననే ధీమా చంద్రబాబు నాయుడులో ఉన్నట్లుగా ఉంది. అందుకే ఆయన శరవేగంగా పావులు కదుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాజెక్టుగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్టును యథాతథంగా కాకుండా కొత్తగా బనకచర్లకు అనుసంధానం చేస్తూ చేపట్టడంపై తెలంగాణ ప్రధాన అభ్యంతరం. అంతే కాకుండా సముద్రంలో కలుస్తున్న వృథా జలాల పేరుతో 200 టిఎంసిల గోదావరి జలాలను ఇప్పుడు, అదనంగా 100 టిఎంసిలను తరువాత ఇతర బేసిన్‌లకు తరలించడం ద్వారా మన రాష్ట్ర రైతులపై ప్రభావం పడుతుందనే ఆందోళన. ఎందుకంటే, కృష్ణా నదీ జలాల వినియోగం ఇప్పటికీ అనేక వివాదాలు ఉన్నాయి. శ్రీశైలం కుడిగట్టు కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో నీటిని తరలించుకొని పోతుండగా, తెలంగాణకు కృష్ణా జలాలు రావాల్సిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గం మాత్రం ఇంకా పూర్తవ్వలేదు. ఈలోగానే ఆంధ్రప్రదేశ్ వైపు రాయలసీమ లిఫ్ట్, బనకచర్ల ప్రాజెక్టులను అనుమతులు లేకుండానే కదుపుతోంది. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను పూర్తిగా ఎస్ఎల్‌బిసి డ్రాయింగ్ పాయింట్ వరకు రాకుండానే ఎగువన ముందే తోడేసే ప్రమాదం వాటితో ఉందనే తెలంగాణ నిపుణుల వాదన. మరోవైపు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు కూడా ఎపి అడ్డంకులు సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు నుండి బనకచర్లకు నీటిని తరలించడం ద్వారా భవిష్యత్తులో ఆ రాష్ట్రంలో నీటి ఇబ్బంది తలెత్తకుండా ఆంధ్రప్రదేశ్ ముందు జాగ్రత్త పడుతున్నది.


ఫైల్‌ఫోటో

**రాజధాని సందడి**

**– బొమ్మగాని కిరణ్‌కుమార్**

ఇది తన స్వంత నిధులతోనే కాకుండా కేంద్ర సహాయం, జాతీయ నదుల అనుసంధానం ద్వారా కేంద్ర ప్రభుత్వంతో పని చేయించేందుకు పెన్నార్ బేసిన్ వరకు కలిపినట్లు స్పష్టవుతుంది. ఎవ్వరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా రూ.82వేల కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఆంధ్రప్రదేశ్‌లోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న హంద్రీ–నీవా సుజల స్రవంతి వంటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని అక్కడి రాజకీయ పార్టీలు, పలు సంఘాల నుంచి డిమాండ్‌లు కూడా వస్తున్నాయి.

### సరైన దిశలో తెలంగాణ అడుగులు

పోలవరం ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ మార్పులు చేస్తూ కొత్తగా ముందుకు తీసుకువచ్చిన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే మేల్కొంది. కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరం చెబుతూ లేఖలు రాసింది. అన్నిటిని మించి రాజకీయ పార్టీలకు చెందిన ఎంపిలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సాకల్యంగా వివరించడం మంచి పరిణామం. అయితే, కేవలం ఎంపిలకే పరిమితం చేయకుండా అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షసమావేశం పెడితే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయింది లేదు... రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పరిస్థితి, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు, ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం, నీటి వాటాను ఒడిసిపట్టుకోవడం తదితర అంశాలపై ఇరిగేషన్ నిపుణుల, రాజకీయ పార్టీలతో వర్క్‌షాప్ నిర్వహించి సమగ్ర జలవిధానాన్ని రూపొందించడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలోకి ఎవ్వరు వచ్చినా దాని ఆధారంగా ముందుకు సాగితే క్రెడిట్ గేమ్‌కు తావుండకుండా రాష్ట్ర ప్రయోజనాలే ముందుంటాయి.

### నిర్ణయాలు అమలైతేనే చర్చలకు సార్థకత

ఇటీవల ముఖ్యమంత్రిగా మరోటర్మ్‌లో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక ఛానల్‌కు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఇంటర్వ్యూలో త్వరలో తెలంగాణలో కూడా టిడిపి పార్టీ పటిష్టతపై దృష్టి సారించాలన్న తన మనోగతాన్ని పంచుకున్నారు. అదే సమయంలో రెండు రాష్ట్రాలపై ప్రభావం చూపే పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై ముందుకుసాగుతుండడం వైరుధ్యం. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడేందుకు సిద్ధమని, వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చంద్రబాబు చెప్పిన మాటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం స్పందిస్తూ అవసరమైతే మూడు నాలుగు రోజులైనా చర్చించేందుకు సిద్ధమని సానుకూలత వ్యక్తం చేశారు. కాగా, కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో ఇరువురు ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ హామీ ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి ఆయనతో సమావేశమైన తరువాత ఢిల్లీలో చెప్పారు. అంతకు ముందు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సమావేశంపై జూన్ 23న జరిగే తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారిరువురి మధ్య ముఖ్యమంత్రుల హోదాలో గత ఏడాది జులై 6న ప్రజాభవన్‌లో సమావేశం జరిగినా, అందులో అనుకున్న అంశాలపై పెద్దగా ముందడుగు పడలేదు. ఇప్పుడు కూడా ఎంతవరకు చర్చలు ఫలిస్తాయో చూడాలి. ఏసమస్యకైనా చర్చల ద్వారానే పరిష్కారమని నానుడి. చర్చలే కాదు.. వాటిలో తీసుకున్న నిర్ణయాలను కూడా దక్షతతో అమలు చేస్తేనే సార్థకత. అది జరగాలని అందరి ఆకాంక్ష. లేదంటే ఉభయ రాష్ట్రాల మధ్య ఇదొక రాజకీయ వివాదంగా మారి తెలుగు ప్రజల మధ్య ఎడాన్ని పెంచుతుందనడంలో సందేహం లేదు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## హైకోర్టులు రెవెన్యూ శాఖకు 'కస్టోడియన్' కాదు

### బాంబే హైకోర్టు ఆదేశాలపై 'సుప్రీం' స్టే

**న్యూఢిల్లీ :** హైకోర్టులు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు కస్టోడియన్ కాదని సుప్రీం కోర్టు తలంటింది. ఒక సంస్థకు రూ.256.45 కోట్లు వాపసు చేయాలని జారీ చేసిన ట్రిబ్యుల్ ఆదేశాలపై బాంబే హైకోర్టు స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. బెలాపూర్ కమిషనరేట్‌లోని సెంట్రల్ ఎక్సైజ్, సిజిఎస్‌టి కమిషనర్ దాఖలు చేసిన అప్పీల్ నిర్వహించదగినది కాదని తేల్చిన తర్వాత, హైకోర్ట్ ఆ ఉత్తర్వుపై స్టే ఇవ్వలేదని న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ మన్‌మోహన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రాథమికంగా గుర్తించింది. హైకోర్టు రెవెన్యూకు కస్టోడియన్ ఏమీ కాదని అత్యున్నత న్యాయస్థానం జూన్ 12న హైకో ర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే విధించిన సందర్భంగా వ్యాఖ్యానించింది.హైకోర్టు ఆర్డర్‌ను సవాల్‌చేస్తూ ఒక సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాన్ని జారీ చేసింది. పిటిషన్‌పై ఆరువారాలలో రెవెన్యూ శాఖ స్పందనను కోరుతూ బెంచ్ నోటీసులు జారీ చేసింది.

# మంచు శిఖరం నుంచి లంగరు వేసిన నౌకల దాకా...

### దేశమంతా యోగాసనాలు
### ఎపిలోని విశాఖలో వేడుకలకు ప్రధాని మోదీ నాయకత్వం



**న్యూఢిల్లీ :** పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశం అంతటా లక్షలాది మంది తమ యోగా మ్యాట్లను పరిచి ధ్యానం చేశారు. సియాచిన్ హిమానీనదం మంచు శిఖరాల నుండి విశాఖపట్నంలో లంగరు వేసిన నావికా నౌకల వరకు, భారత సాయుధ దళాలు దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా జరుపుకున్నాయి. క్రమశిక్షణ, అంతర్గత శక్తి పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించాయి. అనేక మంది కేంద్ర మంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు దేశంలోని వివిధ మూలల్లో యోగా ఆసనాలు వేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంత నగరం విశాఖపట్నం నుండి వేడుకలకు నాయకత్వం వహించారు. తెల్లని దుస్తులు ధరించిన మోదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లో సామూహిక యోగా ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ప్రపంచం మొత్తం ఏదో ఒక రకమైన ఉద్రిక్తతలను ఎదుర్కొంటున్న సమయంలో యోగా శాంతి దిశను చూపుతుందని, ఏకత్వాన్ని తెస్తుందని చెప్పారు. యోగా అనేది మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం కావడానికి, మళ్ళీ సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్' అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తం 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' కోసం యోగా అని ఆయన అన్నారు. ఇది భూమిపై ఉన్న ప్రతి జీవి ఆరోగ్యం పరస్పరం అనుసంధానించబడిందనే లోతైన సత్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. మానవ శ్రేయస్సు ఆహారాన్ని పండించే నేలస్థితిపై, నీటిని ఇచ్చే నదులపై, పర్యావరణ వ్యవస్థను పంచుకునే జంతువుల ఆరోగ్యంపై, పోషించే మొక్కలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ లోని పోలీస్ లైన్స్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. యోగాను భారతదేశ మృదువైన శక్తికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా ఆమె అభివర్ణించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సందేశానిస్తూ యోగా కాలాతీత జ్ఞానాన్ని ఇస్తుందని, మానవాళిని ఆరోగ్యం, సామరస్యంతో ఏకం చేయడానికి సరిహద్దులను దాటిస్తుందన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జమ్ముకశ్మీర్ ఉధంపూర్ లోని ఆర్మీ నార్తర్న్ కమాండ్ దళాలతో యోగా సెషన్‌లో చేరారు. ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా ఈ సెషన్‌లో పాల్గొన్నారు. యోగాను సాధువులు, రుషులకే పరిమితం అని భావించేవారు. కానీ నేడు, న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ నుండి ఐఫిల్ టవర్ సమీపంలోని పచ్చిక బయళ్ల వరకు ప్రజలు చాపలపై 'సూర్య నమస్కారం' చేస్తున్నారు. ఇది ఒక అద్భుతం కంటే తక్కువా?' అని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో యోగా దినోత్సవ వేడుకలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా నాయకత్వం వహించగా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వివిధ దేశాల రాయబారులు, దౌత్య దళాల ఇతర సభ్యులతో కలిసి రాజధాని నెహ్రూ పార్క్‌లో యోగా ఆసనాలు వేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా యమునా నది ఒడ్డున ఆసనాలు వేశారు. ఉత్తరప్రదేశ్‌లో, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రాజ్ భవన్‌లో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్ పూర్‌లో జరిగిన వేడుకలకు నాయకత్వం వహించారు. హర్యానాలో, కురుక్షేత్రలోని బ్రహ్మ సరోవర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీతో పాటు యోగా గురువు రామ్‌దేవ్ కూడా పాల్గొన్నారు. యోగా కేవలం వ్యాయామ రూపం మాత్రమే కాదు, ఆరోగ్యంగా జీవించడానికి ఒక ముఖ్యమైన శాస్త్రం కూడా అని సైనీ అన్నారు. బాస్కా జిల్లాలోని సల్బరిలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ 'యోగా ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అంశాలను అనుసంధానిస్తుంది. సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుంది' అని చెప్పారు.

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పాఠశాల ఉపాధ్యాయులకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ 15 నిమిషాలు విద్యార్థులతో యోగా సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో, గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో యోగా సాధన చేశారు. డిసెంబర్ 2014లో, ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థాపించే ముసాయిదా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది. రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి.

# ఓటర్ల గోప్యతకు భంగం

### పోలింగ్ స్టేషన్ల వెబ్ కాస్టింగ్ ఫుటేజీని
### బహిర్గతం డిమాండ్లపై ఇసి వెల్లడి




**న్యూఢిల్లీ :** పోలింగ్ స్టేషన్ల వెబ్ కాస్టింగ్ ఫుటేజీని బహిరంగపర్చాలన్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీని షేర్ చేయడం అంటే ఓటర్ల గోప్యత, భద్రతను ఉల్లంఘించడమే అవుతుందని అభిప్రాయపడింది. ఫుటేజీని విడుదల చేయాలనే డిమాండ్లు ప్రజాస్వామ్య ప్రక్రియను కాపాడేలా, పారదర్శకతను ప్రోత్సహించేలా కనిపిస్తున్నప్పటికీ అవి వాస్తవానికి ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సిసి టివి ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఇసి అధికారులు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.

**'అలా చేయడం చట్ట విరుద్ధం'**

పోలింగ్ స్టేషన్లలోని వీడియో ఫుటేజీని బహిరంగ పర్చడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, 1951 ప్రకారం, అలాగే గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పూర్తిగా చట్టం విరుద్ధమని ఇసి అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ ఫుటేజీని షేర్ చేయడం వల్ల ఎవరు ఓటు వేశారో లేదా గైర్హాజరయ్యారో గుర్తించడం సులభతరం అవుతుందని తెలిపారు. అప్పుడూ ఓటు వేసినవారు, వేయనవారు సమాజ వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడి, వివక్ష, బెదిరింపులకు గురవుతారని అభిప్రాయపడ్డారు. 'ఒక నిర్దిష్ట బూత్‌లో ఏదైనా రాజకీయ పార్టీకి తక్కువ ఓట్లు వస్తే, సిసిటివి ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు తమకు ఓటు వేశారో? ఏ ఓటరు ఓటు వేయలేదో? సులభంగా గుర్తించవచ్చు. ఆ తర్వాత రాజకీయ పార్టీలు వారిని వేధించవచ్చు. బెదిరింపులకు పాల్పడవచ్చు. కచ్చితంగా చెప్పాలంటే ఇసి సిసిటివి ఫుటేజ్‌ను 45 రోజుల పాటు ఉంచుతుంది. సిసిటివి ఫుటేజ్‌లు, వెబ్ కాస్టింగ్ ఇసి అంతర్గత పర్యవేక్షణ యంత్రాంగాలు. ఎన్నికల ప్రక్రియలో చట్టబద్ధంగా తప్పనిసరి కాదు. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో ఫుటేజీలను తొలగిస్తాం. అయితే, ఇటీవల ఈ రికార్డులను దుర్వినియోగం చేసి కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నారు. 45 రోజుల్లోపు ఎన్నికల ఫలితంపై పిటిషన్ దాఖలు చేస్తే సిసిటివి ఫుటేజ్‌ను తొలగించము. ఓటరు గోప్యత విషయంలో ఎప్పుడూ రాజీపడబోం' అని ఇసి అధికారులు పేర్కొన్నారు.

**ఎన్నికల వీడియోలు–**
**45 రోజుల తర్వాత తొలగించండి : ఇసి**

ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీనికి సంబంధించి రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న లేఖలు పంపగా ఆ విషయం తాజాగా బయటపడింది. అయితే, ఇటీవల పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీలను దుర్వినియోగం చేసి కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు ఎన్నికల సంఘం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఇసి పలు ఆదేశాలు జారీ చేసింది.

# ముగ్గురు అధికారులను తొలగించండి

### ఎయిరిండియాకు డిజిసిఎ షోకాజ్ నోటీసు


**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిరిండియాకు చెందిన ముగ్గురు అధికారులపై వేటు పడింది. డివిజనల్ ఉపాధ్యక్షుడు సహా ముగ్గురు సీనియర్ అధికారులను తొలగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఎయిరిండియాను ఆదేశించింది. సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టర్ బాధ్యతల నుంచి ఆ ముగ్గుర్ని తప్పించాలని సూచించింది. వారిపై అంతర్గత క్రమశిక్షణకు సంబంధించి విచారణ జరిపి పది రోజుల్లో నివేదిక సమర్పించాలని డిజిసిఎ సూచించింది. డిజిసిఎ రోస్టరింగ్ బృందంలోని ముగ్గురు ఎయిర్ ఇండియా అధికారులను విధుల నుంచి తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. వారు పదేపదే నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొం ది. భవిష్యత్ ఆడిట్/ తనిఖీల్లో ఏమైనా ఉల్లంఘటనలు జరిగినట్లు గుర్తి స్తే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు, లైసె న్స్ సస్పెన్షన్, ఆపరేటర్ అనుమతుల ఉపసంహరణ లాంటి కఠిన చర్య లు తప్పవని నోటీసులో పేర్కొంది.

**డిజిసిఎ ఆదేశాలను పాటిస్తాం: ఎయిర్ ఇండియా**

డిజిసిఎ ఆదేశాలను అమలు చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. సదరు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఇకపై ఐఒసిసి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తారు. భద్రత ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటిస్తాం' అని పేర్కొంది. విమాన ప్రయాణ సమయ నియమాలను ఉల్లంఘించినందుకు డిజిసిఎ ఎయిర్ ఇండియా అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. 'స్పాట్ చెక్ సమయంలో, ఎ యిర్ ఇండియా అ కౌంటబుల్ మేనేజర్ మే 16, 17 తేదీల్లో బెంగళూరు నుంచి లండన్‌కు రెండు వి మానాలు నడిపారని గుర్తించాం. ఈ రెండూ నిర్దేశిత 10 గంటల సమయ పరిమితి కంటే మించిపోయాయి.

# ఇది పూర్తిగా మ్యాచ్ ఫిక్సింగ్

### సమాధానాలు చెప్పాల్సింది పోయి
### ఎన్నికల సంఘం ఆధారాలు తొలగిస్తదా? : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ :** ఎన్నికలు జరిగిన 45 రోజుల తర్వాత ఎన్నికల సిసిటివి, వెబ్‌కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించడంపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమాధానాలు చె ప్పాల్సి ఉన్నప్పటికీ ఆధారాలను తొలగించడమేంటని నిలదీశారు.

ఓటరు జాబితా మెషిన్‌రీడబుల్ ఫార్మాట్ ఇవ్వదా అని ప్రశ్నిస్తూ చట్టాన్ని మార్పుస్తూ సిసిటివి ఫుటేజ్‌ని దాచి పెడుతున్నారనా అని నిలదీశారు. ఎన్నికల ఫోటోలు, వీడియోలు ఒక సంవత్సరం కాకుండా, 45 రోజులకే తొలగిస్తారా అని అన్నారు. సమాధానాలు చెప్పాల్సిన వారే... ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. దీంతో 'మ్యాచ్ ఫిక్స్ అయిందని స్పష్టంగా తెలుస్తుంది. స్థిర ఎన్నిక ప్రజాస్వామ్యానికి విషం అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు హిందీలో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గాంధీ ఎన్నికల కమిషన్ నుండి ఓటర్ల జాబితాలు, పోల్ డేటా, వీడియో ఫుటేజ్‌లను డిమాండ్ చేస్తున్నారు. మే 30న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు రాసిన లేఖలో, ఎన్నికల ప్రక్రియ సమయంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సిసిటివి, వెబ్‌కాస్టింగ్ వంటి బహుళ రికార్డింగ్ పరికరాల ద్వారా ఎన్నికల ప్రక్రియ వివిధ దశలను రికార్డ్ చేయడానికి సూచనలు జారీ చేసినట్లు ఇసి తెలిపింది. ఎన్నికల చట్టాలు అటువంటి రికార్డింగ్‌లను తప్పనిసరి చేయనప్పటికీ, ఎన్నికల ప్రక్రియ యొక్క వివిధ దశలలో కమిషన్ వాటిని అంతర్గత నిర్వహణ సాధనంగా ఉపయోగిస్తుంది. అయితే, పోటీదారులు కానివారు ఇటీవల ఈ కంటెంట్‌ను సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, హానికరమైన కథనాలను వ్యాప్తి చేయడానికి దుర్వినియోగం చేయడం వల్ల ఎటువంటి చట్టపరమైన ఫలితానికి దారితీయదని, ఇది సమీక్షకు దారితీసింది' అని అది తెలిపింది. వివిధ దశలలో ఎన్నికల ప్రక్రియల సిసిటివి డేటా, వెబ్‌కాస్టింగ్ డేటా, ఫోటోగ్రఫీని 45 రోజుల పాటు భద్రపరుస్తామని రాష్ట్ర ఎన్నికల ముఖ్యులకు తెలిపింది. 'ఒక నిర్దిష్ట నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల పిటిషన్ దాఖలు చేయకపోతే, ఆ డేటాను నాశనం చేయవచ్చు' అని ఆదేశించింది. ఏ వ్యక్తి అయినా 45 రోజుల్లోపు సంబంధిత హైకోర్టులో ఎన్నికల తీర్పును సవాలు చేస్తూ 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేయవచ్చు.

# బిహార్‌లో వృద్ధాప్య, వితంతు పెన్షన్లు పెంపు

### ఎన్నికల వేళ మూడింతలు పెంచిన నితీశ్ ప్రభుత్వం

**పాట్నా :** బిహార్ సిఎం నీతీశ్ కుమార్ కీలక నిర్ణ యం తీసుకున్నారు. మరికొద్ది నెలల్లో రాష్ట్రంలో అ సెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సామాజిక భద్రతా పింఛన్‌ను భారీగా పెంచారు. ప్రస్తుతం ఇస్తు న్న రూ.400 పింఛను మొత్తాన్ని దాదాపు ట్రిపుల్ చేసి రూ.1,100లకు పెంపు చేశారు. ఈ మేరకు నీతీ శ్ కుమార్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కాగా, బిహార్ సర్కార్ పింఛన్ పెంపు నిర్ణయంతో రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు లబ్ధి చేకూరనుంది. పెరిగిన పింఛన్ మొత్తాన్ని జులై 1 నుంచి పంపిణీ చేస్తామని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికిపైగా లబ్ధిదారులకు ఉపశమనం కలిగిస్తుందన్నారు. 'సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద వితంతువులు, వృద్ధు లు, దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 400 పింఛను బదులుగా రూ. 1100 పింఛన్ లభిస్తుందని మీకు తెలియజేయడానికి నేను సంతోషంగా ఉన్నాను. జు లై ఒకటి నుంచి పెరిగిన పింఛన్లను పంపిణీ చేయనున్నాం. జులై 10 నాటికి లబ్ధిదారులందరి బ్యాంకు ఖాతాల్లో పింఛన్‌ను జమ చేస్తాం అని నీతీశ్ కుమార్ ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు. కాగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పింఛన్ పెంపుపై బిజెపి నేత, బిహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరీ హర్షం వ్యక్తం చేశారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/714/2025 Dt: 02.06.2025
Gaz. No.54/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని వెల్దండ గ్రామం వద్ద ప్యాకేజి నెం.29 డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.30 గుంటలు /సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.30 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: వెల్దండ మండలం: వెల్దండ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూమి వర్గీకరణ | సేకరించవలసిన విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 51/1 | పట్టా | మెట్ట | 0.30 | కృష్ణారెడ్డి తండ్రి పుల్లారెడ్డి (0.20) వెంకట్ రెడ్డి తండ్రి (0.10) గోపిరెడ్డి వెజయేందర్ తండ్రి మోహన్ రెడ్డి సాదు నర్సింహ్మారెడ్డి తండ్రి జంగారెడ్డి బొక్క జంగారెడ్డి తండ్రి శివారెడ్డి కె. వెంకట రెడ్డి తండ్రి పుల్లారెడ్డి | 50 | 53 | 297 | 52 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.30 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూమిల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.260/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణా ప్రభుత్వము
కలెక్టర్ కార్యాలయం, హనుమకొండ
రెవెన్యూ (భూ సేకరణ ) శాఖ

ఫారం - VII
నోటిఫికేషన్

(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1, రూల్ 19 ప్రకారం)

కలెక్టర్ ఫైల్ నెం.జి /1341/2017-7 తేది: 10.06.2025
ఆర్.డి.ఓ. ఫైల్ నెం. జి2/638/2024 తేది: 05.05.2025
గెజిట్ నెం. 35/HNK/2025 తేది: 16.05.2025

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలము మల్లారం గ్రామ పరిధిలో ఈ దిగువ షెద్యులు నందు చూపబడిన భూమి విస్తీర్ణము (0.21) గుంటలు ప్రజా ప్రయోజనార్థమై అనగా Minor 1L of Distributory- 6 on Gouravelly Right Side Main Canal of Gouravelly Canal Project from 0.000 to 0.175km అవసరమున్నదని తెలంగాణా ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్ హనుమకొండ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారిచేయనైనది.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణను 2013 భూసేకరణ చట్టంలోని Chapter-II & Chapter-III అనగా సామాజిక ప్రభావిత అధ్యయనము మరియు ఆహార భద్రత నుండి భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు, 2013, (తెలంగాణా సవరణ) చట్టము 2016 లోని సెక్షన్ 10 (ఎ) ద్వార మినహా యింపు ఇస్తూ ఉతర్వులు జారీ చేయనైనది.

షెద్యులు

గ్రామం: మల్లారం మండలం: భీమదేవరపల్లి జిల్లా: హనుమకొండ

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | భూమి రకం | పట్టా | విస్తీర్ణం (ఎ.గుం.) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా | అనుభవదారు (ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా / ప్రస్తుతము మొఖ ఉన్నవారు | సేకరించవలసిన విస్తీర్ణం | ఇతర వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 944 | ఖుష్కి | పట్టా | 0-10.5 | మహ్మద్ హాజిమియా S/o యాకుబ్ Md సలిమా W/o హాజిమియా | Md. హాజిమియా S/o యాకుబ్ | 0-10.5 | |
| 2 | 943 | ఖుష్కి | పట్టా | 0-10.5 | బోనగాని మొగిలి S/o వెంకటయ్య బోనగాని మొగిలి S/o వెంకటయ్య బోనగాని వెంకటయ్య S/o కొంరయ్య పాతపెల్లి పెద్దాపురం S/o మల్లయ్య మాడిశెట్టి రవీందర్ S/o వెంకట్ నారాయణ | బోనగాని సమయ్య; రోడ్డు; పాతపెల్లి యాదగిరి S/o కనకయ్య | 0-08; 0-01.5; 0-01 | |
| | మొత్తం విస్తీర్ణం | | | 0.21 గుంటలు | | మొత్తం విస్తీర్ణం | 0.21 గుంటలు | |

ఇట్టి ప్రకటన భూ సేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్-11(1) ప్రకారం సంబంధిత యజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకుగాను ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, హనుమకొండ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ గారి కార్యాలయములో లభ్యము గలదు. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ సమయములో తనిఖీ చేసుకోవచ్చును, జిల్లా కలెక్టర్, హనుమకొండ గారు భూ సేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంభందించి సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సదరు చట్టములోని సెక్షన్ 11 (4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, హనుమకొండ గారి అనుమతి లేకుండా, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి జాబితాలో ప్రకటించిన భూములకు సంబందించి క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయనైనది.

ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల పరిష్కారము కొరకు ప్రభావితమైన/ ప్రయోజనము గల వ్యక్తులందరూ, సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి. ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేది నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, హనుమకొండ గారికి / అధీకృత అధికారి గారికి లిఖిత పూర్వకంగా దాఖలు చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ
సం/- అదనపు కలెక్టర్ హనుమకొండ
సం/- జిల్లా కలెక్టర్ హనుమకొండ

DIPR RO NO.265/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వం
వనపర్తి జిల్లా గెజిట్
అథారిటీ ద్వారా అసాధారణ ప్రచురణ

ఫారం-VII
రూఢి ప్రకటన

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్రం చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19 (1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) నుసరించి)

No. 10/2025 తేది: 05.06.2025
No: G/144/2025 తేది: 05.06.2025

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యుల్‌లో ఉదహరించిన **499.37Sq. Mts** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా 'Acquisition of Lands of (2) plots submerged under Rangasamudram Balancing Reservoir' అవసర నిమిత్తం భూమి సేకరించనైనది.

కావున వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని నాగరాల గ్రామములో వున్న భూమి విస్తీర్ణము **499.37 Sq. Mts** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూల్

| క్ర.సం. | సర్వే నెం. | భూ సేకరణ భూమి | | | అనుభవ దారుడు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | | | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 453 | 0 | 300.57 | 300.57 | టి.దేవిరెడ్డి తండ్రి కృష్ణరెడ్డి | - | - | - | - |
| | | 0 | 198.80 | 198.80 | | | | | |
| మొత్తం | | | 499.37 | 499.37 | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30 / 2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషిన్) జారీ చేయునైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లెట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో అభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ కు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ భీమా ప్రాజెక్ట్, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.-2 పెబ్బేర్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును .

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2 పెబ్బేర్
సం/- అదనపు కలెక్టర్, వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి.

DIPR RO NO.248/LA/PP/Advt/Pub/2025-26



**శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్, నిర్మల్.**

ఉద్యోగ దరఖాస్తుల ఆహ్వానం

అంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్ అధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకులాలలో విధులు నిర్వహించుటకై నిర్మల్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గారి లేఖ నం. Lr. No. 136/TGMREIS/NRMI/Three Men/2024, Dated: 20-06-2025 TGMREIS, Ref. 1. The Secretary, TGMREIS, Hydrabad, Circular Proc. No.A-1/10924/TMREIS/ 2025. 1 dt: 17-06-2025 ప్రకారం ఈ క్రింద వివరించబడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన నిర్మల్ జిల్లా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగ వివరాలు & అట్టి ఉద్యోగమునకు అర్హతలు ఈ క్రింద వివరించబడినవి

| Sl. No. | District | Name of the TMR School/Jr.college | Name of the Vacant Post Sanctioned | No of Vacancies | Remarks with Reasons |
|---|---|---|---|---|---|
| 1 | Nirmal | TMRS & JC Nirmal Boys-1 | Dy Warden | 01 | Any Graduation & B.Ed |
| 2 | | | PET | 01 | Any Graduation & B.Ed |
| 3 | | TMRJC Nirmal Girls-1 | JL Chemistry (Female) | 01 | M.Sc. Chemistry & B. Ed |
| 4 | | TMRS & JC Khanapir Boys -1 | JL Botany | 01 | M.Sc., Botany&B.Ed |
| 5 | | | JL Physics | 01 | M.Sc., (Physics)& B. Ed |
| 6 | | TMRS Mudhole Girls-1 | TGT English (Female) | 01 | M.A., (English) or BA, Honours & B.Ed |

**Note: 1)Teaching Experience Minimum 3 Years**
**2)Age: 21-44 for Teaching and 21-34 for Dy.Warden**

కావున ఆసక్తి గల అభ్యర్థులు వారి దరఖాస్తు / బయోడేటతో పాటు అర్హత ధ్రువీకరణ పత్రములు జిరాక్స్ పత్రులు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, **తేదీ :25.06.2025 సాయంత్రం 4గంటల లోపు** మా కార్యాలయం **శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్, నిర్మల్,** ఇ.నం. 7-2-65/4-బి2ఎ, సరస్వతి శిశుమందిర్ రోడ్, పద్మశాలి సంఘ భవన్ వెనుక, బాగులవాడ, నిర్మల్ సమర్పించుటకై తెలుపనైనది.

**గమనిక :** ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పర్చుటకై **శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్** గారికి సంపూర్ణ అధికారం కలదు.

మరిన్ని వివరాలకు ఫోన్ : 9490848511, 8688890313, 08734-359474

## నేడు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంభందాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం అందజేయనున్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నేడు జరిగే భారీ సభలో సుమారు 3000 మంది లబ్ధిదారులు ఇంటి పత్రాలను పొందనున్నారు. మంత్రి పర్యటన కోసం మినీ స్టేడియంలో నిర్వహించే సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం పరిశీలించారు. మంత్రి, పార్లమెంట్, శాసనసభ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరుకానున్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి అవసరమైన వేదిక, టెంట్లు, షామియానా, తాగునీరు, కుర్చీలు, పార్కింగ్ తదితరు సౌకర్యాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. మంత్రి నకిరేకల్‌కు ఉదయం 11.45 నిమిషాలకు చేరుకుని సభ ముగిశాక 2 గంటల ప్రాంతంలో హైదరాబాద్‌కు తిరిగి వెళతారని కలెక్టర్ తెలిపారు. ఆమె వెంట నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసిల్దార్‌లు, ఎంపిడివోలు తదితరులున్నారు.

## బిఎల్‌ఓలను శక్తివంతులుగా తీర్చిదిద్దేలా శిక్షణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎన్నికలకు సంబంధించి బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణల కు సంబంధించిన అంశాలపై బిఎల్ ఓ లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా కు సంబంధించి అలాగే బి ఎల్ ఓ విధులు, బాధ్యతలకు సంబంధించి బి ఎల్ ఓ లను శక్తివంతులుగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వాలని, జూలై 3 నుండి 17 వరకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలియజేయాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రోజు మొత్తం శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,7,8 లను నింపడం పై, అలాగే ఇంటింటి సర్వే ఎలా చేయాలో తెలియజేయాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దారు,ఎలక్షన్ డి టి లు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు

సూర్యాపేట జిల్లాలో 44,741 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** రెవెన్యూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు నిన్నటితో ముగిసాయని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18 రోజుల పాటు గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుకు రైతులు, ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని, జిల్లాలో 22 మండలాల్లోని 268 రెవిన్యూ గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులలో 44,741 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దీనిలో ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నెంబర్‌కు 9,032, ఇతరములకు 27,430 వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు ఈ రెవిన్యూ సదస్సులో తమ దరఖాస్తులు అందజేశారని, దరఖాస్తుల పరిశీలన కోసం శనివారం నుండి ఆగస్టు 15 వరకు అన్ని గ్రామాలకు రెవిన్యూ అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని, మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

## నేరాలు పసిగట్టడానికే సిసి కెమెరాలు

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా



**ప్రజాపక్షం/కోదాడ:** నేరాలు పసిగట్టడానికి సిసి కెమోరాలు ఎంతో దోహద పడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ కంట్రోల్‌రూమ్‌లో సిసి కెమోరాలు ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. ఒక్క సిసి కెమోరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసి కెమోరా ఏర్పాట్లుపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, సిఐలు శివశంకర్, రజితారెడ్డి, టిపిసిసి డెలిగెట్ లక్ష్మి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, కొమరగిరి రంగారావు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం


తక్షణమే చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్ధికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతుంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారు. ఇక పాఠ్యపుస్తకాల విషయంలో ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200 కే దొరికే పుస్తకాన్ని రూ.600 కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయలు మేర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు భవిష్యత్తును డబ్బుకోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మ ణ్, రాజేష్, ధర్మేంద్ర, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### డిఐఇఒకు ఎఐఎస్‌ఎఫ్ వినతిపత్రం




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఎఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం డిఐఈఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక ఫీజుల వసూళ్లు, పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విపరీతంగా పెరిగిపోయిన పర్మిషన్ లేకుండా సరే తన ఇష్టానుసారంగా విద్యా వ్యవస్థను నడుపుతున్న కళాశాల యాజమాన్యం, తక్షణమే అలాంటి కళాశాలను గుర్తించి వాటిని సీజ్ చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్, చిప్పలపల్లి తరుణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి :ఎఐఎస్‌ఎఫ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటించనటువంటి ప్రైవేటు జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రూ నాయక్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల అంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూలు చేస్తూ ఇస్తానురాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలను అధిక రేట్లకు అమ్మి విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపిస్తున్నటువంటి ప్రైవేటు కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కమర్షియల్ భవనాలలో కళాశాలలు నడిపిస్తున్నటువంటి యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,సాయి, కిరణ్ తదితరులు ఉన్నారు.



# కుల ధ్రువీకరణ పత్రాల జారీలో అలసత్వం తగదు

ఎస్‌సి,ఎస్‌టి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంటయ్య పోలీస్ శాఖ వారిచే వందన స్వీకారం స్వీకరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపి అక్షాంక్ష్ యాదవ్, కమిటీ సభ్యులతో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, తదితర జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచిం చారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని కమీషన్ కు తెలిపారు. కమిషన్ చెప్పిన సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెంలో గల అంబేద్కర్ భవనాన్ని సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. భువనగిరి పట్టణంలోని డా॥ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, కొనకాటి లక్ష్మి నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్‌లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మీ నారాయణ, జడ్పీ సీఈవో శోభ రాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు

యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు




**ప్రజాపక్షం/అడ్డగూడూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ అడ్డగూడూర్ మండల 4వ మహాసభలు బొడ్డుగూడెంలో సోలిపురం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముందు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ అని స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమం నడిపి అలాగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన చరిత్ర గల పార్టీ అని 4500 మంది తెలంగాణ సాయుధ పోరాటంలో మృతవీరులయ్యారని పేద ప్రజానీకానికై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని వారు తెలిపారు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రపంచ బ్యాంకులో నల్లధనం మెలుగుతున్నదని అది మన దేశ ప్రజలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇవ్వచ్చునని ఇంకా మిగిలి ఉంటాయని కనుక ప్రజలంతా జన్‌ధన్ ఖాతాలు ఓపెన్ చేయాలని మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అనేక ఎన్నికల వాగ్దానాలు ఇచ్చి ఇప్పటివరకు మాత్రం ఒకటి రెండు వాగ్దానాలు మాత్రమే అమలు చేశారు. మిగతా వాగ్దానాలు కూడా అమలు చేయాలని లేనిచో ప్రజలను సమీకరించిన ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, ఉప్పల ముత్యాలు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, చలిగంజి వీరస్వామి పాల్గొని అనేక ప్రజా సమస్యలు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న, జిల్లా రైతు సంఘం నాయకులు చెడిపల్లి రవీందర్, బనగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చుక్క సామయ్య, చెడే నాగేష్, చేడ సుందరయ్య, గీత పనివాళ్ల శీలం వెంకన్న, పోగుల కనకయ్య, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవరణంలోని గార్డెన్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వళన చేసి యోగాలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిడుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉమ శమనంలా ఉంటుందని, ప్రతిరోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ పి, చంద్రశేఖర్, ఆయుష్‌శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా ప్రొగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్‌రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక స్థిరత్వం

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ :** యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం , శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఆర్‌డిఓ అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సిఈఓ శ్రీనివాస రావు ,డిఎంహెచ్‌ఓడాక్టర్ పుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుకమాఫియా

సమాచారం ఇచ్చాడని చితకబాదారు





**సూర్యాపేట జిల్లాలో ఇసుక మాఫియా రోజు రోజుకూ రెచ్చిపోతుంది. అధికార బలం, అంగ,ఆర్థిక బలంతో తమను ఎవరు ఏమీ చేయలేరంటూ విర్రవీగుతూ తమకు అడ్డువచ్చిన వారిని మాఫియా చావబాదుతోంది. గతంలో కోదాడ, నాగారం, జాజిరెడ్డిగూడెం లో తమకు అడ్డువచ్చిన వారిపై ఇసుక మాఫియా దాడిచేసిన సంఘటనలు మరువక ముందే తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతన్‌కల్ మండలం తాళ్లసింగారం గ్రామంలో శుక్రవారం రాత్రి మరొకటి చోటు చేసుకుంది.**

**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలోనే కాదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇసుక అక్రమ రవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతూ అక్రమ ఇసుక రవాణాను యదేశ్చగా సాగిస్తోంది. అధికార, ప్రతిపక్ష నాయకులు ఏకమై నిత్యం వందలాది వాహనాలలో ఇసుకను అక్రమంగా వాగులు, వంకల నుండి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ రవాణాను అడ్డుకున్నవారిపై దాడులు చేయడం మాఫీయా సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్‌ను ఇసుక అక్రమ తరలింపుపై గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేశాడు. నాడు బిఆర్‌ఎస్‌కు చెందిన ఇసుక మాఫీయా నాయకులు నాగారం మండల కేంద్రం లో అతడిపై దాడి చేశారు. నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వం మారిన ఇసుక మాఫీయా తీరు మాత్రం ఏమాత్రం మారలేదు. తాజాగా నూతన్‌కల్ మండలం తాళ్లసింగారం గ్రామంలోని పాలేరు వాగు ప్రవహిస్తుండగా ఈ వాగునుండి అనాధికారికంగా ఇసుకమాఫీయా నిత్యం వందలాది వాహనాలలో ఇసుకను అక్రమంగా తరలించడం జరుగుతుంది. ఈ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అధికార, ప్రతిపక్ష నాయకులందరు ఏకమై సంపాదనే ధ్యేయంగా వాగునుండి ఇసుకను అక్రమంగా తోడేస్తూ అమ్మకాలు జరుపుతూ జేబులు నింపుకుంటున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన సంబంధిత మైనింగ్, పోలీస్ అధికారులకు మాఫీయా సభ్యులు నెలవారి మాముళ్లు ముట్టచెప్పడంతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. కొంతమంది గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అప్పుడు అప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వచ్చిన వారు కాసేపు హడావుడి చేసి చేతులు దులుపుకుంటూ వెళ్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామానికి చెందిన చూడి నాగలింగారెడ్డి అనే రైతు ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఇచ్చాడనే నేపంతో ఆ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, ఇసుక మాఫీయా సభ్యులు జటంగి గణేష్, జగంటి సైదులు, ఉగ్గడి సందీప్ అనే వ్యక్తులు అతనిపై శుక్రవారం రాత్రి దాడికి తెగడ్డారు. కర్రలు, రాళ్లతో ఆయనను చావబాదారు. దీంతో నాగలింగారెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. దాడి జరిగిన విషయమై కుటుంబ సభ్యులు స్థానిక నూతన్‌కల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**నాగలింగారెడ్డికి తీవ్రగాయాలు**

**మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలింపు**

ఇసుక మాఫీయా దాడిలో తీవ్రంగా గాయపడ్డ నాగలింగారెడ్డిని కుటుంబ సభ్యులు హుటాహుటిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తీసుకెళ్లాలని వారికి చెప్పడంతో అక్కడ నుండి హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు.

## నకిలీ పత్తి విత్తనాల సీజ్ కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల అరెస్టు




**ప్రజాపక్షం/సూర్యాపేట:** నకిలీ పత్తి విత్తనాల సీజ్ కేసులో పరారిలో ఉన్న ఇద్దరి నిందితులను ఆత్మకూర్‌ఎస్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం జిల్లా కేంద్రంలోని డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 9వ తేదీన ఆత్మకూర్ ఎస్ పోలీస్‌స్టేషన్ మండలంలోని పాతర్లపాడు స్టేజీ వద్ద సిసిఎస్, ఆత్మకూర్ ఎస్ పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని అరెస్టు చేసిన విషయం అందరికి తెలిసిందే. దీనికి సంబంధించి ఎ1, ఎ6 నిందితులు పరారి అయ్యారు. ఆంద్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కోసిగి మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఎ1 నిందితుడైన మాగులూరి సాంబశివరావు, అదే ప్రాంతానికి చెందిన ఎ6 నిందితుడు చెవుల నర్సింహులు ను ఆత్మకూర్ ఎస్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుండి ఒక బొలేరో వాహనం, రెండు సెల్‌ఫోన్లు, విత్తనాలకు కలరింగ్ వేసే గౌస్ మిషన్, వేయింగ్ మిషన్, ప్యాకింగ్ హిట్ మీషన్, ఖాళీ ప్యాకెట్లు, అరుణోదయ కంపెనీకి సంబంధించిన రెండు కిలోల నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో చాక్యచాక్యంగా వ్యవహరించిన సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఎస్‌ఐ హరికృష్ణ, ఆత్మకూర్ ఎస్ పోలీసులను అభినందించారు. ఈ సమావేశంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఆత్మకూర్ (ఎస్) ఎస్‌ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఈ నెల 23న ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను యాదగిరిగుట్టలోవిడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ మాట్లాడుతూ ఒకవైపు ప్రజలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర్ఖంగా మావోయిస్టులను, గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబొయిన బంగారు,గోపగాని రాజు ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నర్సింహ్మా, పాకలపాటి రాజు,కంబాల రాజు,సంగి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ సంబంధం, ఆపై అనుమానంతో హత్య

నిందితుడు రంగస్వామిని అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం, పాతపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించి వివరాలను డిఎస్‌పి మొగులయ్య వెల్లడించారు. కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన అనిత అత్త జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో ఉండగా రంగస్వామి అనే వ్యక్తితో సాన్నిత్యం ఏర్పడిందన్నారు. ఏ క్రమంలో రంగస్వామి మధ్య గత కొన్ని రోజులుగా అక్రమ సంబంధం కొనసాగిందన్నారు. ఈ మధ్య కాలంలో అనిత ప్రవర్తనలో మార్పును గమనించిన రంగస్వామి అనితను అనుమానించి ఆమె గొంతు నులిపి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించాడని డిఎస్‌పి తెలిపారు. మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేటిదొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పలు ఆధారాలు సేకరించగా రంగస్వామిపై అనుమానం రాగ పోలీసులు అతనిని విచారించారన్నారు. విచారణలో అనితను తానే హత్య చేసినట్లు అంగీకరించినట్లు దీంతో రంగస్వామిని అరెస్టు చేసి నేడు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్‌పి మొగులయ్య తెలిపారు.

## మల్లూరు నరసింహుని సన్నిధిలో సినీ ప్రముఖులు



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ లో రెండవ యాదగిరిగుట్ట గా పిలుచుకునే శ్రీహేమచల మల్లూరు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారిని సిని నిర్మాత బెల్లంకొండ సురేష్, పద్మ, సాయి, శ్రీనివాస్, సాయి, గణేష్, కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా అలయ అర్చకులు వారికీ స్వాగతం పలికారు తరువాత గర్భ గుడిలో స్వామి వారి అభిషేకంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు స్వామివారి విశిష్టత దైత అమ్మవారు చింతామణి జలపాతం గురించి వివరించి ఆశీర్వాచనం చేసి శేషావస్త్రాలు తీర్థ ప్రసాదాలు బెల్లం కొండ కుటుంబానికి అందచేశారు. వీరి వెంట అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అంతర్జాతీయ యోగ దినోత్సవ సంర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మకంచ మినీస్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజ మహేంద్ర నాయక్, ఎసిసపి చేతన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని అందుకోసం యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిత్య జీవితంలో ప్రతి ఒక్కరు విధిగా యోగను అలవాటు చేసుకోవాలని, దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు. ఈ కార్యకరమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు ,యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న అమానుషమైన ఎన్ కౌంటర్ల పై సిటింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . 2026 మార్చి వరకు నక్సలిజాన్ని లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. దేశంలో నిరుద్యోగాన్ని, దారిద్రాన్ని, అవినీతిని, దోపిడీని నిర్మూలించడానికి ఆయన గడువు విధిస్తే ప్రజలు హర్షించేవారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో వందలాది మంది మావోయిస్టు నాయకులను, కార్యకర్తలను ఆదివాసీలను అత్యంత దారుణంగా కాల్చి చంపడం ఏం న్యాయమన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాలకేశవరావును ఆ తరువాత సుధాకర్ , భాస్కర్ లను ఇటీవల అల్లూరి జిల్లా మారేడు పల్లి ప్రాంతంలో స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్( చిట్యాల మండలం, వెలిశాల గ్రామం) తో పాటు మరో ఇద్దరిని పట్టుకొని కాల్చి చంపడం కిరాతకమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

## నిత్యం యోగా సాధనతో పని ఒత్తిళ్ళను అధిగమించొచ్చు

వరంగల్ పోలీస్‌కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్‌కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేశారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్‌కమిషనరేట్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతి యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ ముఖ్య అతిథిగా హాజరయినారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన యోగాను ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మన మందరం గర్వపడాలని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా వుంటామని. అలాగే యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్‌తో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది విధ్యార్థులు ఉత్సహంగా యోగాసాలు సాధన చేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు జయశంకర్ సార్

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫసర్ జయశంకర్ చిరస్మరణీయుడని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ కొనియాడారు. శనివారం ప్రొఫసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ శనివారం మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన అలుపెరుగని పోరాట యోధుడు జయశంకర్ అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు ఆయన అని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ సునీల్, ఆర్ ఐ, మేనేజర్, సిబ్బంది విష్ణు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా.వీరన్న



**ప్రజాపక్షం/గూడూరు:** ఆరోగ్యకర జీవనయానానికి యోగ ఎంతో ఉపయోగకరమని నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సామాజిక ఆర్యోగ కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ వీరన్న అన్నారు,11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆయుర్వేద శాఖ యోగ ఇన్స్పెక్టర్ దోసపాటి శ్రీనువాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు డాక్టర్ వీరన్న డాక్టర్ వసుంధర దేవిమాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఖాసీం మాజీ ఎంపిపి చిల్పూరి వెంకన్న బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్ని యోగాసనాలు చేశారు, ఈసందర్బంగా డాక్టర్ వీరన్న మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శరీరాన్ని యోగ ద్వారా శుద్ధి చేసి మంచిని ఆచరిస్తూ మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాదించేందుకు దివ్యమైన ఆముధంగా యోగ ఉపయోగపడుతుందని అన్నారు.యోగ అనేది వ్యాయామం కాదని ఇది శరీరానికి ఆరోగ్యానికి మనసుకు ప్రశాంతతను ఇచ్చే గొప్ప మార్గమని అన్నారు.నిత్యం యోగ సాధన మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని యోగ చేయడం దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా బలంగా మానసికంగా నిలకడగా శక్తి వంతంగా ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు

జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం

దిశ, చైర్మన్, వరంగల్ ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)చైర్మన్, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించగా వీటిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఎక్కువమంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్యశాఖ అంశా లు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పిఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశా లు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని అన్నారు. శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్న వారి సంఖ్యను ఎంత అన్నది గుర్తించాలన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ఐసిడిఎస్ ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించి సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల సంఖ్యలో వ్యత్యాసం ఉందని, వాటిని సరిచూసుకోవాలని సూచించారు. సఖి కేంద్రం పరిధిలో ఇప్పటివరకు మహిళలు శిశువులకు అందించిన సేవల గురించిన వివరాలుతోపాటు బాధిత మహిళలు, శిశువులకు సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. జిల్లా విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం ఎక్కువగా ఉందని, ఇది సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు తక్కువ కావడానికి కారణాలు ఏంటని అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ, ప్లే స్కూల్స్ ఎక్కువగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించగా దీనిపై కడియం శ్రీహరి స్పందిస్తూ రాంపూర్ మడికొండ ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని. హుజూరాబాద్ ప్రాంతం వైపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, దీనిపై పరిశీలన చేయాలని కమిషనర్ కు సూచించారు. అమృత్ పథకం గురించి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు ఉన్నాయన్నారు. ఎంపి కడియం కావ్య స్పందిస్తూ అమృత్ 2.0 నిధులు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తొర్రూరు సిపిఐ 14వ మండల మహాసభ



**ప్రజాపక్షం/ తొర్రూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తొర్రూరు మండల 14వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ తెలిపారు. సిపిఐ తొర్రూరు మండల 14వ మహాసభను ఈ నెల 22న మండలంలోని వెలికట్ట గ్రామంలో అమరజీవి డొనక రాజమల్లు ప్రాంగణంలో నిర్వహిస్తున్న మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలో పార్టీ భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలు, పార్టీ నిర్మాణంపై ప్రజా సంఘాల పాత్రపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. మహాసభలో పార్టీ బలోపేతానికి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని చెప్పారు. జూలై 5,6 తేదీల్లో కొరవిలో జరిగే జిల్లా మహాసభ ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభ రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై జరిపే పోరాటాలకు దోహదపడుతుందని చెప్పారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు ఓమ భిక్షపతి పాల్గొననున్నట్లు తెలిపారు.

## గాదె పుల్లయ్య ఆశయాలను కొనసాగించాలి

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన గాదె పుల్లయ్య ఆశయాలను నేటి తరం కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఎఐటియుసి కొమురయ్య భవన్లో ఎఐటియుసి బ్రాంచ్ నాయకుడు గాదె పుల్లయ్య ఐదవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొరిమి రాజ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా గాదె పుల్లయ్య చిత్రపటానికి కొరిమి రాజ్ కుమార్, గాదే పుల్లయ్య సతీమణి వారి కుటుంబ సభ్యులు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, పుల్లయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలపై నిత్యం ఉద్యమించిన గాదె పుల్లయ్య ఆశయాలను కొనసాగించాలని అన్నారు. పుల్లయ్య కుటుంబానికి ఎఐటియుసి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. మన మధ్యలో ఆయన లేకపోయినా ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏం విజేందర్, జి.శ్రీనివాస్, ఆసిఫ్ పాషా, బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమౌళి, తోట రామ్ చందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, తాళ్ల పోశం కార్మికులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు నిరంతరం వైద్య సిబ్బంది అందు బాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, డీఆర్‌డీఓ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యాధులు ప్రబలితే అత్యవసర వైద్య సేవలు అందించుట, డ్రై డే అమలు, డిప్యూటేషన్లు అనుమతి లేకుండా చేయొద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. గత 2 సంవత్సరాల డేటా ఆధారంగా వ్యాధులు ప్రబలిన హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా॥ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణ డా॥ నవీన్ కుమార్, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వివిధ సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం, రవాణా సదుపాయం, గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేయాల్సిన వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరారు, ఇంకా ఎంత మంది చేరనున్నారు, ఏయే కళాశాలల్లో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉంది, ఎంత మంది బోధనా సిబ్బంది ఉన్నారు, గురుకులాల్లో గత విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. జూనియర్ కళాశాలలకు సమీపంలో ఎన్ని గురుకుల హాస్టల్స్ ఉన్నాయి, కళాశాలలకు బస్ సౌకర్యాలు ఉన్నాయా అని అధికారులు, ప్రిన్సిపాల్స్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌సి వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమ కళ, బిసి వెల్ఫేర్ డిడి లక్ష్మ ణ్, ఆర్‌టిసి ఆర్ ఎం ధరమ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో వరి నార్లు ముందుగా పోసుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** ఖరీఫ్ పంటకు వరి నార్లు ముందస్తు పోసుకోవాలని, వరి,పత్తి కొనుగోలులో ఈటోకెన్ సిస్టం ఏర్పాటు కు ప్రణాళిక సిద్ధం చేయాలని, పత్తి, మిరప పంటల దిగబడి, మార్కెటింగ్ లో నాణ్యత పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు హార్టికల్చరల్ అధికారి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారులు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అన్నదాత కు అందుబాటులో ఉంటూ జూన్ మాసంలోనే వరినారులు పోసుకొని ముందస్తుగా పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రానున్న ఖరీప్ సీజన్ లో పంట మార్పిడిలు, కూరగాయలు ఎక్కువగా వేయుటకు, మిరప పండించు రైతులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, నాణ్యమైన మిరప దిగబడిన సాధించడానికి, అలాగే కందులు ఇతర పంటలు వెయ్యాలని శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాల్సిందిగా ముందస్తు విత్తనాలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకి అవసరమైన వరకే పురుగుమందులు, ఎరువులు పంటలకు వేయాలని సూచించారు. అవసరం ఉన్న ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమీక్షలు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కోపరేటివ్ అధికారి నీరజ, సహాయ వ్యవసాయ సంచాలకు నర్సంపేట దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ఎంసిహెచ్ఆర్ డిఐటిలో శిక్షణ పొందుతున్న విదేశీయులు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలపేట గ్రా మంలో రామప్ప దేవాలయం శ నివారం హైదరాబాదులోని మా నవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన 16 దేశాలకు చెందిన 49 మంది విదేశీ అధికారులు సందర్శించారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, కెన్యా, ఉగాండా, సుడాన్, తజికిస్తాన్, సీచెల్లిస్ మజాంబిక్యూ ఇథియోపియా, చీలీ, ట్రినిడాడ్ అండ్ టొబాగో, టూనిషియా, సెర్రి లియాన్, తథితర దేశాలకు చెందిన. శిక్షణలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఎంసి హెచ్ ఆర్ డి ఐ టి అధికారులు నంద కిషోర్, రవి, సతీష్, ఎస్సై చల్ల రాజు, ఏఎస్సై సాంబా రావు, తదితరులు ఉన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ యోగా చేయడం వలన వారి ఆయుష్షు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డిడబ్ల్యూసిడి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి గోపాల్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. యువతీ యువకులు వ్యవనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగా చేయడం వలన పలు రకాల వ్యాధులు ధరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. అనంతరం యోగా ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్‌స్ట్రక్టర్ గురు శివకృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకుగాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేదీ వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యోగా దినోత్స వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంకు వచ్చిన యువతతో పాటు, విద్యార్థులకు వరంగల్ నార్కోటిక్ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి సైదులు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై డిఎస్‌పి వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కోటిక బ్యూరో ఆధ్వర్యంలో నేను మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పని చేసే సైనికుడిని అంటూ ఏర్పాటు ఏర్పాటు చేసిన ఫోటో బూత్‌ల వద్ద వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు పోలీస్ అధికారులు విద్యార్థులు ఉత్సహంగా ఫోటోలు దిగారు.

## ఖానాపురంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలోపాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాపక్షం/వైరా:వైరా మండలం ఖానాపురంలో ఎన్‌టిఆర్ ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా నన్నూరు నర్సిరెడ్డి, వైరా శాసనసభ్యులు రాందాస్‌నాయక్ హాజరయ్యారు. అనంతరావు ఎన్‌టిఆర్ విగ్రహాన్ని కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని దేశానికి చాటిచెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమం లో వాసిరెడ్డి రామనాధం, కొరబాడు వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివ రావు, ,చుండురాష్ట్ర, రాష్ట్ర తెలుగు మహిళా కోర్టు సత్యావతి, మేడేపల్లి రాణి, తెలుగు యువత మండల అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : ప్రతి నిత్యం యోగాను సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మనోధైర్యం, మానసిక ప్రశాంతతను పొందవచ్చని అడిషనల్ డిసిపి లాఅండ్ ఆర్డర్ ప్రసాదరావు అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ఆవరణలో పోలీసు కమిషనర్ సునిల్‌దత్ నేతృత్వంలో యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మన దేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసన , యోగా కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని , దీని వలన మనిషిలోని ఒత్తిడిని తగ్గించి నిరాశ నిస్పృహలను దూరం చేసి ఆయుష్‌ను పెంచుతుందన్నారు. ఆర్మ్‌రిజర్వ్‌డ్ అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఎఆర్ ఎసిపి సుశీల్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెకర్లు , సిఐలు ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుకు మేలు జరిగేలా చూడండి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి



ప్రజాపక్షం/ఖమ్మం : మార్కెట్‌కు వచ్చిన రైతులకు మేలు జరిగేలా వ్యాపారులు, అధికారులు చూడాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ కోరారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన వ్యాపారులు, రైతు సంఘాలు, అధికారలు సమన్వయ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి వచ్చిన రైతుల పట్ల సానుకూల ధోరణి అవలంభించాలన్నారు. రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేయడంతో పాటు కాటాలు, ఎగుమతుల విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నం జరగాలని ఆయన తెలిపారు. మార్కెట్‌కు సంబంధించి రైతులపై ఎటువంటి భారం పడకుండా చర్యలు తీసుకోవాలని రమేష్ సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ చైర్మన్ రమేష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి, వివిధ రైతు సంఘాల నాయకులతోపాటుఎఐటియుసినాయకులుతదితరులు పాల్గొన్నా రు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ యోగా ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం కలుగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. వేల సం.ల నుండి యోగా భారతీయ సంస్కృతిలో భాగంగా ఉందని, మన క్రింది తరాల వారికి ఆస్తిపాస్తులు కాకుండా యోగాను అందిస్తే ఎంతో మంచిదన్నారు. ఈసందర్భంగా యోగాసకాలు, ధ్యానం, శ్వాసపై ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామం తదితర ఆసనాలు వేయించి, వాటి ఉపయోగాలు వివరించారు. అనంతరం ఈనెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ,ప్రతీ ఒక్కరూ మాదకద్రవ్య రహిత సమాజం కోసం పాటుపడాలని, యువత చెడు మార్గంలో వెళ్లకుండా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భయంతో ఆత్మహత్య

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం పట్టణంలోని సన్యాసి బస్తీకి చెందిన యువకుడు భయంతో ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాల ప్రకారం, పోలీసుల కథనం ప్రకారం, ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన ఇరుకు గోపి డ్రంగ్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుపడ్డాడు. కోర్టుకు హాజరై జరిమానా కట్టాలని ట్రాఫిక్ పోలీసులు సూచించడంతో భయాందోళనకు గురయ్యాడు. ఇదిలా ఉండగా ఈనెల 19న పోలీసులు ఫోన్ చేసి కోర్టుకు హాజరై జరిమానా కట్టాలని సూచించారు. కాగా మరుసటి రోజు కడతానని సమాధానం చెప్పిన గోపి కట్టక పోవడంతో మరోసారి ఫోన్ చేసి గుర్తు చేశారు. దీంతో ఇంటి దూలానికి ఉరివేసుకుని మృతి చెందాడు. జరీమానా కట్టకపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని తన తండ్రికి గోపి ఫోన్ చెప్పాడు. ఈ మధ్యనే ప్రేమ వివాహం చేసుకున్న గోపి తన భార్య కొత్తగూడెంలో నర్సింగ్ చేస్తుండగా ఆమెతో కలిసి సన్యాసి బస్తీలో ఉంటున్నాడు. కాగ తన భర్త ఆత్మహత్యపై ఆమె పట్టణ1వ టౌన్ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



ప్రజాపక్షం/భద్రాచలం :పట్టణంలోని రిక్షా కాలనీకి చెందిన శ్రీనివాస్ (34) యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మృతదేహం వద్ద లభ్యమైన లేఖ ప్రకారం శ్రీనివాస్ అనే యువకుడు గతంలో కనకదుర్గ ఛిట్ ఫండ్స్‌లో పనిచేశాడు. ఆ సంస్థ నడిచినరోడుల్లో తెలిసినవారితో చిట్స్ కట్టించాడు. కొద్దిరోజుల తర్వాత కంపెనీ ఎత్తివేయడంతో డబ్బులు కట్టిన వారు యువకునిపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 20న నలుగురు వ్యక్తులు ఐటిడిఏ ముందు డబ్బులకోసం నిలదీసి తీవ్రంగా బెదిరించారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఐదు రోజుల్లో డబ్బులు కట్టాలని ఇబ్బంది పెట్టారు. తాను వాడుకోని డబ్బులను తాను ఎక్కడి నుంచి తెచ్చికట్టాలని, వేరే దారిలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నాడు. భార్య, పిల్లలతో పాటు సోదరుడు, తల్లి జాగ్రత్త అంటూ లేఖలో పేర్కొన్నాడు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జులై 8న అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్



ప్రజాపక్షం/-సత్తుపల్లి:అరుణాచల పుణ్య క్షేత్ర దర్శిని పేరుతో జూలై 8 సాయంత్రం ఏడు గం టలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలంకు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో కార్యాలయం నం దు కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణాచ లం కు జూలై 7న సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి, మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానంతరం పదో తేదీ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ అనంతరం సత్తుపల్లికి బస్సు బయలుదేరుతుందన్నారు. ఇందుకుగాను పెద్దలకు చార్జీ రూ.5 వేలు, పిల్లలకు చార్జీ రూ.2,510 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేషన్ కొరకు టిజిఎస్ఆర్.టి.సి బస్.ఇన్ లో లాగిన్ అయి 99599 సర్వీస్ నెంబర్ తో రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. ఇతర ఖర్చులు అన్నీ భక్తులే భరించాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలి అని కోరారు.

## ప్రభుత్వహాస్పిటల్‌ను స్పెషల్ ఆఫీసర్ తనిఖీ

ప్రజాపక్షం/నేలకొండపల్లి:స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ హస్పిటల్ ను పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అవసరమైన పరికరాల గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎంపిడిఒ, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ. ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.మంగ్ల తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు ఇచ్చిన తర్వాతే.. ఓట్లు అడగటానికి వస్తా

గత ప్రభుత్వం బొమ్మ ఇల్లు చూపించి రెండు సార్లు అధికారంలోకి వచ్చింది.

పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.225 కోట్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/ఆళ్లపల్లి/గుండాల:అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు , ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పీఓ రాహుల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీ దేవిపల్లి వరకు రెండు కోట్ల 50లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆళ్లపల్లి మండల పరిధిలోని ఆళ్లపల్లిలో నూతనంగా మూడుకోట్ల 35లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిభా గిరిజన బాలికల పాఠశాల, వసతి గృహం మరియు 82లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆల్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులైన బత్తిని శ్రీలత భర్త శ్రీధర్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గుండాల మండలం లింగగూడెం గ్రామంలో చీమలగూడెం ఆర్ అండ్‌బి రోడ్డు నుండి ఇప్పలగుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య తండ్రి మల్లయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి, మారుమూల గి రిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు.





పినపాక నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు, గిరిజనేతరులను అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని , ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని జమ్మిబండ రోడ్డులో ఉన్న నారాయణ విద్యా సంస్థలు అనుమతి లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ఆరోపించారు. స్టేషనరీ పేరుతో బుక్‌స్టాల్ ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అధిక ఫీజు వసూలు, బుక్స్ విక్రయంపై ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నారాయణ విద్యా సంస్థల ఎదుట శనివారం ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులపై పాఠశాల ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది అసభ్య పదజాలంతో దాడికి దిగాయి. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు ఘటన స్థలంకు చేరుకుని విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం నారాయణ స్టేషనరీ గోడౌన్‌ను విద్యాశాఖాధికారులు సీజ్ చేశారని అయినా దొడ్డిదారిలో బుక్స్ అమ్మకాలు కొనసాగిస్తున్నారని తెలుసుకుని ప్రశ్నించడానికి వెళ్లిన నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. నారాయణ పాఠశాలకు ప్రైమరీ సెక్షన్‌కు అనుమతులు లేవన్నారు. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సి, ఎస్టి, బిసి, వికలాంగులు, పేద వర్గాల విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కానీ ఎక్కడ అమలు కావడం లేదన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణమే ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలపై తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని విద్యా సంస్థలను తక్షణమే సీజ్ చేయాలన్నారు. విద్యార్థి నాయకులపై నారాయణ విద్యా సంస్థలు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.జిల్లా అధ్యక్షుడుమడుపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు లోకేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఎంతో మేలు

### ఎమ్మెల్యే డా.తెల్లం



ప్రజాపక్షం/భద్రాచలం:యోగాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, నిత్యజీవితంలో యోగాను అలవాటుగా చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో ఐటిడిఏ పిఒ రాహుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ, ప్రాచీన కాలం నాటి యోగసనాలు భారతీయుల అమూల్యమైన సంపదన్నారు. దీని విలువ తెలిసిన ప్రపంచ దేశాలు నేడు ఆచరించేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. అనంతరం ఐటిడిఏ పిఒ రాహుల్ మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని గి రిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో యోగా చేయించడం ద్వారా పిల్లలో మానసిక ధృఢత్వం పెంపొంది, చదువులపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందన్నారు. హెచ్ఎంలు, వార్డెన్లు, టీచర్లు ప్రతీ రోజు పిల్లలతో యోగాసనాలు వేయించాలన్నారు. అనంతరం యోగా గురువుని సత్కరించా రు. యోగా గురువు గుమలాపురం సత్యనారాయ ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఒ సున్నం రాంబాబు, ఎస్ఒ భాస్కరన్, ఎటిడిఒ అ శోక్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జిసిడిఒ అలివేలు, ఐటిడిఏ కార్యాలయ సిబ్బంది, ఆ శ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో యోగా దినోత్సవం



ప్రజాపక్షం/ చింతకాని : మానసిక ఉల్లాసానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని శ్రీ ఆదర్శ విద్యాలయ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో యో గా విశిష్టతను తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు యోగా జ్ఞాన సంపద ఎంతో అవసరమన్నారు. యోగా వల్ల ఉపయోగాలను వివరించారు. యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## స్మార్ట్‌కిడ్జ్‌లో యోగా డే



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : అంతర్జాతీయ యో గా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో యోగాసనాలతో జోష్ నెలకొంది. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప లు రకాల యోగాసనాలు చేస్తూ అబ్బురపరిచారు. 12 రకాల సూర్య నమస్కారాల భంగిమలు చే శారు. ఈ సందర్భంగా కరస్పాం డెంట్ చింతని ప్పు కృష్ణచైతన్య యోగా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచానికి మన దేశం అందించిన గొప్ప బహుమతి యోగా అని తెలిపారు. యోగాసనాలపై శారీరక ధృడత్వం, ప్రాణమయం, ధ్యానంతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు



ప్రజాపక్షం/మణుగూరు:సింగరేణిలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయో ధ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం విఠల్ రావు నగర్, రాజుపేట, ఉడతాని గుం పు, సుందరయ్య నగర్ గ్రామాల లో సిపిఐ శాఖ సమావేశంలోబి అయోధ్య హాజరై మాట్లాడుతూ ఈ ప్రాం తంలో సింగరేణికి అన్నిరకాలుగా భూములు, స్థలంలు, ఇళ్లు సర్వస్వం అన్ని ఇచ్చి సింగరేణి స ంస్థ కు సహకరించామని, ఐనా ఈ ప్రాంత స్థా నిక యువతకు ప్రైవేట్ ఓబి కంపెనీ లలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశా రు. ఈ ప్రాంత గ్రామాల ప్రజలు ఆరోగ్యాలను కాపాడాలని వారన్నారు. విఠల్‌రావు నగర్, రాజపేట గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమై క్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు,పట్టణకార్యదర్శిదుర్గాలసుధాకర్‌లుమాట్లాడా రు.ఏఐటియుసిమణుగూరుమండలకార్యదర్శి జంగం,గౌరవఅధ్యక్షుడు,నాయకులు పాల్గొన్నా రు.అనంతరం 4నూతనకమిటీలుఎన్నుకున్నారు.

## ఎసిబికి చిక్కిన కంప్యూటర్ ఆపరేటర్

రేషన్ కార్డు జారీకి రూ.2500 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని వెలుగులోకి..





ప్రజాపక్షం/బూర్గంపాడు:పేదోడికి రేషన్ కార్డు జారీ కోసం ఓ టైపిస్ట్ లబ్దిదారుడి నుండి రూ 4వేలు లంచం డిమాండ్ చేశారు. ఈక్రమంలో లబ్దిదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, శనివారం ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారుడి నుండి టైపిస్ట్ (కంప్యూటర్ ఆపరేటర్) సిహెచ్ నవక్రాంత్ రూ 2,500 లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అయితే అవినీతికి చిక్కిన తిమింగళం చిన్న మొత్తంలోనే దొరికిందని పలువురు చర్చించుకుంటున్నారు. మరొ పక్క దొరకాల్సిన వారు ఇంకా వున్నారనే వాదనలు వినిపిస్తుండటం కొసమెరుపు.

**ఈ విషయంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డిఎస్‌పి వై రమేష్ తెలిపిన వివరాలు ఇలా....**

బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం ఎసిబిఅధికారులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో తహసీల్దార్ కార్యాలయంలో టైపిస్ట్( కంప్యూటర్ ఆపరేటర్)గా విధులను నిర్వహిస్తున్న సిహెచ్ నవక్రాంత్ బాధితుల నుండి లంచం తీసుకుంటుండగా పట్టుబడినట్లు తెలిపారు. నవక్రాంతి రేషన్ కార్డ్ ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి ప్రాసెస్ చేయడానికి గాను రూ 4వేలను లంచంగా డిమాండ్ చేశాడని, దీంతో బాధితులుఎసిబిని ఆశ్రయించారన్నారు. శనివారం మధ్యాహ్నం రూ 2500 బాధితుల వద్ద నుండి నవక్రాంత్ తీసుకుంటుండగా ఎసిబి రెడ్ హ్యాండెట్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈవిషయంపై కంప్యూటర్ ఆపరేటర్‌ను ప్రశ్నించడం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వ అధికారైన వారు చేయవలసిన పనులకు లంచం డిమాండ్ చేస్తే, 1064 నిత్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సమస్య ఏదైనా మీ పేరు చెప్పక పోయిన పర్వలేదు, మీ వివరాలను గోప్యంగా ఉంటాయని తెలిపారు. మీ పనులు సైతం జరిగేందుకు చట్టబదంగా చేయించడం జరుగుతుందన్నారు.

**కలెక్టర్ దృష్టి సారిస్తే మరిన్ని వెలుగులోకి...**

బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో పనులు జరగాలంటే లంచం ఇవ్వాలనే మాటలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇదే తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పటికే పలుమార్లు ఎసిబి అధికారులు దాడులు చేశారు. గతంలోఒయుడిసిని, డిప్యూటీ తహసీల్దార్‌ను ఎసిబి అధికారులు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. అయితే ఇలా ఎన్ని సార్లు ఎసిబి అధికారులు దాడులు చేస్తున్నా జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ బూర్గంపాడు తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ఫోన్ పే ద్వారా లంచాల అవినీతిపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే పలువురు తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న అధికారులు వారే సొంతంగా ప్రైవేట్ సిబ్బందిని నియమించుకొని వారి ద్వారా లంచాలను డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేషన్ కార్డులే కాదు, ఇలా కుల, ఆదాయ ఇలా ఏ పని చేయాలన్నా ఫోన్ పేల ద్వారా, నగదు ద్వారా లంచాలను తీసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరి తీసుకున్న ఈ లంచాలను ఎవరి కోసం తీసుకుంటున్నారో అనే విషయాలను సైతం పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# క్రీడ

## ధోనీ రికార్డు బ్రేక్ చేసిన పంత్




ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత వికెట్‌కీపర్ రిషభ్ పంత్ (134; 178 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతకంతో విరుచుకుపడ్డాడు. 65 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన రిషభ్ పంత్ 146 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. షోయబ్ బషీర్ వేసిన 99.1 ఓవర్‌కు సిక్స్ కొట్టి టెస్టుల్లో ఏడో సెంచరీ అందుకున్నాడు. 99 పరుగుల వద్ద సిక్స్ కొట్టి మూడంకెల స్కోరు అందుకోవడం విశేషం. ఈ క్రమంలోనే పంత్.. ధోనీ రికార్డును బ్రేక్ చేశాడు. టెస్టుల్లో అత్యధిక (7) సెంచరీలు చేసిన భారత వికెట్‌కీపర్‌గా రికార్డు సృష్టించాడు. 27 ఏళ్ల పంత్ ఇప్పటివరకు టెస్టుల్లో ఏడు సెంచరీలు చేయగా.. ఇందులో ఐదు విదేశీ గడ్డపై చేసినవే కావడం గమనార్హం. ఇక, మ్యాచ్ విషయానికొస్తే 359/3తో రెండో రోజు ఆటను మొదలుపెట్టిన భారత్.. భోజన విరామ సమయానికి 454/7తో నిలిచింది. రవీంద్ర జడేజా (2) క్రీజులో ఉన్నాడు. 127 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బరిలోకి దిగిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (147; 227 బంతుల్లో) వద్ద ఔటయ్యాడు. ఐపీఎల్‌లో అదరగొట్టి చాలా కాలం తర్వాత జాతీయ జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్ నిరాశపర్చాడు. నాలుగు బంతులు ఎదుర్కొని డకౌట్‌గా వెనుదిరిగాడు.బెన్‌స్టోక్స్ వేసిన 105 ఓవర్‌లో చివరి బంతికి షార్ట్ కవర్‌లో ఓలీ పోప్ అద్భుతమైన క్యాచ్ అందుకోవడం పెవిలియన్‌కు చేరాడు. కాసేపటికే పంత్‌ని జోష్ టంగ్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. శార్దూల్ ఠాకూర్ (1) కూడా విఫలమయ్యాడు. బెన్‌స్టోక్స్ వేసిన 108.4 ఓవర్‌కు వికెట్‌కీపర్ జేమీ సిమ్త్‌కు క్యాచ్ ఇచ్చాడు. తర్వాత లంచ్ బ్రేక్ ప్రకటించారు.

## దుమ్మురేపిన నీరజ్

### పారిస్ డైమండ్ లీగ్‌లో స్వర్ణకాంతులు




భారత ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా మళ్లీ మెరిశాడు. దోహా డైమండ్ లీగ్‌లో నిరాశపరిచిన బడిసె వీరుడు పారిస్ డైమండ్ లీగ్‌లో అదరగొట్టాడు. జూలియన్ వెబర్(జర్మనీ)ను రెండోస్థానానికి పరిమితం చేస్తూ టైటిల్ గెలుపొందాడు. జూనియర్ ఈ రెండేళ్లలో అతడు డైమండ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. 2017లో జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌గా ఈ పోటీల్లో పాల్గొన్న చోప్రా.. ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇప్పుడు మాత్రం ఏకంగా టైటిల్ విజేతగా అవతరించి రికార్డులు బద్ధలు కొట్టాడీ భారత స్టార్. ఈమధ్యే దోహాలో జరిగిన డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా.. శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్లో సత్తా చాటాడు. తొలి రౌండ్‌లో ఈటెను 88.16 మీటర్ల దూరం విసిరాడు. రెండో రౌండ్‌లో 85.10 మీటర్లకే పరిమితమైన నీరజ్ తర్వాత మూడు ప్రయత్నాలు ఫౌల్ అయ్యాయి. అయినా సరే ఒత్తిడికి లోనవ్వకుండా ఆఖరిదైన ఆరో రౌండ్‌లో భారత స్టార్ బడిసెను 82.89 మీటర్ల దూరం విసిరి విజేతగా అవతరించాడు. డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల దూరంతో చోప్రాకు షాకిచ్చిన వెబర్ ఈసారి మాత్రం తేలిపోయాడు. తొలి రౌండ్‌లో 87.88 మీటర్ల మార్క్ అందుకున్న అతడు తదుపరి ప్రయత్నాల్లో స్థాయికి తగ్గట్టు రాణించలేదు. వెబర్ రెండో స్థానానికి పరిమితం కాగా.. లూయిజ్ మౌరిసియో డిసిల్వా(బ్రెజిల్) మూడో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న చోప్రా జూన్ 24న ఒస్ట్రావా(చెక్ రిపబ్లిక్)లో జరుగనున్న గోల్డెన్ స్పైక్స్ అథ్లెటిక్స్‌లో పోటీ పడనున్నాడు. అనంతరం జూలై 5న తన పేరుతో తొలిసారి నిర్వహిస్తున్న నీరజ్ చోప్రా క్లాసిక్ ఎడిషన్‌లో బల్లెం యోధుడు పాల్గొంటాడు.

## రె'ఢీ' అంటున్న మార్క్ వుడ్




హెడింగ్లే టెస్టులో బౌలింగ్ యూనిట్‌గా తేలిపోయిన ఇంగ్లాండ్‌కు గుడ్‌న్యూస్. ప్రధాన పేసర్లు లేకుండానే భారత్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతున్న స్టోక్స్ సేన.. మార్క్ వుడ్ సేవల్ని ఉపయోగించుకోనుంది. మోకాలి గాయం నుంచి వేగంగా కోలుకుంటున్న వుడ్ త్వరలోనే ఫిట్‌నెస్ సాధించనున్నాడు. బౌలింగ్ ప్రాక్టీస్ మొదలెట్టిన అతడు జూన్ 31న జరుగబోయే ఆఖరి టెస్టులోపు జట్టుతో కలుస్తాడని టాక్.

ఈ విషయంపై శనివారం స్పందించిన ఈ స్పీడ్‌స్టర్ చివరి టెస్టు ప్రారంభం వరకూ తాను ఫిట్‌నెస్ సాధించే అవకాశముందని తెలిపాడు. రిహాబిలిటేషన్ అద్భుతంగా సాగుతోంది. నెమ్మది నెమ్మదిగా బౌలింగ్ సాధన చేస్తున్నాను. మరో రెండు వారాల్లో నేను బౌలింగ్ లయ అందుకుంటా. అంటే.. నేను ట్రాక్‌లో పడుతున్నట్టే అని వుడ్ వెల్లడించాడు.

ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో వుడ్ గాయపడ్డాడు. మోకాలికి తీవ్ర గాయం కావడంతో కుంటుతూ మైదానం వీడాడు. మార్చిలో సర్జరీ చేయించుకున్న ఈ పేసర్ నాలుగు నెలల పాటు రిహాబిలిటేషన్‌లో ఉన్నాడు. నిపుణుల పర్యవేక్షణలో వేగంగా కోలుకుంటున్న ఈ స్పీడ్‌స్టర్ భారత్‌తో చివరి టెస్టుకు అందుబాటులో ఉండనున్నాడు. అయితే.. అప్పటివరకూ టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉండేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.

## స్పోర్ట్స్ ఫోకస్




### టోరంటోలో స్క్వాష్ యుద్ధం

ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పిఎస్ఎ) ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 27 వరకు జరిగే స్క్వాష్ టూర్ ఫైనల్స్‌కు టోరంటో సిద్ధమైంది. రివైవల్ ఫిల్మ్ స్టూడియోస్ వేదికగా పురుషులు, మహిళల విభాగాల్లో జరిగే ఈ యుద్ధంలో విజయం కోసం పోటీ దారులంతా సర్వశక్తులు ఒడ్డుతారు.


మోస్తఫా

రెండు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎనిమిది మంది చొప్పున రంగంలోకి దిగుతారు. ఈ మెగా టోర్నీకి కెనడా ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి. గ్రూప్ దశ మ్యాచ్‌లు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు (భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 9.30 గంటలు) ప్రారంభమవుతాయి. రోజుకు ఎనిమిది మ్యాచ్‌లు చొప్పున మొదటి మూడు రోజుల్లో గ్రూప్ దశ ముగుస్తుంది. చివరి రోజున, టైటిల్ కోసం ఫైనలిస్టులు తలపడతారు. పురుషుల విభాగంలో ప్రపంచ నంబర్ వన్ మోస్తఫా అసల్, రెండో స్థానంలో ఉన్న డియోగో ఎలియాస్ ఫేవరిట్స్‌గా బరిలోకి దిగుతున్నారు. గ్రూప్ దశను అధిగమించి, వీరిద్దరూ మరోసారి టైటిల్‌లో తలపడతారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. 'ది ర్యాగింగ్ బుల్' అని అభిమానులు పిలుచుకునే మోస్తఫా 2021లో తొలిసారి బరిలోకి దిగి, టైటిల్ కైవసం చేసుకున్న అతను, ఆ తర్వాత వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఫైనల్ చేరుకుంటున్నాడు. మొత్తం మూడు పర్యాయాలు టైటిల్ సంపాదించాడు. బ్రిటిష్ ఓపెన్‌లో ఎలియాస్ చేతిలో పరాజయాన్ని ఎదుర్కొన్నప్పటికీ, తిరిగి మళ్లీ విజయాల బాటపట్టి,


డియోగో ఎలియాస్

నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. మోస్తఫాకు గట్టిపోటీనిస్తున్న ఎలియాస్ ఇప్పటి వరకూ ఐదు పర్యాయాలు టూర్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ఈ టైటిల్ అందుకోలేకపోయిన అతను, ఆరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. కాగా, 2022 రన్నరప్ పాల్ కోల్ గత ఆరు సీజన్లలోనూ పోటీపడ్డాడు. మూడు పర్యాయాలు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించాడు. న్యూజిలాండ్‌కు చెందిన ఈ ఆటగాడు, గత కొంతకాలంగా మంచి ఫామ్‌ను కొనసాగిస్తున్నందున, ఈసారి అతను గట్టిపోటీని ఇవ్వడం ఖాయంగా కనిపిస్తున్నది. ఈసారి టైటిల్ వేటలో ఉన్న మరో ఆటగాడు జోయెల్ మాకిన్. 2001లో డేవిడ్ ఇవాన్స్ తర్వాత వేల్స్ నుంచి టూర్ ఫైనల్‌కు అర్హత సంపాదించిన తొలి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఈ టైటిల్‌ను గతంలో గెల్చుకున్న మహమ్మద్, మార్వాన్ ఎల్షోర్బాగీ పూర్వ వైభవం కోసం ప్రయత్నించడం ఖాయం. వెటరన్ ఆటగాళ్లు కరీం గవాద్, తారెక్ మోమెన్ నుంచి కూడా మెరుగైన ప్రదర్శనను అభిమానులు ఆశిస్తున్నారు.

### హ్యాట్రిక్‌పై గోహార్ నజర్..

మహిళల విభాగంలో ప్రపంచ నంబర్ వన్ నౌరాన్ గోహార్ మరోసారి టైటిల్ సాధించడం ద్వారా టూర్ ఫైనల్స్‌లో హ్యాట్రిక్ నమోదు చేయడంపై దృష్టి పెట్టింది. 'ది టెర్మినేటర్'గా పేరుతెచ్చుకున్న ఆమె గత నాలుగు సీజన్లలో ఫైనల్ చేరింది. మూడు పర్యాయాలు టైటిల్ విజేతగా నిలిచింది. రెండో సీడ్‌గా బరిలో ఉన్న ఒలివియా వీవర్ నుంచి ఆమెకు గట్టిపోటీ ఉండవచ్చని పరిశీలకుల అంచనా. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న ఆమె, మొదటిసారి టూర్ టైటిల్ కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. అమెరికాకు చెందిన ఈ క్రీడాకారిణికి, ఈసారి తొలిసారి అడుగుపెట్టిన అమీనా ఓర్ఫీ (ఈజిప్టు), శివసంగని సుబ్రమణ్యం (మలేషియా) నుంచి సవాళ్లు ఎదురుకావచ్చు. టెన్నె గిలిస్ (బెల్జియం), సతోమి వతనాబే (జపాన్), అమాండా సోభీ, జార్జినా కెన్నెడీ సైతం టూర్ ఫైనల్స్‌లో తమను తాము నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు. నౌర్ ఎల్షబిని పోటీ నుంచి వైదొలగడంతో, మహిళల విభాగంలో గోహార్ విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.


గోహార్

## బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలి

- జులై 15న దేవరకొండలో సిపిఐ జిల్లా మహాసభ
- సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట రెడ్డి




**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రానికి నష్టం చేకూర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక మాగ్దుమ్ భవన్ శనివారం జరిగింది. సమావేశానికి పల్లా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరద జలాలపై తెలంగాణ రాష్ట్రంకు ఉన్న హక్కు వాటాన్ని తేల్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా ప్రాజెక్టును ఏలా నిర్మిస్తుందని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం అండదండలు ఉండటంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులతో పాటు ఆర్థిక సహకారం అందించే విధంగా చంద్రబాబు పావులు కలుపుతూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జల వివాదాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు మంచిది కాదని హితవు పలికారు. మరోవైపు రూ.85వేల కోట్ల భారీ వ్యయంతో తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును ఎపిలోని రైతు సంఘాలు, ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాలు కూర్చుని సుమారు సముద్రంలో కలిసే 3000 టిఎంసిల జలాలు ఎవరి వాటా ఎంతో తేల్చుకున్న తర్వాతే కట్టుకోవచ్చు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సిపిఐ గ్రామ, మండల మహాసభలు విజయవంతంగా పూర్తి చేసుకొని జూలై 15వ తేదీన దేవరకొండ పట్టణంలో నల్లగొండ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈమహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధి, సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. యాసంగి వరి పంట పండించిన రైతులకు ప్రభుత్వం ఇస్తామన రూ. 500 బోనస్‌ను వెంటనే రైతులకు ఇవ్వాలని కోరారు. అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు అధిక స్థానాలు గెలుపొందేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రా వు, జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి,లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యు లు పబ్బు వీర స్వామి, ఆర్. అంజచారి,బంటు వెంకటేశ్వర్లు, బొల్లగిరి నరసింహ, గురుజ రామచంద్రం, నల్ల రాజు రామలింగయ్య, టి వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి వెంకట్ రమణ,ఉజ్జిని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

దేశాన్ని దోచుకుంటున్న మోదీ అమిత్‌షా


జూలూరుపాడు మండల సిపిఐ 13వ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయితీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శనివారం సిపిఐ 13వ మండల మహాసభ పొన్నెకంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, గుండె పిన్ని మధు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు తూము కోటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాగం మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా శత్రు దేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్‌కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నంటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీం కోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్రజెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల కార్యదర్శి బోర కేశవులు, సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు నేరెళ్ల రమేష్, సిపిఐ నాయకులు ఎస్‌కే నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.


## బైంసాలో సిపిఐ నిర్మల్ జిల్లా నాలుగో మహాసభల కరపత్రం విడుదల


**ప్రజాపక్షం/బైంసా :** సిపిఐ నిర్మల్ జిల్లా నాలుగో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం మిర్చి కాంపౌండ్‌లో విడుదల చేశారు. జులై 6న జరగనున్న, ఈ మహాసభల కరపత్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్.విలాస్ మాట్లాడుతూ,భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925లో లక్నోలో స్థాపించబడిందని గుర్తు చేశారు. గత వంద సంవత్సరాలుగా దేశ స్వాతంత్రం, సమసమాజ స్థాపన ధ్యేయంగా కార్మికులు, రైతులు యువజనులు, మహిళల సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన వివరించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం, సామాన్య పౌరులకు సమాచార హక్కు చట్టం గిరిజనులకు అటవీ హక్కుల చట్టం తీసుకురావడంతో సిపిఐ కీలక పాత్ర పోషించిదని పేర్కొన్నారు.ప్రతి మండలంలో సిపిఐని బలోపేతం చేయడానికి నాలుగో మహాసభల్లో తీర్మాణాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ కూనంవేని సాంబశివరావు,మాజీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివ ర్గ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి కలవేన శంకర్ పాల్గొంటారని విలాస్ వెల్లడించారు. ఈ మహాసభలకు కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జులై 6న ఉదయం 11గంటలకు గాంధీ పార్క్ నుండి ర్యాలీ ఉంటుందని ర్యాలీ తర్వాత ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఆయన తెలియజేశారు.



## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి ఎఐఎస్‌ఎఫ్ వినతి






**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ బోర్డు నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పనకు గోదావరి ఖనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎఐఎస్ఎ ఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న, అధిక ఫీజుల వసూళ్లు చేస్తున్న, అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతు న్న ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాల ని ఆయన అన్నారు. ఇంటర్ ప్రవేశం కోసం కళాశాలలకు వెళ్తే అడ్మిష న్ ఫీజు రూ.2000 నుండి 5000లు దండుకోవడం జరుగుతుందని, ఇంటర్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ కోసం కళాశాలకు వెళ్తే రూ.3000ఇవ్వాలని, లేకపోతే సర్టిఫికెట్స్ ఇవ్వమని విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతుల కు గురిచేస్తున్న, ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రామగుండం మండలం అధ్యక్షులు మా తంగి సాగర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అనుమతి లేని ఇంటర్ కళాశాలలపై, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఇంటర్ విధ్యాధికారి (డిఐఇఒ) వి.గంగాధకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పోరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తే ఎఐఎస్ఎఫ్ ఉద్యమ కార్యచరణ సిద్ధం చేసుకుని దశలవారీగా పోరాటాలు చేస్తామని, హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కేశబోయిన రాము, మామిడిపల్లి హేమంత్, నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులున్నారు.

## మానవ సమాజం ఉన్నంతకాలం కమ్యూనిజానికి మరణం లేదు




దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం : మేకల రవి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మానవ సమాజం ఉన్నంత కాలం కమ్యూనిజానికి మరణం లేదని, దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యమని, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీలో 4 వమహాసభ పాలక కవిత, పిట్టల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ దేశంలో దోపిడి పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు భారత దేశ సంపద మొత్తం దోచిపెట్టడానికి మోదీ దోస్తులైన ఆదానీ, అంబానీ లాంటి పెట్టుబడి సంస్థలకు దేశ సంపదను ధారాధత్వం చేస్తున్నారన్నారు. సంపన్నులకు సబ్సిడీలు ఇస్తూ, పేద ప్రజలకు పన్నులు వేస్తూ పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడే ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచుతూ, నిత్యవసర వస్తువుల ధరలుఆకాశాన్ని విధంగా చేయడంతో పేదవారిపై పెన్నుబారం మోపుతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందని, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను విస్మరిస్తూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు ఇస్తానన్న సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో సిపిఐ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని, మీ ప్రభుత్వాన్ని గద్దదించేంత వరకు పోరాటాలు చేయాలని మహాసభలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్‌కే భాషమీయా, పనస ప్రసాద్, సిపిఐ జిల్లా కా ర్య వర్గ సభ్యులు దండు లక్ష్మ ణ్, అక్కపెల్లి రమేష్, గుంపల్లి మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## భూభారతి దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం

### కలెక్టర్ సత్యప్రసాద్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** భూభారతిలో భాగంగా జరిగిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి వివిధ భూ సమస్యలకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. అనంతరం భూభారతిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలించి దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ లో వెంటనే అప్లోడ్ చేయాలని పరిష్కారం కాగల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని తహసిల్దార్ వరప్రసాద్ కు సూచించారు. అనంతరం రెవెన్యూ రికార్డులకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్, నర్సరీని కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాస్ తహసిల్దార్ వరప్రసాద్ డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, రమేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మా కుమారుడికి న్యాయం చేయాలని తల్లిదండ్రులు ధర్నా



**ప్రజాపక్షం/ముత్తారం/-మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో నివాసముంటున్న హోంగార్డు దేవేందర్ కుమారుడు రాజ్ కుమార్ ను మంథని పోలీసులు కొట్టిన దెబ్బలకు తీవ్రంగా గాయపడి,ఆ మనస్థాపంతో ఆత్మహత్య యత్నం చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న తమ కొడుకుని రక్షించి మా కడుపుకోత తీర్చాలని రాజ్ కుమార్‌ను అంబులెన్స్‌లో ఉంచి బాధితుడి తల్లిదండ్రులు మంథని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం రోజున ధర్నాకు దిగారు. బాధితుడి తండ్రి దేవేందర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో పనిచేసే నా కుమారునికి సరైన న్యాయం జరగలేదని, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని పోలీస్ డిపార్ట్మెంట్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఖరీఫ్ పంట కొనుగోలు సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గొడవలకు పాల్పడుతున్నారంటూకొంతమంది ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అకారణంగా తన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రంగా కొట్టి గాయపరచడంతో తమ కుమారుడు విగత జీవుడై శరీరంలో ఎటువంటి చలనం లేక మంచానికే పరిమితమై విగతజీవుడై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతను ఆరోపించాడు.ఈ సంఘటనపై మంథని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేసును సాగదీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమ కుమారుడు ఈ స్థితికి రావడానికి కారణం మంథని పోలీసులు లేనని నా కుమారుని చావుకు కారణం కూడా వారే అవుతారని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మంథని పోలీసులు సామాన్య ప్రజానీకానికి పోలీస్ స్టేషన్లో సరైన న్యాయం చేయట్లేదని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసిన పరిస్థితి. కొద్దిరోజుల క్రితం అత్తగారి వేధింపులు తట్టుకోలేక ఒక మహిళ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదనే సంఘటన మరువకముందే మళ్లీ ఇప్పుడు ఈ సంఘటన జరిగింది. మంథని సీఐ రాజు గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నన్ను నమ్మండి అని నచ్చజెప్పే ప్రయత్నం చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు.

## అక్రమ ఇసుక దందాలో నీకెంత.. నాకెంత...?



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల వ్యాప్తంగా ఉన్న వాగులు వంకలు గోదావరిలో ఇసుకమేటలు భారీగా నిల్వ ఉండడంతో మండల వ్యాప్తంగా ఇసుక దందా అడ్డు అదుపు లేకుండా జోరందుకుంది. మండలంలోని పాత ధామారాజ్ పల్లి, వాల్గోండా, సంగెం శ్రీరాంపూర్, గోదావరి నది నుండి, వి వి రావు పేట గ్రామంలోని పెద్ద వాగు నుండి నిత్యం పదుల సంఖ్యలో ఇసుక అక్రమ దందా నడుస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు రోడ్డు ఎక్కుడుతుండడంతో అసలు ఇసుక అక్రమ దందాలో మీకెంత.... మాకెంత..., అనే ధోరణిలో దందా కొనసాగుతున్నాయి. మండల స్థాయి అధికారులు ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం చేరగానే ఒకటి రెండు పట్టుకొని కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటూ, ఉన్నత స్థాయి అధికారులు తీరా మర్చిపోయే సమయానికి దందాలు యధావిధిగా కొనసాగిస్తుండడం తో ఎన్నో అనుమానాలకు భావిస్తుంది. ఇసుక అక్రమ రవాణాకు జిల్లా కలెక్టర్ ఎన్నో పటిష్ట చర్యలు చేపట్టినా క్షేత్రస్థాయిలో అధికారులు ఆదేశాలు పట్టించుకోకపోవడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఏది ఏమైనా మండల స్థాయి అధికారుల కళ్ళ ముందు నుండే ఇసుక ట్రాక్టర్లు తరలి వెళ్తున్న పట్టించుకోకపోవడం వారి కనుసన్నుల్లోనే నడుస్తుందని అనడంలో అతిశక్తి లేదు.

## యోగా దినోత్సవ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/చందుర్తి:** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రం లోని కేజీబివీ పాఠశాలలో చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమేష్ సిబ్బందితో పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా చేశారు. యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి దూరమవ్వడం, మంచి ఆరోగ్యం ,మానసిక ధృడత్వం వంటి అంశాలు, యోగ ప్రాముఖ్యతను సీఐ వెంకటేశ్వర్లు విద్యార్థులకు వివరిస్తూ యోగా నిత్య జీవితం లో భాగం చేసుకోవాలని సూచించారు. నషా మక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో మాధకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలు, ఎన్‌డిపిఎస్ చట్టం గురించి వివరించి మాధకద్రవ్యాల అవగాహణ పోస్టర్‌ని ఆవిష్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామానికి చెందిన గంగాధరి గణేష్ రోడ్డు ప్రమాదానికి గురై శనివారం ఉదయం చనిపోయినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్కటూర్ గ్రామానికి చెందిన పెయ్యల అచ్యుత్(17),రాయపురం శరత్(17),గంగాధరి గణేష్(17)లు ముగ్గురు కలిసి 11.06.2025 నాడు అచ్యుత్ యాక్టివా వాహనంపై వెల్కటూర్ నుండి సిద్దిపేటకు వస్తుండగా రంగధాంపల్లి పరిధిలోని రైల్వేబ్రిడ్జి వద్ద సిద్దిపేట నుండి ఎదురుగా వస్తున్న టిఎస్ 07 యుఎఫ్ 4322 నంబర్ గల అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ వాహన డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి టక్కర్ ఇవ్వగా అచ్యుత్,శరత్,గణేష్‌లు గాయపడ్డారు. వారిని వెంటనే 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,ప్రథమ చికిత్స అనంతరం గణేష్‌ను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా బ్రెయిన్ డెడ్ అయి చికిత్సకు సహకరించడంలేదని 16.06.2025 డిశ్చార్జ్ చేయగా సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ ఈ రోజు తెల్లవారు జామున చనిపోయాడని తెలిపారు. మృతుడు గణేష్ తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రయ్య కేసు నమోదు చేసుకుని పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు.

# అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం

### కలెక్టర్ కోయ శ్రీహర్ష




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ మాట్లాడుతూ రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో సింగరేణి ఆర్జి 1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమి పై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందని అన్నారు.రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీని పై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలని అన్నారు.ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జి. యం.ఆర్. జి.1 లలిత్ కుమార్, తహసిల్దార్ సుమన్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడిని నివారించాలి

### ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ప్రసుత రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఫీజుల దోపిడి లను నివారించాలని అఖిల బారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు, బస్ ఛార్జీలు ఇతర ఖర్చుల పేరుతో అమితంగా విద్యార్థుల నుండి వసూలు చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ పుస్తకాలు కాకుండా పబ్లిక్ పుస్తకాలు కొనాలని ఒత్తిడికి గురిచేస్తున్నారని, 200 రూపాయలకు అమ్మే పుస్తకాన్ని 600 రూపాయలకు అమ్మే ప్రయత్నాలు జరుగుతన్నాయని , ఈ విధమైన దోపిడిని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలల సమీక్ష జరిపి , ఫీజుల వివరాలు, పుస్తక వితరణ వివరాలను సేకరించాలని, విద్యార్థుల భవిష్యత్‌ను ఫణంగా పెట్టి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సమీర్, కౌన్సిల్, సభ్యులు గని, సంజయ్, పార్దు నెహల్ దిల్షాన్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ని మినిస్టర్ క్వార్టర్స్‌లో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, రేవల్ల సత్యనారాయణ గౌడ్, సరసాని తిరుపతిరెడ్డి ,రేవెల్ల లింగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మ ణ్, మాజీ ఉపసర్పంచ్‌లు కొండ వెంకటేష్ గౌడ్, ఆవు నూరి శ్రీధర్ ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, యూత్ అధ్యక్షులు పురం శెట్టి గౌతమ్, నల్ల విక్రం రెడ్డి, దాసరి వెంకటేష్, అత్తెన శివయ్య, చాడ వెంకటరమణ ,ఆకుల సుమన్ గౌడ్ ,బుర్ర భూమయ్య గౌడ్, ఎర్ర సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ బ్రిడ్జి నాణ్యత, అవినీతిపై విజిలెన్స్ విచారణ

### బాధ్యులైన ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
### సిపిఐ నగర శాఖ డిమాండ్

**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** కరీంనగర్ నగర శివారులో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తీగల వంతెన నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయని, దీనిపై సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ జరిపించడాన్ని స్వాగతిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శిలు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. తీగల వంతెనకు మొదట రూ.80 కోట్లు కేటాయించగా అవి సరిపోవని బిఆర్ఎస్ నాయకులు అప్పటి మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రూ.224 కోట్ల పైగా నిధులు కేటాయించి నిర్మాణం పూర్తికాకముందే ప్రారంభించిన కొన్ని రోజులకే రోడ్డు పగుళ్ల రావడం, లైట్లు వెలగకపోవడం, ఒక బ్రిడ్జి కొంతమేర కుంగిపోవడం లాంటి సంఘటనలు జరిగాయని పేర్కొన్నారు. హడావుడిగా గత ప్రభుత్వం ఈ తీగల వంతెన నిర్మాణం చేసి నేటికీ నిత్యం ఏదో ఒక చోట నాణ్యత లోపించి మళ్లీ పనులు జరుగుతున్నాయన్నారు. తీగల వంతెన నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులైన కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఈ తీగల వంతెన నిర్మాణంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ఇందులో స్థానిక ఎమ్మెల్యే, మేయర్, కార్పొరేటర్ అక్రమాలు చేశారని, వారిని సైతం విజిలెన్స్ అధికారులు పిలిచి విచారణ జరిపించాలని కోరారు. కరీంనగర్ నగర ప్రజలకు తీగల వంతెన రెండు వైపులా అందుబాటులోకి తీసుకురావాలని, లైట్లు వెలిగేలా నగరపాలక సంస్థ , ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు డిమాండ్ చేశారు.




## భారతీయ యోగా సంపద అద్భుతం



### కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** యోగ సాధన జీవితంలో భాగం కావాలని.. యోగాతో సంపూర్ణ వికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. భారతీయ యోగ సంపద అద్భుతమన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని వ్యాసమహర్షి యోగ సొసైటి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, భారత్ స్వాభిమాన్ ట్రస్టు, ప్రభుత్వ ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో యోగ దినోత్సవం సందేశాత్మకంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వివిన్న వర్గాల వారు ఉత్సాహంగా పాల్గొ ని యోగ ఆసనాలు, ప్రాణయామంతో యోగ విద్య పట్ల ఆసక్తిని ప్రదర్శించారు. ప్రపంచానికి మన యోగ దిక్సూచీగా వర్థిల్లుతుందన్నారు. సిద్దిపేట జిల్లాను ఆరోగ్య సిద్దిపేటగా మార్చేందుకు అందరు సహకరించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు యోగ అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే యోగ దినోత్సవం మరింత అద్భుతంగామలచటానికి అవసరమైన తోడ్పాటు అందిస్తామని హామీనిచ్చారు. యోగాతో పాటు మిత ఆహారం తీసుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ ఎక్కడ యోగ సాధన ఉంటుందో అక్కడ ధృడమైన సమాజం నిలుస్తుందన్నారు. ప్రభుత్వం యోగ శిక్షకులను నియమించిందని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగ శిక్షకులు తోట ఆశోక్, తోట సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, జిలా వైద్యాదికారి పల్వన్ కుమార్, దేవకిదేవి, చందునాయక్,రవికుమార్, రాజనర్సు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక సమస్యలు దూరం: డిసిపి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** యోగా తో శారీరక, మానసిక సమస్యలు దూరమవుతాయని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జ్యోతి ప్రజలను చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనీ, యోగా ద్వార రోగాల బారిన పడకుండా కాపాడు కోవచ్చనీ, పిల్లల నుండి పెద్దల వరకు యోగా చెయ్యవచ్చనీ, యోగ చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర, అంజనా దేవి, పతంజలి యోగ నుండి మమత , అరుణ, వైద్య అధికారులు, మిషన్ యోగ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## యోగాను జీవణశైలిలో భాగంగా చేర్చుకోవాలి

### కలెక్టర్ సత్యప్రసాద్
### ఎస్పి అశోక్‌కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసీక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్టేడియంలో కలెక్టర్ పాల్గొని యోగాసానాలు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో జిల్లా అశోక్‌కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్థిస్తు , మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య యోగ అని పేర్కోన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీబిజీగా ఉండే అధికారులు , సిబ్బంది నిత్యం యోగ సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించమన్నారు. నిత్య జీవితంలో యోగాలో భాగంగా చేసుకోవడం ఆరోగ్యంగా జీవించవచ్చని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. యోగ ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూధన్, అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, ఇన్స్‌ఫెక్టార్లు శ్రీనివాస్, ఆరిఫ్‌అలీ ఖాన్, శ్రీధర్, రామ్‌నరసింహరెడ్డి, అనిల్‌కుమార్, సుధాకర్, కరుణాకర్, రవి, వేణు, సైదులు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ బడుల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ విద్యాలయాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులతో కలసి ఉపాధ్యాయ బృందం యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె. అశోక్ మాట్లాడుతూ యోగా నిజ జీవితంలో ఒక భాగమని, నిత్యం యోగా చేయడం వల్ల మానసిక, శారీరక ధృఢత్వాన్ని కలిగి ఉంటారని తెలియజేశారు. అలాగే పిఎంశ్రీ ఎంపిపిఎస్ పాఠశాలలో డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు.

# రైతన్నలకు మద్దతుగా రాష్ట్ర సర్కార్

### సాగుకు సన్నద్ధం.. ప్రభుత్వ సాయం
### ఖరీఫ్ పంటలకు ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. ఇప్పటికే రుణ మాఫీ చేయగా..సన్నాలకు బోనస్ అందిస్తున్నది. అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నది. ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సిద్ధమవుతుండగా.. రాష్ట్ర సర్కార్ ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నది.

**అన్నదాతలకు అండగా...**

ప్రజా ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నది. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో 1,87,660 ఎకరాల్లో వరి, 51,460 ఎకరాల్లో పత్తి, 1,600 ఎకరాల్లో మొక్కజొన్న, 1,155 ఎకరాల్లో కందులు తదితర పంటలు కలిపి 2,48,273 ఎకరాల్లో ఆయా పంటలు సాగు చేసేందుకు సమాయాత్తమవుతున్నారు. ఖరీఫ్ పంటలు సాగు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు రైతు భరోసా కింద అన్నదాతల బ్యాంక్ ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేస్తున్నది ప్రజా ప్రభుత్వం. జిల్లాలోని 1,280,19 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నది. నకిలీ విత్తనాల నివారణకు దాడులు చేయిస్తున్నది. 6,645 మెట్రిక్ టన్నుల యూరియాను, అలాగే విత్తనాలు అందుబాటులో పెట్టింది.

**రైతులకు రూ.370 కోట్ల రుణమాఫీ...**

సాగులో నూతన పద్దతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 46,535 మంది రైతులకు 370 కోట్ల 86 లక్షల రుణమఫీ చేసింది.

**ముందస్తుగానే కొనుగోళ్లు పూర్తి...**

రైతుల ఆరుగాలం కష్టం ప్రకృతి వైపరిత్యాలతో దెబ్బతిని నష్టపోవద్దనే ఉద్దేశంతో జిల్లాలో ముందస్తుగానే 244 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం 44,767 మంది రైతుల నుంచి రూ.624 కోట్ల విలువైనది సేకరించారు.

**ఎలాంటి పరిమితులు విధించకుండా...**

జిల్లాలోని 13 మండలాల్లోని 1,17,858 మంది రైతులకు 119,46,81,630 రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. పాత రైతులతో పాటు కొత్త రైతులకు కూడా రైతు భరోసాను ఎలాంటి పరిమితులు విధించకుండా అందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్పష్టం చేశారు.

**రైతు భరోసా పడింది... రుణమాఫీ అయింది...**
**షేరి స్వామి, హన్మాజీపేట, వేములవాడ రూరల్ మండలం**



నాకు రెండు ఎకరాల 17 గుంటల భూమి ఉన్నది. ఖరీఫ్ సాగు కోసం పనులు చేసుకుంటున్న. రాష్ట్ర ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ. 14,550 వేలు జమ చేసింది. అలాగే నాకు ఇటీవల రూ. ఒక లక్ష 50 వేల రుణమాఫీ అయింది. నాకు ఆర్థికంగా మద్దతుగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు.

**ఎరువులు... విత్తనాలకు వాడుతాము..**
**నాగండ్ల సుజాత, నిమ్మపల్లి, కోనరావుపేట మండలం**



నాకు ఒక ఎకరం 22 గుంటల భూమి ఉంది. ప్రజా ప్రభుత్వం నా బ్యాంక్ ఖాతాలో రూ.9300 జమ చేసింది. ఇప్పుడు పంటలకు అవసరమైన ఎరువులు విత్తనాల కోసం వీటిని వాడుతాము. ఈ సీజన్‌లో ఉపయోగపడేలా డబ్బులు వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు.



# స్థానికం

REGIONAL NEWS

కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## రైతులకు నాణ్యమైన విద్యుత్తు



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామ శివారులో వ్యవసాయ రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు శనివారం పొలంబాట నిర్వహించారు. ఎఇ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు తీగలను సరిచేయడంతోపాటు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పొలాల వద్ద విద్యుత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రూరల్ ఏ.ఈ. అనిల్ కుమార్, లైన్‌మెన్ అక్తర్, జూనియర్ లైన్‌మెన్ నవీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడానికి యోగా సాధనంగా ఉపయోగపడుతుందని ఆరోగ్యరక్ష నిర్వహకురాలు డాక్టర్ ఐశ్వర్య అన్నారు. 26న నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్ష కేంద్రంలో 26న ఆరోగ్యరక్ష ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో యోగాపై మరింత అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందన్నారు. అధ్యక్షులు మద్దుకూరి సాయిబాబు, బాలకిషన్, సుజాతరెడ్డి, గంగాధర్, వినయ్ పాల్గొన్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/ వాంకిడి :** భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవ నగర్‌కు చెందిన ఇటాన్ కార్ శంకర్ (27)కు నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన లక్ష్మితో వివాహం జరిగింది. కొద్దికాలంగా శంకర్ మద్యానికి బానిసై భార్యతో గొడవలు పడేవాడు. ఆమె రెండు నెలల క్రితం పుట్టింటికి వెళ్లింది. ఈ నెల 18న శంకర్ మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

## వ్యసనాలకు దూరంగా ఉండండి

**ప్రజాపక్షం/ భీమ్‌గల్ :** వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. కమ్మర్‌పల్లిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలను నిర్వహించారు.విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలీసు సిబ్బంది తదితరలు పాల్గోన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : క్రీడలు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని భీమ్‌గల్ సిఐ పోన్నం సత్యనారయణగౌడ్ అన్నారు.ఆయన శనివారం సీఎం కప్ భీమ్‌గల్ ప్రిమియం పోటీలను ప్రారంభించారు. భీమ్‌గల్ ప్రిమియం లిగ్ క్రీడలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సిఐ, ఎస్ఐ మహేష్‌లను సీనియర్ క్రిడాకారులు భూపాల్, సతీస్,చరణ్, నర్సయ్య, రాజేశ్వర్ సన్మానించారు. రెహన్, సురేంధర్, మహేష్, మధుసుధన్, ఫజల్‌తో పాటు అధిక సంఖ్యలో క్రీడాకారులు హజరయ్యారు.

## రైతు ఖాతాల్లోకి 'భరోసా' సొమ్ము

**ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంది. 8 ఎకరాలలోపు భూములు కలిగి 67352 మంది రైతులకు, 9 ఎకరాలలోపు ఉన్న మరో 39164 మంది రైతులకు ఎకరానికి రూ. 6వేల చొప్పున రైతుభరోసా నిధులను వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసింది. ఈ నిధుల విడుదలతో రైతాంగంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మండల ప్రజత తరపున చిన్నవాల్గోట్ గ్రామశాఖ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు మొత్తం 66190 మంది రైతులకు 7770.83 లక్షలు జమ చేసినట్లు వెల్లడించారు. ఈ డబ్బులు కష్టపడి జీవించే వారికి నిజమైన బలాన్నిస్తాయి. రైతన్నకు భరోసానిచ్చే ప్రభుత్వమే రైతు పక్షపాతి ప్రభుత్వమవుతుందని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వ్యవసాయ అధికారి నకిలీ ఎస్‌సి సర్టిఫికెట్‌పై విచారణ జరపాలి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లా వ్యవసాయ అధికారి నకిలీ ఎస్‌సి సర్టిఫికెట్‌పై విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రావూరి శ్రీనివాస్ నకిలీ ఎస్‌సి సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందారని అనేక ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ జిల్లా వ్యవసాయాధికారిపై విచారణ జరిపించాలని హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ అదనపు కమిషనర్, డైరెక్టర్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మాట్లాడారు. ఇప్పటికైనా రాష్ట్ర అధికారులు స్పందించి జిల్లా వ్యవసాయాధికారిపై పూర్తి విచారణ జరిపించి కేసు నమోదు చేయాలని, వాటితో పాటు ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

## వారం రోజులపాటు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాలు

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** నాషా ముక్త్ భారత్ అభియాన్ కింద మెదక్ జిల్లా స్థాయిలో వారం రోజుల మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యకలాపాలు కోసం ప్రభుత్వం ద్వారా సమగ్ర ప్రణాళికను రూపొందించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో 21 నుండి 26 తేదీ వరకు రోజువారి మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టగ్ ఆఫ్ వార్,లెమన్ అండ్ స్పూన్ క్రీడా పోటీలు మహిళలకు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ యాంటీనార్కోటిక్స్ కంట్రోల్‌బ్యూరో, ప్రహరీ క్లబ్‌లు, సంబంధిత జిల్లాల్లోని వారం రోజులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే మన జిల్లాలో ఈరోజు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి వివిధ జిల్లా అధికారులు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్య ధ్యానంతోనే ప్రశాంతత

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ప్రజాపక్షం/ఆసిపాబాద్:** ప్రతీ ఒక్కరూ యోగా ను తమ దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవాలని, ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులు, ఉద్యోగులతో కలిసి హాజరై యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా, ధ్యానం ద్వారా మానసిక, శారీక ప్రశాంతత లభిస్తుందని శరీరాన్ని మనసును ఏకం చేసి ఒత్తిడి, ఆందోళనలను తొలగిస్తుందని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు పని ఒత్తిడి నుండి బయటపడి ప్రశాంతంగా ఉండేందుకు ప్రతీ రోజుయోగాసనాలు ఆచరించాలని అన్నారు. అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా నిత్యజీవితంలో ఓ భాగం

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లా ప్రజలందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జూమ్ ద్వారా పాల్గొని మాట్లాడారు.ప్రతి రోజు కనీసం 45 నిమిషాలు యోగా చేయడం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగవుతుందన్నారు.యోగ సాధన ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు.కార్యక్రమానికి అదనపు కలెక్టర్(రెవెన్యూ)కిషోర్ కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు.అనంతరం యోగా ప్రదర్శనలతో పాటు విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.శిశు మందిర్‌విద్యార్థిరామ్ కుమార్ మ్యాన్ కోడ్ ప్రక్రియ ద్వారా కళ్లకు గంత లు కట్టుకొని వస్తువులను గుర్తించిన విధా నం విశేషంగా ప్రశంసలు అందుకుంది. కఠోర సాధనతో ఇలా సాధ్యమవుతుందని యోగా శిక్షకులు తెలిపారు.రామ్ కుమార్‌ను అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూభారతదేశంద్వారా యోగా విశ్వవ్యాప్తమైందని, యోగాదినోత్సవాన్ని నిర్వహించడం గర్వకారణమన్నారు. సిపిఓ జీవరత్నం,డిఈఓ పి.రామారావు,డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎంహెచ్వో రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఆయుష్ అధికారులు నారాయణ రావు,సంధ్యారాణి, వెంకటేశ్వరులు, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపు

సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని తార డీగ్రీ కళాశాలలో 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం యోగా కార్యక్రమాన్నినిర్వహించారు.కలెక్టర్ పి ప్రావీణ్య ముఖ్య అతిథిగా యోగాసనాలు చేశారు. ప్రావీణ్య మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక ,మానిసిక ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ దిన చర్యలో యోగాను అలవాటుగా చేసుకోవాలని అని ఆకాంక్షించారు. యోగ అభ్యాసం ద్వారా విద్యార్థులు , శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా మానసికంగా స్థిరతను పొందేలా చేయవచ్చును. విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు ఏకాగ్రత పెంపుదలకు దోహ దం చేస్తుంది.జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి.మహిళా,శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ) లలిత కుమారి, యువజన సేవల శాఖ అధికారి ఖసీం, బెగ్ ఆయుష్, శాఖ అధికారులు పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పోలీసు శాఖ అధికారులు కళాశాల అద్యాపకులు, ఎన్నీసీ విద్యార్థులు, విద్యార్థినులు, సిబ్బంది, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూనిఫామ్ పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం

సదాశివపేట కెజిబివి బాలికల పాఠశాలలో తనిఖీ

స్పెషల్ ఆఫీసర్ ,ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసులు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ రోడ్‌లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్ వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఉదయం టిపిన్, మధ్యాహ్నభోజనం ఏలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంఫిణిలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్‌పై అగ్రహంవ్యక్తంచేశారు. శనివారం సాయంత్రంగా లోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంఫిణి పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జీ ప్రిన్సిపాల్ ఊర్మిళ స్పెషల్ ఆపీసర్, లలితలకు షోకాసు నోటీసులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా నేరమే

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** నేడు 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి ,పటాన్‌చెరు పట్టణంలో గల మైత్రి గ్రౌండ్ లో స్థానిక పటాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్ చెరు ఎస్ డిపిఓ ప్రభాకర్ ,పటాన్ చెరు పిఎస్ ఎస్‌హెచ్‌ఓ గుర్రం వినాయక రెడ్డి ,డివిజన్ పోలీసులు హాజర అయ్యి ఈ నెల 21 వ తేది నుండి 26 తేది వరకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యురో వారు నిర్వహించే వారోత్సవాలో భాగంగా యాంటి డ్రగ్స్ నివారణ అవగాహన గురించి వివరించారు. ఇందులోభాగంగా పటాన్ చెరు లోని స్థానిక ప్రజలు ,స్థానిక స్కూల్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే పటాన్‌చెరు డిఎస్పీ నార్కోటిక్ డ్రగ్ నివారణ గురించి మాట్లాడుతూ డ్రగ్స్ వాడరాదని కలిగి ఉండరాదని, రవాణా చేసినా చట్ట రీత్య నేరమ అని అలాగే డ్రగ్స్ సంబంధించి ఏమైనా సమాచారం తెలిసిన దాని గురించి వెంటనే టీజీఏఎన్‌బి టోల్ ఫ్రీ నెంబర్ అయిన 1908 కి లేదా 8712656777 ,100కి సమాచారం అందించగలరని తెలిపినారు. అలాగే తెలంగాణ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిర్దుటకు ఈసదస్సులో పాల్గొన్నావారు. అందరు తెలుపుతు ఈ సదస్సులో పాల్గొన్న వ్యక్తులతో మత్తుపదార్థాలు వాడరాదని ప్రతిజ్ఞ చేసారు. ఈ సదస్సులో సుమారుగా 3వేల మంది ప్రజలు హాజరయ్యారు.

## 'నిజామాబాద్'లో 2,63,413 మందికి 'రైతు భరోసా' జమ

నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం కింద శనివారం వరకు జిల్లాలోని 263413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానకాలం 2025 సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 298472 మంది రైతులకు రూ.326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందన్నారు. ఈనెల 16న రెండు ఎకరాలలోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 168166 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు 6 వేల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44006 మంది రైతుల ఖాతాలలో రూ.65.06 కోట్ల నిధులు, 18, 19 తేదీలలో ఐదెకరాలలోపు సాగు భూమి కలిగిన 26075 మంది రైతుల ఖాతాలలో రూ.53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. తాజాగా శనివారం 8208 మంది రైతుల ఖాతాలలో రూ. 27.97 కోట్ల నిధులు జమయ్యాయన్నారు. గడిచిన ఆరు రోజులలో వరుసగా జిల్లాలోని 263413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమయ్యాయని తెలిపారు.

## స్మశాన వాటిక భూమి కబ్జా..పరిశీలన



**ప్రజాపక్షం/ఎడపల్లి:** రెంజల్ మండలంలోని నీలా క్యాంప్‌లోని హిందూ స్మశాన వాటిక భూమిని కొందరు ఆక్రమించి దున్నడం జరిగింది. ఈ ఆక్రమణను గుర్తించిన స్థానికులు శనివారం రెంజల్ ఎమ్మార్వో శ్రావణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మార్వో శ్రావణ్, బిజెపి మండల అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపిపి క్యాతం యోగేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, గ్రామ ప్రజలు రమేష్ దాసు రవి తదితరులతో కలిసి స్మశాన వాటిక భూమిని పరిశీలించారు. ఆక్రమణకు గురైన భూమిని స్వయంగా పరిశీలించిన ఎమ్మార్వో, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ విషయంలో తమ పూర్తి సహకారం ఉంటుందని గ్రామ ప్రజలకు హామీనిచ్చారు.

## ఖైదీలకు న్యాయ సేవలు ఉచితం

సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆధ్వర్యంలో సెంట్రల్ సెంట్రల్ జైలు కంది నందు తనిఖీ నిర్వహించారు. జిల్లా జడ్జి జి. భవానిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సెంట్రల్ జైలు నందు ఉన్న బ్యారక్‌లు, గదులు, వంటగది, బాత్రూంలు, జైలు, ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించారు. ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కు తెలిపారు. ఖైదీలకు బెయిల్, ములాఖత్ గురించి తెలుసుకున్నారు. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలిపారు. జిల్లా జడ్జీ ఖైదీలకు పెడుతున్న భోజనం తిన్నారు. కూరగాయలు, బియ్యం రూమ్‌ను కూడా తనిఖీ చేశారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడ పరిశీలించారు.

# భారీగా క్లోరోహైడ్రేట్ పట్టివేత .. నిందితుల అరెస్టు

కల్తీ కల్లు తయారీ యూనిట్‌ను ఛేదించిన ఎక్సైజ్ శాఖ



**ప్రజాపక్షం/నిర్మల్ప్రతినిధి :** కల్తీ కల్లు తయారీకి వినియోగించే భారీ పరిమాణంలో క్లోరోహైడ్రేట్‌ను నిర్మల్ జిల్లాలో ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్, స్థానిక ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్,స్థానిక ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా పట్టుకున్నారు.ఈ ఆపేరేషన్‌లో ఒక క్లోరోహైడ్రేట్, ఒక కిలో ఆల్ఫాజోలం, రెండు కార్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. ఈత చెట్లు ఎక్కడం, కల్లు గీయడం వంటి సంప్రదాయ పద్ధతులను పక్కన పెట్టి, కొందరు వ్యక్తులు ఆల్ఫాజోలం,క్లోరోహైడ్రేట్ వంటి విష పదార్థాలతో కల్తీ కల్లును తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగారు.

### దాడుల వివరాలు...

నిర్మల్ బైంసా రహదారిలోని చిట్యాల ప్రాంతంలోని ఒక మారుమూల వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన ఇంట్లో క్లోరోహైడ్రేట్ తయారీ యూనిట్‌ను అధికారులు గుర్తించారు. బుర్ర రమేష్ గౌడ్,రామాగౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు.శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ గౌడ్,రాజు గౌడ్ అనే మరో ముగ్గురు వ్యక్తులు తయారీ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ముంబైలోని భీమండి ప్రాంతం నుంచి క్లోరో అనే ద్రవ పదార్థాన్ని తీసుకువచ్చి,50 లీటర్లకు 9లీటర్ల నీటిని కలిపి డ్రమ్స్ లో పోసి,చుట్టూ ఐస్ గడ్డలను ఏర్పాటు చేసి సుమారు పది రోజులపాటు గడ్డ కట్టిన తర్వాత దానిని క్లోరోహైడ్రేట్‌గా తయారు చేస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. ఈ కల్తీ క్లోరోహైడ్రేట్ ను కల్తీ కల్లు విక్రయానికి వినియోస్తున్నట్లు తెలిపారు. ఎస్‌టీఎఫ్ బీ టీం లీడర్ ప్రదీప్‌రావు తెలిపిన వివరాల ప్రకారం,ఈ దాడిలో నలుగురు వ్యక్తులతో పాటు ఐదు సెల్‌ఫోన్లు,17 క్లోరో హైడ్రేట్ బ్యాగులు, ఒక కేజీ ఆల్ఫాజోలం, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నలుగురు వ్యక్తులు ఈ యూనిట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. పట్టుబడిన 425 కిలోల క్లోరోహైడ్రేట్ విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని,అలాగే ఒక కేజీ ఆల్ఫాజోలం విలువ రూ.10లక్షలు, రెండు కార్ల విలువ రూ.15 లక్షలు ఉంటుందని ఎస్‌టీఎఫ్ పోలీసులు పేర్కొన్నారు. టీజీ న్యాబ్ నుంచి రూపేష్ ఐపీఎస్,సీఐ రమేష్, పూర్ణేశ్వర్,నిర్మల్ సీఐ రంగస్వామి,ఎస్‌టీఎఫ్ బీటీం ఎస్ఐలు బాలరాలు, నితిన్ కౌశిక్‌లతో పాటు పాలూరు సిబ్బంది పాల్గొన్నారు. క్లోరోహైడ్రేట్ యూనిట్‌ను పట్టుకున్నందుకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అధికారులను అభినందించారు.

## వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలేవీ?

ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** వేతనాలు చెల్లించని, ఇఎస్ఐ, పిఎఫ్ కట్టని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి (టివివిపి)లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికుల పీఎఫ్ పూర్తి వివరాలు తెలియజేసి, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. శనివారం కార్మికులతో కలిసి హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం హాస్పిటల్ సూపరింటెండెంట్, ఇంచార్జి డిసిహెచ్‌ఎస్ చెన్నకేశవ కి తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఎఐటియూసి)ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. భోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ డబ్బులు కట్టని కాంట్రాక్టర్‌పై గత అనేక సంవత్సరాల నుంచి ఫిర్యాదు చేసిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. హాస్పిటల్ సిబ్బంది ఇమ్రాన్, సాయి, తిరుమల, పుష్ప, మీనాక్షితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆసక్తికరంగా 'వార్ 2'



'వార్ 2' సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మధ్య ఆసక్తికరమైన సన్నివేశాలు ఉంటాయని , వీరిద్దరి కోసం కథను తయారు చేయడానికి చాలా సమయం పట్టిందని చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ అన్నారు. వీరిద్దరి మధ్య జరిగే సన్నివేశాలు చూస్తుంటే గూజ్ బాప్స్ వస్తాయని చెప్పారు. 'వార్2' సినిమాను వై ఆర్ ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంఛైజ్‌లో భాగంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించారు. ఇండియన్ సినిమాలో ఇంత వరకు కానటువంటి కథాంశంతో తెరకెక్కించాం. అందరినీ ఆకర్షించేలా కథను రూపొందించటంలో తాను ఎక్కువగా సమయాన్ని వెచ్చించినట్లు అయాన్ ముఖర్జీ పేర్కొన్నారు. 'వార్ 2' సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్

## 'మిరపకాయ్' జులై 11న రీరిలీజ్



మాస్ మహారాజా రవితేజ నటించిన 'మిరపకాయ్' చిత్రం రీ రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. దర్శకుడు హరీష్ శంకర్ , రవితేజ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సినిమాను జులై 11న రీరిలీజ్ చేయనున్నారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించారు.

## జులై 24న 'హరి హర వీరమల్లు'



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరి హర వీర మల్లు సినిమా విడుదలకు ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఇప్పటికే ఈ సినిమా కోసం రెండు సార్లు తేదీ మారింది. తాజాగా ఫిక్స్ అయిన తేదీ ప్రకారం జులై 24వ తేదీన విడుదల చేస్తున్నట్లు నిర్మాత ఎ.ఎం. రత్నం తెలిపారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకులు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రక యోధుడిగా నటిస్తుండటంతో పాటు, భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతుండటంతో 'హరి హర వీరమల్లు'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం జులై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'యోగా ఆంథెమ్' సాంగ్ రిలీజ్




మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీత సారధ్యంలో అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించగా ఇషాన్ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన యోగా ఆంథెమ్ పాట ను రాజా సాబ్ దర్శకులు మారుతి ఆవిష్కరించారు. హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకులు మారుతి మాట్లాడుతూ యోగా గురించి మాట్లాడాలంటే చాలా అర్హత కావాలి. యోగా ఆంథెమ్ సాంగ్‌ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. యోగా ప్రాధాన్యతను గుర్తించి ప్రధాని మోదీ గారు యోగా డేను సెలబ్రేట్ చేస్తున్నారు. ఈ పాట ద్వారా ఇషాన్ క్రియేషన్స్ అశోక్ మోదీని కలిసే అవకాశం దక్కించుకున్నారు. గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. ఈ పాటను అన్ని భాషల వారికీ అర్థమయ్యేలా రాయాలని అనుకున్నాను. అందుకే ఎక్కువగా సంస్కృత పదాలు ఉపయోగించి రాశాను. సంస్కృతాన్ని దైవ భాష అని అంటారు. ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్ మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమలో డిస్ట్రిబ్యూటర్‌గా పలు సక్సెస్ ఫుల్ మూవీస్ డిస్ట్రిబ్యూట్ చేశాను. అప్పటి నుంచే మారుతి సపోర్ట్ ఉండేది. ఆ తర్వాత శంకరాభరణం, కళావతి అనే మూవీస్ పంపిణీ చేసి నష్టపోయాను. ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోదామనుకునే టైమ్‌లో మారుతి పిలిచి నీకు మంచి రోజులు వస్తాయని చెప్పినట్టే నాకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు.

## సంబరాల్లో కుబేర టీమ్




ధనుష్, నాగార్జున, రష్మిక మందాన హీరో హీరోయిన్లుగా శేకర్ కమ్ముల దర్శకత్వంలో ఇటీవల విడుదలైన కుబేర సినిమా సక్సెస్ మీట్ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. చిత్రం యూనిట్ కేక్ కట్ చేశారు. నాగార్జున కేక్ కట్ చేసి శేఖర్ కమ్ములకు తినిపించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కుబేర సినిమాలో ప్రతి సన్నివేశాన్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఒక యూనిక్ పాయింట్‌ను తీసుకున్నారు. ఇలాంటి సబ్జెక్టు డీల్ చేయడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ప్రపంచ ఎదుర్కొంటున్న సమస్యను డీల్ చేశారని చెప్పారు. తాను సిబిఐ క్యారెక్టర్‌లో చాలా కొత్తగా కనిపించడానికి, శేఖర్ తనను కొత్తగా చూపించారని తెలిపారు. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. నాగార్జునతో పని చేయడం చాలా కంఫర్ట్‌గా ఉందన్నారు. ముందుగా ఈ క్యారెక్టర్ చేయడానికి ఒప్పుకుంటారో లేదో అని అనుకున్నాను కాని ఆయనకు చెప్పిన వెంటనే ఒప్పుకున్నారు. ఈ క్యారెక్టర్‌లో నాగార్జున, ధనుష్ ఇద్దరూ ఆ క్యారెక్టర్‌లకు న్యాయం చేశారన్నారు. ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు శేఖర్ కమ్ముల ధన్యవాదాలు తెలిపారు. ఈ సక్సెస్ మీట్‌లో నిర్మాతలు సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ ఫెయిల్యూర్ స్టోరీ



ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కొత్తదనంతో కనిపించిన ఈ టీజర్‌తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్‌లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం హాస్యం చిత్రంలో బాగా పండుతుందన్నారు.




## ఎఫ్ఎన్‌సిసిలో యోగా సంబరం

మానవ జీవితం సుఖంగా, సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలంటే యోగా ఎంతో అవసరమని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కార్యదర్శి తుమ్మల రంగారావు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో యోగాను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యోగాను ఆమోదించిన తర్వాత జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా దీనిని జరుపుకుంటున్నారని, జూన్ 21, 2015 నుంచి, న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్, భారత దేశంతో సహా 177 దేశాలు యోగ దినోత్సవం జరుపుకోవడం మనకు గర్వకారణమని చెప్పారు. మన సనాతన ధర్మంలో యోగ ఉందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో యోగా విశ్వ వ్యాప్తం అయ్యిందని రంగారావు చెప్పారు. మన కల్చరల్ సెంటర్లో కూడా యోగాను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సదాశివ రెడ్డి, కోశాధికారి శైలజ, కార్యవర్గ సభ్యులు వేణు, రాజా, కోగంటి భవాని, మీడియా కమిటీ చైర్మన్ భగీరథ, కల్చరల్ కమిటీ అడిషనల్ చైర్మన్ సురేష్ కొండేటి పాల్గొన్నారు.

## 'సతీ లీలావతి' ఫస్ట్ లుక్



ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రధారులుగా దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై తాతినేని సత్య దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి' ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది. కుటుంబ వ్యవస్థ బలహీన పడుతోంది. అందుకు కారణం మనుషుల మధ్య ఎమోషన్స్ లేకపోవటమే.. భావోద్వేగాలే బంధాలను కలకాలం నిలుపుతాయి. రెండు వేర్వేరు కుటుంబాలు, నేపథ్యాల నుంచి వచ్చిన వ్యక్తులు కలిసి ప్రయాణించాలంటే వారి మధ్య ఎమోషన్స్ ఇంకెంత బలంగా ఉండాలి అనే కథాంశంతో ఈ సినిమాను నిర్మించారు భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ చెప్పే ప్రయత్నమే సతీలీలావతి చిత్రంలో చేశామని దర్శకుడు తాతినేని సత్య చెప్పారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

## బకాసుర రెస్టారెంట్ — అయ్యో ఏమీరా ఈ జీవితం పాట ఆవిష్కరణ

నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో నటిస్చేతున్నారు. ఎస్ జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'అయ్యో ఏమీరా ఈ జీవితం' అనే పాటను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. వికాస్ బడిస స్వరాలు సమాకూర్చిన ఈ పాటను ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆలపించాడు. ఈ సందర్భంగా దర్శకుడు శివ మాట్లాడుతూ '' ఇదొక యూత్‌ఫుల్ సాంగ్. రాహుల్ సిప్లిగంజ్ తన స్వరంతో ఈ పాటకు మరింత వన్నె తెచ్చాడు. వికాస్ స్వరాలు ఆకట్టుకునే విధంగా ఉంటాయి. సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. అతి త్వరలో చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు.



## ఆపరేషన్ సింధు...
## ఇరాన్ నుండి ఢిల్లీకి 517 మంది భారతీయుల తరలింపు

న్యూఢిల్లీ : భీకరయుద్ధంలో చిక్కుకున్న ఇరాన్ దేశం నుండి ఇప్పటివరకూ 517మంది భారతీయులను మన దేశానికి వెనక్కు తీసుకువచ్చారు. 'ఆపరేషన్ సింధు' పేరుతో భారతీయులను ఇరాన్ యుద్ధ ప్రాంతాల నుండి తరలించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించి మరింతమందిని స్వదేశానికి తీసుకువస్తుంది. యుద్ధం కారణంగా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు తమ తమ గగనతలాలను మూసివేశాయి. ఐతే భారతీయులను తరలించేందుకు వీలుగా మన విమానాలు బయటకు వచ్చేందుకు వీలుగా ఇరాన్ ప్రభుత్వం ప్రత్యేకించి తన గగనతలాన్ని తెరిచి భారత విమానాలు వెళ్ళేందుకు వీలు కల్పించింది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శనివారం ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెట్టింది. శుక్రవారం సాయంత్రం, శనివారం తెల్లవారుజాము నాటికి అనేకమంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇరాన్‌లో బాంబుదాడులు జరుగుతున్న కారణంగా భారతీయులను అక్కడి నుండి కేంద్ర ప్రభుత్వం తరలించింది. ఆపరేషన్ సింధు పేరుతో భారతీయులను స్వదేశానికి తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18న ప్రకటించింది. తొలివిడతగా 290 మంది భారతీయులను ఇరాన్ నుండి తరలించారు. వీరిలో విద్యార్థులు, మతపరమైన యాత్రకు వెళ్ళినవారిని ఛార్టర్ విమానంలో తీసుకువచ్చారు. అష్ఘబత్, తుర్క్‌మెనిస్థాన్‌ల నుండి భారతీయులను ఖాళీచేయించి ఆపరేషన్ సింధు కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీకి తీసుకువచ్చారు. మొదటివిడత 110 మంది గురువారం నాడు ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. దౌత్య కార్యాలయానికి అందుబాటులో లేకుండా సమస్యల్లో ఉన్న భారతీయుల కోసం ప్రత్యేకంగా సంప్రదించేందుకు మూడు టెలిఫోన్ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా శ్రీలంక విదేశీమంత్రిత్వశాఖ కూడా కొలంబో నుండి ఒక ప్రకటన చేస్తూ, ఇరాన్ నుండి స్వదేశానికి రావాలని కోరుకునే శ్రీలంకవాసులు భారతదౌత్యకార్యాలయాన్ని సంప్రదించాలని ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వంతో కలిసి సమన్వయ పూర్వంగా తమ దేశీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుందని భారత విదేశీ మంత్రిత్వశాఖ ప్రకటించింది. దీనిప్రకారం ఇరాన్‌లో 100 మంది శ్రీలంక దేశీయులు ఉన్నారు. అదేవిధంగా ఇజ్రాయెల్‌లో కూడా 20 వేలమంది ఉద్యోగాలు చేస్తున్నారు.



## ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు
### వైద్యులకు ఎఐ ఎంతగానో సహాయపడుతోంది
### మంత్రి శ్రీధర్ బాబు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తోంది రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 'విప్లవాత్మక ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ భాగస్వామ్యం' అనే అంశంపై దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమావేశాన్ని శనివారం హైటెక్స్‌లో యశోద హాస్పిటల్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ గోరుకంటి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఇది రోగ నిర్ధారణ, చికిత్సతో పాటు రోగుల సంరక్షణలో అనేక విధాలుగా సహాయపడుతుందన్నారు. అలాగే రోగి వైద్య నివేదికలను విశ్లేషించడంలో, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో, మందులను అభివృద్ధి చేయడంలో వైద్యులకు ఎంతగానో సహాయపడుతుందన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవస్థాపకులు, చైర్మన్ గోరుకంటి రవీందర్ రావు మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో సంక్లిష్టమైన వైద్యఆరోగ్య సంరక్షణ డేటాను విశ్లేషించడానికి, అర్థం చేసుకోవడానికి కృత్రిమ మేధ (ఎఐ) ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో, ఇది వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించడానికి, సరైన చికిత్స చేయడానికి, వ్యాధుల నివారణకు వేగవంతమైన మార్గాలను అందించడంలో మానవ నిపుణులతో సమానంగా లేదా అంతకంటే మెరుగ్గా పని చేయగలదని చెప్పారు. కృత్రిమ మేధస్సు ఎఐ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దాని అభివృద్ధి, ఉపయోగంపై ఎంతో బాధ్యతాయుతంగా ఉండాలని రవీందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు, వైద్య పరిశోధకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఎఐ సాంకేతిక నిపుణులు సహా 1000 మందికి పైగా పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ కోరాలి
### కెసిఆర్, కెటిఆర్‌లను ఎందుకు విచారించడం లేదు?
### సిట్ విచారణకు సహకరించి చట్టప్రకారం వ్యవహరిస్తా..
### కరీంనగర్‌లో 'మీడియా'తో కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: గత ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడి హోదాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆ పని చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్రం నేరుగా సిబిఐ విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. 'ఒకవేళ సిబిఐ నేరుగా విచారణ జరిపే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం.. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతో పాటు కేసిఆర్, కెటిఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం ఉదయం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌పై మొట్టమొదట మాట్లాడింది నేను.. హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీని వెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు. సిరిసిల్లనే ఎందుకు కేంద్రంగా ఎంచుకున్నారో కూడా అందరికీ తెలుసు. ప్రభాకర్ రావు అనేక మంది జీవితాలను నాశనం చేసిండు. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రబాకర్ రావు. నాతో సహా బిజెపి నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయిండు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు బిజెపితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల ఫోన్లు మాత్రమే కాదు. చివరకు జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. అందుకే ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా.. కెసిఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసిబి రాధాకిషన్ రావు స్వయంగా వాంగ్మూలమిచ్చిన తరువాత కూడా కెసిఆర్‌కు ఎందుకు నోటీసులివ్వడం లేదు? సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తేలినా కెటిఆర్‌కు ఎందుకు నోటీసులిచ్చి విచారించడం లేదు? మాకు నోటీసులిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమేంది? ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం ప్రభుత్వం మానుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. సీఎంవోలో అడ్డావేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తూ అందరి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి అమాయకుడిలా నటిస్తుంటే నమ్మేదెవరు? ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు నైట్ డ్రెస్ మీద నన్ను గుంజుకుపోయి తెల్లవార్లు 6 జిల్లాలు తిప్పుతూ అరెస్ట్ చేశారు. ప్రభాకర్ రావు నా దగ్గరున్న పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణను నేను స్వయంగా విన్నాను. కెసిఆర్ పాలనలో మీడియా సహా ఎవరూ ఫోన్ మాట్లాడాలంటేనే భయం, బార్యతో కొడుకుతో మాట్లాడాలన్నీ వాట్సప్, ఫేస్ టైం, సిగ్నల్ కాల్స్ ద్వారా మాట్లాడుకునే దుస్థితిలో ఉన్నది నిజం కాదా?. అనుమానం పుట్టినంకనే కెసిఆర్ పుట్టారు. అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. పైకి విచారణ పేరుతో షో చేస్తూనే లోలోపల వీళ్లను కాపాడుతోంది కాంగ్రెస్సేనని అర్థమవుతోంది. ప్రభాకర్ రావు అమెరికా నుంచి వచ్చే సమయంలోనే కెటిఆర్ అమెరికా వెళ్లింది నిజం కాదా? ఆయన యూఎస్ వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి విచారణకు హాజరవుతున్న మాట వాస్తవం కాదా? అక్కడ వాళ్లిద్దరూ ఏం మాట్లాడుకున్నారో బయటపెట్టాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి లేదా? బిఆర్ఎస్‌తో బిజెపి ఒప్పందమన్నది తప్పుడు ప్రచారం. అసలు బిఆర్ఎస్‌ను గద్దె దించింది బిజెపి పార్టీయే. పోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణకు సహకరిస్తాను. వాళ్లే నా దగ్గరకు వస్తామన్నారు. సరేనని చెప్పిన. ఈ విషయంలో చట్ట ప్రకారం నడుచుకుంటానని ఆయన వివరించారు.

## మోదీ మాస్టర్
(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిఎల్ఐ పథకాన్ని కూడా ఇప్పుడు నిశ్శబ్దంగా వెనక్కి తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. భారతదేశానికి ఒక ప్రాథమిక మార్పు అవసరమని, నిజాయితీగల సంస్కరణలు, ఆర్థిక మద్దతు ద్వారా లక్షలాది మంది ఉత్పత్తిదారులకు అధికారం ఇచ్చేది అవసరమని రాహుల్ అన్నారు. 'మనం ఇతరులకు మార్కెట్‌గా ఉండకూడదు. మనం ఇక్కడ ఉత్పత్తి చేస్తే, ఇక్కడే కొనుగోలు చేస్తాం, లేదంటే ఇతరుల వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సమయం లేదు. దీనిపై త్వరంగా నిర్ణయం తీసుకోవాలని అని అన్నా రు. ఢిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో పర్యటించిన రాహుల్‌గాంధీ అక్కడ పనిచేసే ఇద్దరు టెక్నీషియన్లతో ముచ్చటించారు. అందుకు సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేశారు. న్యూఢిల్లీలోని నెహ్రూ ప్లేస్‌లో శివం, సైఫ్‌లను కలిశానన్నారు. 'మేడ్ ఇన్ ఇండియా', 'అసెంబుల్డ్ ఇన్ ఇండియా' మధ్య వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. 'నిజం స్పష్టంగా ఉంది: మనం సమీకరిస్తాం, దిగుమతి చేసుకుంటున్నాం. కానీ ఉత్పత్తి చేయడం లేదు. చైనా లాభపడుతుంది' అని అన్నారు. 'చైనా ప్రపంచ ఎలక్ట్రానిక్ మార్కెట్. ఎక్కడా మరే ఇతర ఎలక్ట్రానిక్ మార్కెట్ లేదు. మీకు కావలసినన్ని ఐఫోన్‌లను అసెంబుల్ చేయండి. మీరు చేస్తున్నదంతా భారతదేశంలోని పెద్ద ఒలిగోపోలీలకు డబ్బు ఇవ్వడం. ఐఫోన్‌లను తయారు చేయడం ప్రారంభించండి. ఇది పూర్తిగా భిన్నమైన బాల్ గేమ్' అని ఆయన వీడియోలో అన్నారు. మదర్‌బోర్డ్ అయినా లేదా చిన్న ముక్కలు అయినా, విడిభాగాలను తయారు చేయడానికి కొంత స్థాయి మ్యాచింగ్, కొంత స్థాయి నాణ్యత, చిన్న భాగాలతో పనిచేయడంలో సహనాల గురించి కొంత స్థాయి అవగాహన అవసరమని రాహుల్ అన్నారు. 'అది నేర్చుకున్న నైపుణ్యం. అది మీరు కేవలం రెండు నిమిషాల్లో పొందగలిగేది కాదు. మీరు శారీరక శ్రమ అనే ఆలోచనను గౌరవించడం ప్రారంభించే వరకు, ఆ పని చేస్తున్న వ్యక్తిని... కానీ వీధిలో గంటల తరబడి కూర్చుని తన వస్తువులను అమ్ముకుంటున్న ఆ వ్యక్తి పట్ల మనకు గౌరవం ఉండదన్నారు. సమాజంలోని వివిధ కులాలకు దామాషా ప్రకారం 'వాటా' ఉందో లేదో తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలనే అంశాన్ని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ లేవనెత్తాయి.

## కేంద్రం వివక్ష (మొదటి పేజీ తరువాయి)

మండలంలో 1,123 ఎకరాల అటవీ భూములను గుర్తించారు. ఇవన్నీ ప్రభుత్వ భూములే అయినప్పటికీ.. ఈ భూములను ఎయిర్ పోర్ట్ ఇవ్వాలంటే అందుకు రెట్టింపు భూములను కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని చె బుతున్నారు.తాడేపల్లిగూడెంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. దానికి అవసరమైన భూసేకరణ ఖర్చును సైతం తామే భరిస్తోంది. ఇందుకోసం కేంద్ర మోదీ సర్కార్ ఏకంగా రూ.1.570.64 కోట్లు మంజూరు చేసింది. ఇదే విషయాన్ని అక్కడి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం వెల్లడించారు.

### మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణకు మొండి చేయ్యి

తెలంగాణలో మామునూరు ఎయిర్ పోర్ట్ ను తిరిగి ప్రారంభించేందుకు సుమారు 20 ఏండ్లు ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్ ఎయిర్పోర్టు 150 కిలోమీటర్ల దూరం వరకు మరో ఎయిర్పోర్ట్ ఉండకూడదని జీఎంఆర్ సంస్థతో చేసుకున్న ఒప్పందంతో కొంత కాలం ఇబ్బంది ఏర్పడింది. మరోవైపు 45 ఏండ్ల కిందే మామునూరు ఎయిర్ పోర్టు మూతపడడంతో భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ పునఃప్రారంభానికి 949.14 ఎకరాలు అవసరం అవుతాయని తేల్చగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయి. మరో 280.30 ఎకరాలు సేకరించాల్సి ఉండగా ప్రభుత్వ భూములు పోను మొత్తం 220ఎకరాల సాగు భూమి, మరో 33 ఎకరాల వరకు ప్లాట్లతో కలిపి మొత్తం 253 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలో జీఎంఆర్ సంస్థతో ఉన్న 150 కిలోమీటర్ల ఒప్పందాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్లియర్ చేసింది. ఇదే టైంలో భూసేకరణ విషయంలో కేంద్రం మెలిక పెట్టింది. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం జరగాలంటే అందుకు అవసరమైన 253 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాలని సూచించింది

### తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఎయిర్పోర్టుల నిర్మాణంపై వివక్ష చూపుతోందనటానికి ఇది నిదర్శనంగా నిలిచింది. విమానాశ్రయాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్న కేంద్రం, అందుకు అవసరమైన, భారీ బడ్జెట్ తో కూడుకున్న భూసేకరణ ఖర్చును మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నెత్తినే రుద్దుతోంది. ఏపీలో ఇప్పుడున్న ఏడు ఎయిర్పోర్టులను 14కు పెంచుకునేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తాడేపల్లిగూడెం విమానాశ్రయానికి అవసరమయ్యే భూసేకరణకు రూ.1,570 కోట్లు భరించిన కేంద్రం... వినుగొండ, దగదర్తి, ఓర్వకల్లు, కుప్పంతో పాటు భోగాపురంలోనూ అంతర్జాతీయ విమానాశ్రయాల ఏర్పాటుకు సహకరించేందుకు రెడీగా ఉంది. కానీ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్‌లోని మామునూరులో నిర్మించబోయే ఎయిర్ పోర్ట్ కు 253 ఎకరాల భూసేకరణకు నయా పైసా కేటాయించడం లేదు. అయితే ఏపీకి చెందిన ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు మోడీ మంత్రి వర్గంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కొనసాగుతుండడం వల్లే ఆ రాష్ట్రానికి భారీ మొత్తంలో నిధులిస్తూ... తెలంగాణను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం నుంచి మోదీ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించి ఎయిర్పోర్ట్ భూ సేకరణ విధుల విషయంతో పాటు నిజామాబాద్, రామగుండం, భద్రాద్రి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్‌లకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com